Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

సత్య మేవ జయతే తెలుగు దినపత్రికలో పనిచేయుటకువిలేకరులు కావలెను..వికారాబాద్.జిల్లా వ్యాప్తంగా వికారాబాద్ మండలం దారుర్, పరిగి, నియోజకవర్గం. పూడూర్. నవాబ్ పేట్. మర్పల్లి. కొడంగల్. కోట్ పల్లి. బంటారం.తాండూర్. నియోజకవర్గం. ప్రతి మండలంలో పనిచేయుటకు యువతి యువకులు కావలెను. కొత్త వారికీ మరియు. అనుభవం ఉన్న వారికీ అవకాశం ఇవ్వబడును. టైమ్ పాస్ కోసం ఫోన్ చేయవద్దు.. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.

1.జె. భాస్కర్. సత్యమేవ జయతే తెలుగు దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్.

2.వికారాబాద్ జిల్లా. స్టాఫ్ రిపోర్టర్ కిందొడ్డి. అంజయ్య ఫోన్ నెంబర్ 9573042872...

సంపుటి : 01 సంచిక : 209 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ సోమవారం 25-08-2025 పేజీలు :12 వెల :2/-

## ధర్మస్థల కేసు ఫిర్యాదుదారుడి మాజీ భార్య సంచలన ఆరోపణలు

- ధర్మస్థల కేసులో ఫిర్యాదిదారు చిన్నయ్య అరెస్ట్
- అతడు నిత్యం అబద్ధాలు చెబుతాడన్న మాజీ భార్య రత్నమ్మ
- డబ్బు కోసమే ఈ వివాదాన్ని సృష్టించి ఉండవచ్చని అనుమానం
- భరణం ఎగ్గొట్టేందుకు కోర్టులోనూ అబద్ధం చెప్పాడని ఆరోపణ



ధర్మస్థలలో తాను అనేక మృతదేహాలను పూడ్చిపెట్టానని ఆరోపణలు చేసి రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సీఎన్ చిన్నయ్యను ఈ కేసును విచారిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) శనివారం అరెస్ట్ చేసింది. అయితే, అతడు అరెస్ట్ అయిన కొద్ది గంటల్లోనే ఈ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. చిన్నయ్య ఒక అబద్ధాలకోరని, కేవలం డబ్బు సంపాదించడానికే ఈ వివాదాన్ని తెరపైకి తెచ్చి ఉండవచ్చని అతడి మాజీ భార్య రత్నమ్మ సంచలన ఆరోపణలు చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.ప్రస్తుతం నాగమంగళలో సివిక్ వర్కర్‌గా పనిచేస్తున్న రత్నమ్మ, చిన్నయ్య గురించి

మిగితా 2లో

## గగన్ యాన్ మిషన్ లో కీలక ముందడుగు... ఇస్రో ఎయిర్ డ్రాప్ టెస్టు విజయవంతం



2లో

- గగన్‌యాన్ మిషన్ కోసం ఇస్రో కీలక పరీక్ష విజయవంతం
- పారాచూట్ ఆధారిత వేగాన్ని తగ్గించే వ్యవస్థపై ప్రయోగం
- ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డ్రాప్ టెస్ట్ (ఐఏడీటీ-01) సక్సెస్
- వ్యోమగాముల సురక్షిత ల్యాండింగ్‌కు ఈ పరీక్ష కీలకం
- ఇస్రో, డీఆర్‌డీఓ, వైమానిక, నౌకాదళాల సమన్వయంతో పరీక్ష

## సిద్ధాంతాలకు కట్టుబడిన

# గొప్ప నేత సురవరం



- సురవరం సుధాకర్ రెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచేలా కేబినెట్ లో నిర్ణయం తీసుకుంటాం: సీఎం రేవంత్ రెడ్డి
- సీనియర్ నేత సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయానికి సీఎం రేవంత్ నివాళి
- సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శ

మగ్దూం భవన్‌లో సీపీఐ జాతీయ నేతలతో సీఎం భేటీ, సేవలు స్మరణ సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. సిద్ధాంతం కోసం జీవితాంతం పనిచేసిన ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోయేలా మంత్రివర్గంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని ఈ సందర్భంగా సీఎం ప్రకటించారు. నిరుపేదలు, బహుజనుల పక్షాన నిలిచిన గొప్ప నేతను కోల్పోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్‌లో ఉ ంచిన సురవరం సుధాకర్ రెడ్డి పార్థివదేహాన్ని ముఖ్యమంత్రి సందర్శించి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న సీపీఐ జాతీయ నాయకులు డి. రాజా, కె. నారాయణ, కూనంనేని సాంబశివరావు, అజీజ్ పాషాతో మాట్లాడి సురవరం గారితో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "సుధాకర్ రెడ్డి గారు విద్యార్థి దశ నుంచి జాతీయ రాజకీయాల వరకు ఒకే సిద్ధాంతంతో, నిరాడంబరంగా జీవించారు. జాతీయ ప్రధాన కార్యదర్శిగా, పార్లమెంట్ సభ్యుడిగా పనిచేసినా ఏనాడూ అహంకారం దరిచేరనీయలేదు. పాలమూరు బిడ్డగా బూర్గుల, జైపాల్ రెడ్డిల కోవలో ఆయన జిల్లాకు ఎంతో పేరు తెచ్చారు," అని కొనియాడారు.

సురవరం ప్రతాప రెడ్డి పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి పెట్టాలని గతంలో సుధాకర్ రెడ్డి కోరగానే తక్షణమే అమలు చేశామని సీఎం గుర్తుచేశారు. "విలువలతో కూడిన నాయకులను గౌరవించుకోవడంలో మా ప్రభుత్వం ముందుంటుంది. కొండా లక్ష్మణ్ బాపూజీ, చాకలి ఐలమ్మ, గద్దర్, జైపాల్ రెడ్డిల పేర్లను చిరస్థాయిగా నిలిపాం. అదే విధంగా సుధాకర్ రెడ్డి గారిని కూడా శాశ్వతంగా గుర్తుంచుకునేలా సముచిత నిర్ణయం తీసుకుంటాం," అని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా తన సంతాప సందేశాన్ని పంపినట్లు సీఎం తెలిపారు.**టాలీవుడ్‌పై సీఎం రేవంత్ రెడ్డి ఫోకస్.. కొత్త విధానానికి ప్రతిపాదన!**

2తెలుగు సినీ పరిశ్రమలో తరచూ తలెత్తుతున్న వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. పరిశ్రమ కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు ఒక సమర్థవంతమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు. నిర్మాతలు, కార్మికులు, ప్రభుత్వ భాగస్వామ్యంతో ఒక ఉమ్మడి విధానాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.ఆదివారం తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ (%ఖూఖీణజ%) ఛైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్ రాజు నేతృత్వంలో పలువురు టాలీవుడ్ నిర్మాతలు, దర్శకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆయన నివాసంలో సమావేశమయ్యారు. ఇటీవల సినీ కార్మికులు చేపట్టిన సమ్మెను ముఖ్యమంత్రి జోక్యంతో విరమించిన నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సినీ పరిశ్రమలో సానుకూల వాతావరణం ఉండటం చాలా ముఖ్యమని అన్నారు. కార్మికుల

మిగితా 2లో



2లో

## బీహార్‌లో ఇండియా కూటమిదే గెలుపు

- బీహార్‌లో రాహుల్-తేజస్వి బైక్ యాత్ర.. వీళ్లు యువరాజులంటూ బీజేపీ ఎద్దేవా
- బీహార్‌లో కొనసాగుతున్న రాహుల్ గాంధీ, తేజస్వి యాదవ్‌ల 'ఓటర్ అధికార్ యాత్ర'
- అరరియా జిల్లాలో బుల్లెట్ బైక్‌పై చక్కర్లు కొట్టిన ఇరువురు నేతలు తమ్ముడు తేజస్వి, రాహుల్‌పై ఆర్జేడీ నేత తేజ్ ప్రతాప్ యాదవ్ సంచలన విమర్శలు
- వీళ్లు ఏసీ కార్లలో తిరిగే నేతలంటూ, ప్రజలకు దూరంగా ఉన్నారంటూ వ్యాఖ్య
- యువరాజులు రాష్ట్రంలో తిరుగుతున్నారంటూ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి ఎద్దేవా
- బీజేపీ ఓట్లు దొంగిలించే ప్రయత్నం చేస్తోందని రాహుల్ గాంధీ ఆరోపణ

## బోడుప్పల్‌లో మరో దారుణం

### గర్భవతైన భార్యను ముక్కలు ముక్కలుగా నరికి..





2లో

## రాష్ట్రాలను మున్సిపాలిటీల స్థాయికి దిగజార్చుతున్నారు: జస్టిస్ సుదర్శన్ రెడ్డి

- జస్టిస్ సుదర్శన్ రెడ్డి
- దేశంలో ఫెడరల్ స్ఫూర్తికి తీవ్ర ముప్పు వాటిల్లుతోందన్న జస్టిస్ సుదర్శన్ రెడ్డి
- రాజ్యాంగాన్ని కాపాడటమే తన బాధ్యత అని స్పష్టం
- తమిళనాడు పాలన దేశానికే ఆదర్శమంటూ ప్రశంసలు
- మద్దతు ఇచ్చిన స్టాలిన్‌కు, ఇండియా కూటమికి కృతజ్ఞతలు



2

## సుప్రీంకోర్టు తీర్పుతో వారిలో భయం మొదలైంది: కేటీఆర్



2లో

- పార్టీ మారిన ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్
- పదవులకు రాజీనామా చేసి ఉపఎన్నికల్లో గెలవాలని డిమాండ్
- 20 నెలల పాలనపై రేవంత్ రెడ్డి ప్రజాతీర్పు

# సిద్ధాంతాలకు కట్టుబడిన గొప్ప నేత సురవరం

సమస్యల పరిష్కారానికి వారితో కూడా చర్చలు జరుపుతామని హామీ ఇచ్చారు. "సినిమా తెలంగాణకు ఒక ముఖ్యమైన పరిశ్రమ. సమ్మెల వంటి సమస్యలతో దాని కార్యకలాపాలకు ఆటంకం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. నిర్మాతలు, కార్మికుల సంబంధాల్లో సంస్కరణలు రావాలి. నిర్మాతలు కార్మికుల పట్ల మానవత్వంతో వ్యవహరించాలి" అని ఆయన సూచించారు.
పరిశ్రమలో దీర్ఘకాలిక అవసరాలు, సంస్కరణలను వివరిస్తూ ఒక శ్వేతపత్రం సిద్ధం చేస్తామని సీఎం తెలిపారు. చట్టానికి లోబడి అందరూ పనిచేయాలని, పరిశ్రమలో గుత్తాధిపత్యాన్ని లేదా వ్యవస్థలను నియంత్రించే ప్రయత్నాలను ప్రభుత్వం సహించబోదని ఆయన స్పష్టం చేశారు. వివాదాల్లో ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ, అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా చూస్తుందని సినీ ప్రముఖులకు భరోసా ఇచ్చారు. తెలుగు సినిమాను ప్రపంచ వేదికపై నిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. తెలంగాణలో మరిన్ని తెలుగు చిత్రాల షూటింగ్‌లను ప్రోత్సహించాలన్నారు. నూతనంగా పరిశ్రమలోకి వచ్చేవారికి నైపుణ్య శిక్షణ అందించేందుకు ప్రత్యేక కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తామని, రాబోయే స్కిల్ యూనివర్సిటీలో సినీ రంగానికి అవసరమైన ప్రత్యేక శిక్షణా సౌకర్యాలు కల్పిస్తామని ఆయన వివరించారు. ఈ సమావేశంలో ప్రముఖ నిర్మాతలు అల్లు అరవింద్, డి. సురేశ్ బాబు, జెమినీ కిరణ్, శ్రవంతి రవికిషోర్, డీవీవీ దానయ్య, అనిల్ సుంకర, శరత్ మరార్‌తో పాటు దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్, బోయపాటి శ్రీను, సందీప్ రెడ్డి వంగ, వంశీ పైడిపల్లి, అనిల్ రావిపూడి తదితరులు పాల్గొన్నారు. సినిమా పరిశ్రమలకు రాష్ట్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారం ఉంటుందని



ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. ఆదివారం సాయంత్రం జూబ్లీహిల్స్ సిఎం క్యాంప్ ఆఫీసులో తెలుగు చలనచిత్ర పరిశ్రమకు సంబంధించిన సినీ నిర్మాతలు, దర్శకులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ తెలుగు సినిమా పరిశ్రమ అంతర్జాతీయ స్థాయికి వెళ్లిందని, సజినిమా పరిశ్రమలో పని వాతావరణం ఇంకా బాగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని, నిర్మాతలు, కార్మికులు, ప్రభుత్వం కలిసి ఒక పాలసీ తీసుకువస్తే బాగుంటుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. సినీపరిశ్రమ లో వివాదం ఉండరాదనే అభిప్రాయంతోనే కార్మికుల సమ్మె విరమణకు తాను చొరవ తీసుకున్నట్లు చెప్పారు. తెలుగు సినిమారంగ కార్మికులను కూడా తాను పిలిచి మాట్లాడుతానని తెలిపారు. సినీపరిశ్రమలోకి కొత్త గా వచ్చే వారికి నైపుణ్యత పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సినీపరిశ్రమలో వివిధ అంశాల్లో నైపుణ్యాలను పెంపుదల కోసం ప్రత్యేకంగా ఒక కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన స్కిల్ యూనివర్సిటీ లో సినిమా పరిశ్రమ కోసం కావాల్సిన ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. పరిశ్రమ లో నిర్మాతలు, కార్మికుల అంశం లో సంస్కరణలు అవసరమని, అయితే కార్మికుల విషయంలో నిర్మాతలు మానవతాధృక్పదంతో వ్యవహరించాలన్నారు. సినీ కార్మికులను, నిర్మాతలను కూడా రాష్ట్ర ప్రభుత్వం కాపాడుకుంటుందని తెలిపారు. సినిమా పరిశ్రమ కు మానిటరింగ్ అవసరమని, పరిశ్రమకు ఏం కావాలో ఒక కొత్త పుస్తకాన్ని రాసుకుందామన్నారు. సినీపరిశ్రమలో వ్యవస్థలను ఎవరైనా నియంత్రిస్తామంటే రాష్ట్ర ప్రభుత్వం సహించదని స్పష్టం చేశారు. ఎంతటి వారైనా సరే సినీ పరిశ్రమలోని వారందరూ చట్ట పరిధి లో పని చేయాల్సిందేన్నారు. పరిశ్రమ విషయంలో తాను న్యూట్రల్ గా ఉంటానని ముఖ్యమంత్రి చెప్పారు. హైదరాబాద్ లో అంతర్జాతీయ సినిమాల చిత్రీకరణ కూడా జరుగుతోందని, తెలుగు సినిమాల చిత్రీకరణ ఎక్కువగా రాష్ట్రంలోనే జరిగేలా చూడాలని, తెలుగు సినిమా పరిశ్రమను అంతర్జాతీయ స్థాయిలో ఉంచడమే తన ధ్యేయం అని సిఎం అన్నారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు. నిర్మాతలు అల్లు అరవింద్, డి.సురేష్ బాబు, జెమిని కిరణ్, స్రవంతి రవికిశోర్, నవీన్ ఎర్నేని, వంశీ, బాపినీడు, డివివి దానయ్య, వంశీ, గోపి, చెరుకూరి సుధాకర్, సాహు, అభిషేక్ అగర్వాల్, విశ్వ ప్రసాద్, అనిల్ సుంకర, శరత్ మరార్, ఎన్వీ ప్రసాద్, ఎస్కేన్, రాధామోహన్, దాము.. దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్, బోయపాటి శ్రీనివాస్, సందీప్ రెడ్డి వంగా, వంశీ పైడిపల్లి, అనిల్ రావిపూడి, వెంకీ కుడుముల తదితరులు ఉన్నారు.

# బీహార్‌లో ఇండియా కూటమిదే

అరేరియా : బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో ఇండియా కూటమి పార్టీలన్ని కలిసికట్టుగా పనిచేస్తున్నాయని.. ఫలితాలు ఇండియా కూటమికి అనుకూలంగా ఉంటాయని.. ప్రయత్నాలు ఫలప్రదం అవుతాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. ఆయన బీహార్‌లోని అరేరియాలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాహుల్ తోపాటు ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్, ఇతర ప్రతిపక్ష పార్టీల నేతలు పాల్గొన్నారు. ఎన్నికలకు ప్రతిపక్ష కూటమి ఉమ్మడి మేనిఫెస్టోతో పోటీ చేస్తుంది దీనిని ఇప్పుడు రూపొందిస్తున్నామని, అధికార బిజెపి కూటమి ఓటమి ఇండియా కూటమి లక్షం అని, బీహార్‌లో అధికార పక్షం గద్దెదిగడం ప్రజల ఆకాంక్ష. ఇది అనివార్యం అవుతుందన్నారు. ఈ ఏడాది చివరిలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. ఇక్కడ ఓటర్ల జాబితాల ప్రత్యేక సవరణ ప్రక్రియ సర్ వివాదాస్పదం అయింది. ఇండియా కూటమి సంఘటిత బలానికి బీహార్ వేదిక అవుతుందని రాహుల్ ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీలన్ని సిద్ధాంతపరంగా, రాజకీయంగా ఏకాభిప్రాయంతో ఉన్నాయి. పరస్పర ఆదరణ, గౌరవంతో సాగుతూ ఆశించిన సత్ఫలితాలు సాధించడం జరుగుతుందని చెప్పారు. బీహార్‌లో చేపట్టిన సర్ పూర్తి స్థాయిలో ఓట్ల చోరీ వ్యవహారం అయింది. ఎన్నికల సంఘం వ్యవస్థాగతంగా తన అధికారాన్ని దుర్వినియోగం చేసుకుంది. అధికార బిజెపి అధికారం నిలబెట్టేందుకు తన వంతు పాత్ర పోషించిందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత అయిన రాహుల్ మరో మారు ఆరోపించారు. అయితే బిజెపిపై ప్రేమతో ఇసి సాగించే ఆగడాలకు తాము అడ్డుకట్ట కడుతామని, అందుకే ప్రజలలో చైతన్యం కోసం యాత్ర చేపట్టినట్లు వివరించారు. తప్పు చేయడమే కాకండా, తాము తప్పులు ఎత్తి చూపినప్పుడల్లా ఎన్నికల సంఘం ప్రతిపక్షాలపై ఎదురుదాడికి దిగుతోందని విమర్శించారు. వేర్వేరు ధర్మాలను పాటిస్తున్న ఎన్నికల సంఘం తన సహజమైన నిష్పక్షపాత ధోరణిని వీడితే ప్రజాస్వామ్యయుత ఎన్నికల పరిస్థితి ఏమిటని రాహుల్ ప్రశ్నించారు. బీహార్ ఎన్నికలకు ఇండియా కూటమి తరఫున ముఖ్యమంత్రిగా తేజస్వీ యాదవ్‌ను ప్రకటిస్తారా? అనే ప్రశ్నకు రాహుల్ గాంధీ సమాధానం ఇవ్వలేదు. తామంతా ఒక్కటే అని,ముందుగా ఓట్ల చోరీకి అడ్డుకట్ట వేయాల్సి ఉందని చెప్పారు.

# సుప్రీంకోర్టు తీర్పుతో వారిలో భయం మొదలైంది: కేటీఆర్

నాయకులు మోసం చేసినా కార్యకర్తలు పార్టీతోనే ఉన్నారని ప్రశంస బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వారికి నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే తక్షణమే తమ ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసి, ఉప ఎన్నికలను ఎదుర్కొని గెలవాలని ఆయన సవాల్ విసిరారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ప్రసంగించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన 20 నెలల పాలనలో ప్రజలకు ఏం చేశారో చెప్పుకొని ఉప ఎన్నికలకు రావాలని, ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుందామని కేటీఆర్ స్పష్టం చేశారు.
పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుతో కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలలో ఓటమి భయం మొదలైందని కేటీఆర్ అన్నారు. అందుకే వారు రాజీనామా చేసేందుకు వెనుకాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకుల బ్లాక్‌మెయిల్ దందాల కోసమే 'హైడ్రా' వ్యవస్థ పనిచేస్తోందని, దాని ఆగడాల వల్ల ఒకప్పుడు దేశానికే తలమానికంగా ఉన్న హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం కుప్పకూలిపోయిందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అప్పు కంటే, రేవంత్ రెడ్డి కేవలం 20 నెలల కాలంలోనే ఎక్కువ అప్పులు చేశారని విమర్శించారు. అభివృద్ధి గురించి మాట్లాడే ధైర్యం రేవంత్ రెడ్డికి ఉందా అని కేటీఆర్ నిలదీశారు. గతంలో కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు పెట్టిందని కేటీఆర్ గుర్తుచేశారు. 2014లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో బీఆర్ఎస్‌కు కేవలం ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నప్పటికీ, కేసీఆర్ నాయకత్వంలో ఆరు నెలల్లోనే విద్యుత్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించామని తెలిపారు. దీంతో నగరంలో ఇన్వర్టర్లు, జనరేటర్ల అవసరమే లేకుండా పోయిందన్నారు. కులం, మతం, ప్రాంతం పేరుతో రాజకీయాలు చేయకుండా హైదరాబాద్‌ను అన్ని వర్గాల ప్రజలు అన్నదమ్ముల్లా కలిసి ఉండేలా అభివృద్ధి చేశామని చెప్పారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ పండుగలకు సమ ప్రాధాన్యత ఇస్తూ మతసామరస్యాన్ని కాపాడామని అన్నారు. అందుకే 2023 ఎన్నికల్లో హైదరాబాద్ ప్రజలు కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా గులాబీ జెండాకే పట్టం కట్టారని ఆయన పేర్కొన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యేతో సహా పార్టీ మారిన వారంతా ప్రజల కోసం కాదని, కేవలం తమ స్వార్థ ప్రయోజనాలు, ఆర్థిక లాభాల కోసమే కాంగ్రెస్‌లో చేరారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా ప్రజలకు మేలు చేసి ఉంటే, ఉప ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి చూపించాలని ఆయన పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం టైంపాస్ మాటలు చెబుతూ, కేసీఆర్‌పైన, తనపైన కేసులు పెడతామని పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. నాయకులు పార్టీని మోసం చేసి వెళ్లినా, బీఆర్ఎస్ కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటున్నారని కేటీఆర్ ప్రశంసించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ సత్తా ఏంటో చూపిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీ మారిన ఎంఎల్ఎలు దమ్ముంటే తమ పదవులకు రాజీనామా చేసి ఉప ఎన్నికల్లో పోటీ చేసి తిరిగి గెలవాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. రేవంత్ తన 20 నెలల పాలనలో తెలంగాణ ప్రజలకు చేసిన మంచిని చూపించి, ఉప ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో పార్టీ మారిన ఎంఎల్ఎలకు ఓటమి భయం పట్టుకుందని వ్యాఖ్యానించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో కెటిఆర్ మాట్లాడారు. నాయకులు మోసం చేసినా, కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను గుండెల్లో పెట్టుకున్నారని ప్రశంసించారు. కాంగ్రెస్ నాయకుల బ్లాక్ మెయిల్ దందాల కోసమే హైడ్రా పనిచేస్తుందని ఆరోపించారు. హైడ్రా అరాచకాలతోనే హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పూర్తిగా కుప్పకూలిందని విమర్శించారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసిన అప్పుల కంటే ఎక్కువ అప్పులను కేవలం 20 నెలల కాలంలోనే చేసిన రేవంత్ రెడ్డికి, తాను చేసిన అభివృద్ధిని చెప్పుకునే దమ్ముందా%ా%? అని నిలదీశారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్ల కాలంలో ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోయిందని కెటిఆర్ అన్నారు. 2014లో గ్రేటర్ హైదరాబాద్‌లో బిఆర్ఎస్‌కు కేవలం ఇద్దరు ఎంఎల్ఎలు మాత్రమే ఉండేవారని గుర్తు చేశారు. కెసిఆర్ సిఎం అయిన ఆరు నెలల్లోనే తీవ్ర విద్యుత్ సమస్యను పూర్తిగా పరిష్కరించి, ఇళ్లలో, షాపులలో కనిపించే ఇన్వర్టర్లు, జనరేటర్లను కనిపించకుండా చేశారని చెప్పారు. హైదరాబాద్‌ను కులం, మతం, ప్రాంతం పేరు మీద రాజకీయాలు చేయకుండా, అన్నదమ్ములుగా ఏ పంచాయతీ లేకుండా అభివృద్ధి చేసి చూపించామని చెప్పారు. హిందూ ఆడబిడ్డలకు దసరా కానుకలు, ముస్లిం పేదలకు రంజాన్ తోఫాలు, క్రైస్తవులకు క్రిస్మస్ గిఫ్టులు ఇచ్చి పండుగలకు ప్రాధాన్యతనిచ్చినట్టు తెలిపారు. తెలంగాణకు గుండెకాయగా హైదరాబాద్‌ను కెసిఆర్ మార్చారని పేర్కొన్నారు. అందుకే 2023లో ఒక్క ఎంఎల్ఎ సీటు కూడా కాంగ్రెస్‌కు రాకుండా, మొత్తం గులాబీ జెండాకే నగర ప్రజలు ఓట్లేశారని అన్నారు. హైడ్రా అరాచకాలతో హైదరాబాద్ నగర వృద్ధి అతలాకుతలమైందని కెటిఆర్ ఆరోపించారు. దుర్గం చెరువు ఎఫ్‌టిఎల్‌లో సిఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి అక్రమంగా కట్టిన ఇంటిని కూల్చే దమ్ము హైడ్రాకు ఉందా..? అని ప్రశ్నించారు. పేదల ఇళ్లు కూలగొడుతున్న హైడ్రా, పెద్దల జోలికి మాత్రం వెళ్లడం లేదని మండిపడ్డారు. కూకట్ పల్లిలో బుచ్చమ్మ అనే మహిళ హైడ్రా తన ఇల్లు కూల్చి వేస్తుందన్న భయంతో ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతల బ్లాక్ మెయిల్ దందాల కోసమే హైడ్రా పని చేస్తుందని ఆరోపించారు. పేదల కడుపు కొట్టడం, బిల్డర్లను బెదిరించడం, ఆర్ఆర్ టాక్స్ పేరుతో వసూళ్లు చేస్తున్నారని ప్రధానమంత్రి స్వయంగా చెప్పారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పదేళ్ల కాలంలో ఎన్నడూ రియల్ ఎస్టేట్‌లో నాయకులు వేలు పెట్టలేదని, కబ్జాలు, గూండాగిరి చేయలేదని కెటిఆర్ తెలిపారు. కానీ 20 నెలల్లోనే హైడ్రా పేరుతో కాంగ్రెస్ నాయకులు అరాచకం సృష్టించారని దుయ్యబట్టారు. కోర్టు ఆర్డర్ ఉన్నా కూడా పట్టించుకోకుండా పేదల ఇళ్లు కూల్చివేశారని ఆరోపించారు. బిఆర్ఎస్ పదేళ్లలో రెండు లక్షల 85 వేల కోట్ల అప్పు చేస్తే, రేవంత్ రెడ్డి 20 నెలల్లోనే రెండు లక్షల 20 వేల కోట్ల అప్పు చేశారని విమర్శించారు. కెసిఆర్ ఆ అప్పుతో హైదరాబాద్‌లో 42 ఫ్లైఓవర్లు, అత్యాధునిక ఆసుపత్రులు,మురుగునీటి శుద్ధి కేంద్రాలు కట్టారని, కానీ రేవంత్ ఒక్క కొత్త బ్రిడ్జి కానీ, మోరీ కానీ కట్టిండా..? అని అడిగారు. కెసిఆర్ 70 లక్షల మంది ఖాతాల్లో 70 వేల కోట్లు వేస్తే, రెండు లక్షల కోట్ల అప్పు చేసిన రేవంత్ ఏంచేశారని నిలదీశారు

# బోడుప్పల్‌లో మరో దారుణం

హైదరాబాద్/బోడుప్పల్: మీర్‌పేట గృహిణి హత్యకేసు తరహాలోనే మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బోడుప్పల్‌లో మరో దారుణం చోటుచేసుకుంది. గర్భవతి అయిన స్వాతి(21) అనే మహిళను భర్త మహేందర్‌రెడ్డి చంపి ముక్కలుగా నరి కాడు. ఈ ఘోర దుర్ఘటన మృతురాలి కుటుంబీకులు, బంధువులతో పాటు స్థానికులను కలవరానికి గురి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఈ కేసు సంచలనం రేపింది. పోలీసులు సైతం దిగ్భ్రాంతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం వికారాబాద్ జిల్లా కామారెడ్డిగూడకు చెందిన స్వాతి అలియాస్ జ్యోతి అదే గ్రామానికి చెందిన సామల మహేందర్‌రెడ్డితో ప్రేమాయణం సాగించాడు. వీరి ప్రేమ వ్యవహారాన్ని తెలుసుకున్న స్వాతి కుటుంబ సభ్యులు మహేందర్‌రెడ్డిని ఒప్పించి వివాహం చేశారు.
అయితే ఇటీవల దంపతుల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. భార్య స్వాతి గర్భవతి అయినప్పటి నుంచే మహేందర్ రెడ్డికి అనుమానం మొదలైంది. మొదటి గర్భాన్ని తీయించాడు. రెండోసారి కూడా స్వాతి గర్భవతి కావడంతో ఆ గర్భం తన వల్ల రాలేదని అనుమానించి తరచూ గొడవలు పెట్టేవాడు. మహేందర్‌రెడ్డి ర్యాపిడో నడుపుతుండగా, స్వాతి పంజాగుట్టలోని ఓ కాల్ సెంటర్‌లో టెలికాలర్‌గా పని చేస్తుండగా, ఇంట్లో ఎప్పుడూ ఫోన్‌లో మాట్లాడుతుందనే కారణంతో కూడా అనుమానం పెంచుకున్నాడు. అయితే దంపతుల నడుమ తరుచూ గొడవులు జరుగుతుండేవి. ఈ నెల22న కూడా గొడవ జరిగింది. స్వాతి గర్భవతి, మెడికల్ చెకప్‌కి తీసుకెళ్లమని అడిగింది.
ఈ విషయంలోనే మొదలై గొడవ పెద్దగా అయ్యింది. ఈ కారణంగానే స్వాతిని హతమార్చాలని మహేందర్ రెడ్డి ముందే ప్లాన్ చేశాడు. 25 రోజుల క్రితం బోడుప్పల్‌లోని బాలాజీహిల్స్‌లో వీరు అద్దెకు దిగారు. మహేందర్‌రెడ్డి ర్యాపిడో నడుపు తుండగా, స్వాతి కాల్‌సెంటర్‌లో పని చేస్తున్నారు. శనివారం మధ్యాహ్నం మహేందర్ స్వాతిని ముక్కలుగా నరికి తల, కాళ్లు, చేతులు వేరు చేసి మూసీలో పడే శాడు. మిగిలిన మొండాన్ని కవర్‌లో ప్యాక్ చేసి తీసుకెళ్లే పరిస్థితి లేకపోవడంతో గదిలోనే ఉంచాడు. అనంతరం స్వాతి ఆత్మ హత్య చేసుకుందని తన సోదరికి సమాచారమిచ్చాడు. ఆమె స్వాతి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో పాటు బోడుప్పల్‌లోని బంధువులకు ఈ విషయం చెప్పింది. వారు మహేందర్‌రెడ్డి ఇంటికెళ్లి చూడగా కవర్‌లో ముక్కలుగా ఉన్న శరీర భాగాలను గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చా రు. కాగా స్వాతి గర్భం దాల్చడంతో ఆ విషయం లోనే వివాదం తలెత్తి స్వాతిని అత్యంత కిరాతకంగా మహేందర్ హత్య చేశాడు. చేసిన తప్పును కప్పిపుచ్చుకునేం దుకు శతవిధాలా ప్రయత్నిం చాడని కానీ చివరకు పోలీసులకు మహేందర్‌రెడ్డి చిక్కాడు.

**ప్రణాళికతోనే స్వాతి హత్య– డిసిపి పద్మజ**

'భార్య స్వాతి హత్యకు మహేందర్ ప్రణాళికను రచించాడు. బోడుప్పల్‌లో ఓ దుకాణంలో హాక్సా బ్లేడ్ కొనుగోలు చేశాడు. భార్య గొంతు నులిమి చంపి ముక్కలు ముక్కలుగా చేశాడు. తల ఒకసారి కాళ్లు ఒకసారి చేతులు మరోసారి ముక్కలు చేశాడు. మూడు సార్లు కవర్లలో చుట్టి శరీర భాగా లను మూసీ నదిలో పడేశాడు. 3 సార్లు మూసీకి వెళ్లి శరీరభాగాలు పడేశాడు. మూడు సార్లు వెళ్ళి శరీర భాగాలను పడేసిన తర్వాత, తన చెల్లికి ఫోన్ చేసి నా భార్య మిస్సింది అని చెప్పాడు. దీంతో బావ గోవర్ధన్ రెడ్డి, మహేందర్ దగ్గరకు వచ్చాడు. అయితే.. మహేందర్ రెడ్డి ప్రణాళికబద్ధం గా హత్య చేసినట్లు తేలిందని, కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్న'ట్లు మల్కాజ్‌గిరి డిసిపి పద్మజా వెల్లడించారు.
స్వాతి, మహేందర్ మధ్య వైరంపై పోలీసుల ఆరా%ా
%ప్రేమవివాహం చేసుకుని బోడుప్పల్‌లో ఉంటున్న స్వాతి, మహేందర్ మధ్య వైరానికి గల కారణాలపై లోతుగా పోలీసులు ఆరా తీస్తున్నారు. కట్నం సంబంధించి వేధిస్తున్నాడా? లేక మరో విషయంలో గొడవలు జరుగుతున్నాయాబీ అన్న కోణంలోనూ పోలీసులు విచారణ కొనసా గుతోంది. అయితే విచారణలో స్వాతి కాళ్లు, చేతులు, తల వేరు చేసి ప్రతాప్ సింగారంలోని మూసీలో వేసినట్లు నిందితుడు చెప్పడంతో వాటి కోసం మహేందర్‌రెడ్డితో కలిసి పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. స్వాతి చనిపోయినట్లు సమాచారం తెలుసుకున్న ఆమె తల్లిదండ్రులు బోరున విలపించారు. విషాదకర ఘటనతో మహేందర్‌రెడ్డి, స్వాతి స్వగ్రామంలో ముందు జాగ్రత్తగా పోలీసులు మోహరించారు. హత్య విషయం తెలిసిన మహేందర్‌రెడ్డి తల్లిదండ్రులు స్వాతి బంధువులు దాడి చేస్తారనే భయంతో ఇంటికి తాళం వేసి ఊరి నుంచి ఉడాయించారు.

**మహేందర్‌రెడ్డిని రిమాండ్‌కు తరలించిన పోలీసులు**

ఇక.. ఈ హత్య కేసులో ప్రధాన నిందితుడైన స్వాతి భర్త మహేందర్ రెడ్డిని పోలీసులు రిమాండ్%శ్రీ%కు తరలించారు.

**మూసీలో వరద ఉద్ధృతి.. స్వాతి శరీర భాగాల వెతుకులాట నిలిపివేత**

మరోవైపు స్వాతి శరీర భాగాల కోసం మూసీలో వెతుకులాట సాగించారు. మూసీలో సుమారు 10 కిలోమీటర్ల వరకు వెతికారు. అప్పటికీ ఆమె శరీర భాగాలు దొరకకపోవడంతో గాలింపు నిలిపివేశారు.

**మహేందర్‌రెడ్డిని కఠినంగా శిక్షించాలి: మృతురాలి కుటుంబసభ్యులు**

స్వాతిని దారుణంగా నరికి హత్య చేసిన మహేందర్‌రెడ్డిని కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని మృతురాలి బంధువులు ప్రభుత్వాన్ని కోరారు.

## ధర్మస్థల కేసు ఫిర్యాదుదారుడి మాజీ భార్య సంచలన ఆరోపణలు

మాట్లాడుతూ పలు కీలక విషయాలు వెల్లడించారు. 1999లో తాము వివాహం చేసుకున్నామని, తమకు ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు. అయితే, చిన్నయ్య తనపై దాడి చేయడంతో 2006లో విడాకులు తీసుకున్నట్లు ఆమె వివరించారు. "విడాకుల సమయంలో తనకు ఉద్యోగం లేదని కోర్టులో అబద్ధం చెప్పి, పిల్లల భరణం చెల్లించకుండా తప్పించుకున్నాడు. నాకు న్యాయం జరగలేదు. నా తల్లి, పిల్లల సహాయంతోనే బతికాను" అని రత్నమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నయ్య తనతో ఉన్నప్పుడు అత్యాచారాలు, హత్యలు లేదా సామూహిక సమాధుల గురించి ఎన్నడూ ప్రస్తావించలేదని ఆమె స్పష్టం చేశారు. డబ్బు కోసమే అతడు ఈ ఆరోపణలు చేసి ఉండవచ్చని ఆమె గట్టిగా అనుమానం వ్యక్తం చేశారు. మరోవైపు, చిన్నయ్య స్వగ్రామమైన చిక్కబళ్లి గ్రామస్థులు కూడా ఆయన ఆరోపణలను నమ్మడం లేదు. చిన్నయ్య తండ్రి మరణం తర్వాత 1994లో అన్నయ్య అతడిని ధర్మస్థలకు తీసుకెళ్లాడని, అప్పటి నుంచి అక్కడ స్వీపర్‌గా పనిచేశాడని ఆయన స్నేహితుడొకరు తెలిపారు. 2014లో మరో మహిళను భార్యగా పరిచయం చేస్తూ గ్రామానికి తిరిగొచ్చాడని, డబ్బు కోసం చిన్నయ్య ఏదైనా చేస్తాడని గ్రామస్థులు అంటున్నారు. అతడి ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని తాము గట్టిగా నమ్ముతున్నామని వారు పేర్కొన్నారు.

## రాష్ట్రాలను మున్సిపాలిటీల స్థాయికి దిగజార్చుతున్నారు: జస్టిస్ సుదర్శన్ రెడ్డి

దేశంలో ప్రస్తుతం సమాఖ్య స్ఫూర్తికి తీవ్ర ముప్పు వాటిల్లుతోందని, రాష్ట్రాల అధికారాలను హరించి వాటిని కేవలం మున్సిపాలిటీల స్థాయికి తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ప్రతిపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఉపరాష్ట్రపతిగా ఎన్నికైతే రాజ్యాంగాన్ని పరిరక్షించడమే తన ప్రథమ కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం చెన్నైలో జరిగిన ఓ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. "దేశంలో అధికారాన్ని కేంద్రీకరించే ప్రయత్నాలు నానాటికీ పెరుగుతున్నాయి. ఇది రాజ్యాంగ మౌలిక స్వరూపానికి గొడ్డలిపెట్టు లాంటిది. జీఎస్టీ విధానంలో మార్పులు తీసుకురావడం, రాష్ట్రాల స్వయంప్రతిపత్తిని దెబ్బతీసేలా విధానాలు రూపొందించడం వంటి చర్యలు సమాఖ్య వ్యవస్థను తీవ్రంగా బలహీనపరుస్తున్నాయి. ఈ ప్రయత్నాలు ఇలాగే కొనసాగితే, రాష్ట్రాలు తమ ప్రాముఖ్యతను కోల్పోయి కేవలం మున్సిపాలిటీలుగా మిగిలిపోయే ప్రమాదం ఉంది" అని హెచ్చరించారు. దేశమంటే రాష్ట్రాల సమాహారం అనే విషయాన్ని అందరూ గుర్తించాలని జస్టిస్ రెడ్డి నొక్కి చెప్పారు. "భారతదేశ బలం భిన్నత్వంలో ఏకత్వంలోనే ఉంది. మన రాజ్యాంగం కూడా రాష్ట్రాల ఐక్యతకే పెద్దపీట వేసింది. ఈ ప్రాథమిక సూత్రాన్ని కాపాడుకున్నప్పుడే ప్రజాస్వామ్యం మనుగడ సాగిస్తుంది" అని ఆయన అభిప్రాయపడ్డారు. సమాఖ్య హక్కుల కోసం తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ గట్టిగా పోరాడుతున్నారని ప్రశంసించారు. తన న్యాయవాద వృత్తిని గుర్తుచేసుకుంటూ, "గత 52 ఏళ్లుగా న్యాయమూర్తిగా నేను రాజ్యాంగాన్ని నిలబెట్టాను. ప్రజలు నాకు అవకాశం ఇస్తే, భవిష్యత్తులో కూడా రాజ్యాంగాన్ని కాపాడటానికి, దాని విలువలను పరిరక్షించడానికి కట్టుబడి ఉంటాను. నాపై నమ్మకం ఉంచిన ప్రజలను గానీ, రాజ్యాంగాన్ని గానీ నేను ఎప్పటికీ నిరాశపరచను" అని హామీ ఇచ్చారు. అంతకుముందు, పాలనలో తమిళనాడు దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని ఆయన కొనియాడారు. "ఆరోగ్యం, విద్య, సామాజిక-ఆర్థిక అభివృద్ధి వంటి రంగాల్లో తమిళనాడు అద్భుతమైన దార్శనికతతో ముందుకు సాగుతోంది. మానవాభివృద్ధిలో ఈ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా ఉంది," అని పేర్కొన్నారు. తన అభ్యర్థిత్వానికి మద్దతు తెలిపిన ముఖ్యమంత్రి స్టాలిన్‌తో పాటు ఇండియా కూటమిలోని ఇతర నేతలందరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై వారు ఉంచిన నమ్మకానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని, రాజ్యాంగ పరిరక్షణకు తన జీవితాన్ని అంకితం చేస్తానని ఆయన పునరుద్ఘాటించారు.

## పాక్‌తో దోస్తీ.. తుర్కియే, అజర్‌బైజాన్‌లకు భారత పర్యాటకుల గట్టి షాక్!

పాకిస్థాన్‌కు బాహాటంగా మద్దతు పలకడం తుర్కియే, అజర్‌బైజాన్ దేశాలకు పర్యాటక రంగంలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. 'ఆపరేషన్ సిందూర్' అనంతరం ఈ రెండు దేశాలకు వెళ్లే భారత పర్యాటకుల సంఖ్య గణనీయంగా పడిపోయింది. భారతీయుల నుంచి వెల్లువెత్తిన వ్యతిరేకత కారణంగా ఈ దేశాల పర్యాటక గణాంకాలు ఒక్కసారిగా తలకిందులయ్యాయి. తాజా గణాంకాల ప్రకారం, గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది జూన్‌లో అజర్‌బైజాన్‌కు వెళ్లిన భారతీయుల సంఖ్య ఏకంగా 66 శాతం మేర క్షీణించింది. 2024 జూన్‌లో 28,315 మంది భారతీయులు అజర్‌బైజాన్‌ను సందర్శించగా, ఈసారి ఆ సంఖ్య కేవలం 9,934కు పరిమితమైంది. అంతకుముందు మే నెలలో 23,000 మందికి పైగా భారతీయులు ఆ దేశానికి వెళ్లడం గమనార్హం. దీనికి తోడు, అజర్‌బైజాన్ టూరిజం అధికారిక వెబ్‌సైట్‌లో జమ్మూకశ్మీర్ మ్యాప్‌ను తప్పుగా చూపిస్తూ, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే), అక్సాయ్ చిన్‌లను భారత్‌లో భాగంగా చూపించలేదని కూడా వెల్లడైంది. అజర్‌బైజాన్ బాటలోనే తుర్కియే కూడా పర్యాటకంలో నష్టాలను చవిచూస్తోంది. ఈ ఏడాది జులైలో కేవలం 16,244 మంది భారతీయులు మాత్రమే తుర్కియేను సందర్శించారు. గతేడాది ఇదే నెలలో ఈ సంఖ్య 28,875గా ఉంది. అంటే దాదాపు 44 శాతం క్షీణత నమోదైంది. మే నెలతో పోలిస్తే జులై నాటికి పర్యాటకుల సంఖ్య సగానికి సగం పడిపోయింది. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్ సైన్యం తుర్కియేలో తయారైన డ్రోన్లను ఉపయోగించినట్లు తేలడంతో భారతీయుల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. దీనికి తోడు దౌత్యపరంగా కూడా తుర్కియే, అజర్‌బైజాన్‌లు పాక్‌కే మద్దతుగా నిలిచాయి. గత మే నెలలో పాకిస్థాన్ ప్రధాని, ఆర్మీ చీఫ్ అజర్‌బైజాన్‌లో పర్యటించి మద్దతుకు కృతజ్ఞతలు కూడా తెలిపారు. దీంతో భారత్‌లో 'బాయ్‌కాట్ తుర్కియే' వంటి ప్రచారాలు ఊపందుకున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో మేక్‌మైట్రిప్, ఈజ్‌మైట్రిప్ వంటి ప్రముఖ ట్రావెల్ కంపెనీలు కూడా ఈ రెండు దేశాలకు వెళ్లే పర్యాటక ప్యాకేజీలను నిరుత్సాహపరుస్తున్నట్లు సమాచారం.

## సనా నగరంపై ఇజ్రాయెల్ వైమానిక దాడి



కైరో: స్థానిక మీడియా రిపోర్టు ప్రకారం ఇరాన్ మద్దతు ఉన్న తిరుగుబాటుదారులు ఇజ్రాయెల్ వైపు క్లస్టర్ మందుగుండు సామాగ్రిని ప్రయోగించిన కొద్ది రోజుల తర్వాత, ఆదివారం తెల్లవారు జామున యెమెన్ రాజధాని సనా నగరంపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు జరిపింది. తిరుగుబాటుదారులైన హౌతీలు నడుపుతున్న అల్ మసిరా ఛానల్ ఈ దాడులను రిపోర్టు చేసింది. ఆగస్టు 17 తర్వాత తిరుగుబాటుదారుల ఆధీనంలో ఉన్న సనాపై దాడిచేయడం ఇదే మొదటిసారి. తిరుగుబాటుదారులు ఉపయోగిస్తున్న ఇంధన మౌలిక సదుపాయాలను లక్షంగా చేసుకున్నామని ఇజ్రాయెల్ పేర్కొంది. యెమెన్ నుంచి తిరుగుబాటుదారులు ఓ ప్రొజెక్టయిల్‌ను శుక్రవారం రాత్రి ప్రయోగించారని పేరు తెలుప నిరాకరించిన ఓ ఇజ్రాయెల్ వాయుసేన అధికారి తెలిపారు. ఇజ్రాయెల్ దీనిని ఓ కొత్త రకం ముప్పుగా భావించింది. క్లస్టర్ మిస్సైల్ బాంబులను నిరోధించడం అన్నది ఇజ్రాయెల్ బలగాలకు చాలా కష్టసాధ్యం.

## బిసి బిల్లు విషయాన్ని పరిశీలిస్తా: అమిత్ షా

హైదరాబాద్ః బిసి రిజర్వేషన్ల బిల్లు విషయాన్ని తాను పరిశీలిస్తానని కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు హామీ ఇచ్చారు. ఆదివారం ఢిల్లీలో ఏర్పాటైన స్పీకర్ల సదస్సును కేంద్ర మంత్రి అమిత్ షా ప్రారంభించారు. తేనేటి విందు విరామం సమయంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కేంద్ర మంత్రి అమిత్ షాను కలిసి బిసి రిజర్వేషన్ల బిల్లును రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించి మీకు పంపించడం జరిగిందని చెప్పినట్లు సమాచారం. బిసి రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం తెలిపేలా చూడాలని ఆయన కోరినట్లు తెలిసింది. ఈ విషయమై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గతంలో మిమ్మల్ని కలిసి కోరిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అందుకు కేంద్ర మంత్రి అమిత్ షా స్పందిస్తూ తాను పరిశీలిస్తానని చెప్పినట్లు తెలిసింది.

సత్యమేవ జయతే



## అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే









సత్య మేవ జయతే. నారాయణ ఖేడ్‌నారాయణఖేడ్ మండలం అబ్బెంద గ్రామానికి చెందిన పాపయ్య సాగర్ గారు మరణించిన విషయం తెలుసుకొని వారి అంతక్రియలో పాల్గొని వారి భౌతిక గాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు గ్రామ తాజా మాజీ సర్పంచ్ సుదర్శన్ పాటిల్, ఉప సర్పంచ్ హనుమంతు, మాజీ ఎంపీటీసీ మల్లన్న, వెంకట్ రెడ్డి, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ,నాయకులు మాధవరావు, సుభాష్, గోపాల్ రెడ్డి, నందు, ఎర్రోళ్ల నర్సింలు, ఏసు తదితరులు ఉన్నారు

## న్యూఢిల్లీ...కేంద్ర హోమ్ శాఖ మంత్రి ని మర్యాద పూర్వకంగా కలిసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్...



. సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..ఢిల్లీ అసెంబ్లీ భవనంలో జరిగే రెండు రోజుల ఆల్ ఇండియా స్పీకర్స్ కాన్ఫరెన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి శ్రీ అమిత్ షా గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ ఆయన వెంట అధికారులు పాల్గొన్నారు.

### ఉత్తరాంధ్రకు మళ్లీ వర్ష సూచన

ఆంధ్రప్రదేశ్‌లో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురవనున్నాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) వెల్లడించింది. వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది.

ఏపీఎస్‌డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపిన వివరాల ప్రకారం, సోమవారం (ఆగస్టు 25) ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరాలకు సమీపంలో వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. దీని కారణంగా రాబోయే మూడు రోజుల పాటు రాష్ట్ర వాతావరణంలో మార్పులు చోటుచేసుకోనున్నాయి. ముఖ్యంగా ఉత్తరాంధ్రలోని జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు పడతాయని వివరించారు.

# స్వర్గీయ సురవరం సుధాకర్ రెడ్డి గారికి నివాళులు అర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి భట్టి

### - గొప్ప కామ్రేడ్‌కు లాల్ సలాం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : విద్యార్థి దశ నుంచి చివరి శ్వాస వరకు విలువలకు కట్టుబడి జీవించిన మహనీయుడు, గొప్ప కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి గారికి లాల్ సలాం. శోకతప్త హృదయంతో వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను.

ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నుంచి సీపీఐ జాతీయ కార్యదర్శిగా మూడుసార్లు పనిచేయడం అంటే ఎంతటి నిబద్ధత, క్రమశిక్షణ, పట్టుదల ఉంటేనే సాధ్యం. సుధాకర్ రెడ్డి గారు చిన్ననాటి నుంచే ప్రజల జీవనస్థితిగతుల్లో మార్పు రావాలని కాంక్షించారు. సీపీఐలో కీలక నేతగా ఉన్నప్పటికీ అధికారపక్ష నేతలతో సంప్రదింపులు జరిపి ప్రజల కోసం పనిచేసేవారు.

2004లో విద్యుత్ పోరాటంలో కాంగ్రెస్ పార్టీతో కలిసి ఆయన చేసిన పోరాటం మరువలేనిది. ఆ విద్యుత్ పోరాటం అనంతరం ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత చేపట్టిన అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో సురవరం సుధాకర్ రెడ్డి గారి ఆలోచనలు ప్రతిఫలించాయి.

వారి సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎప్పుడూ పరుష పదజాలం వాడలేదు. ఎవరినీ శత్రుభావంతో చూడలేదు. వారిని నేను అత్యంత అభిమానం గల నాయకుడిగా చూస్తాను.వారికి గౌరవం ఇవ్వాలన్న ఆలోచనతోనే అంతిమ సంస్కారాలు అధికారికంగా నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి గారు, యావత్ కేబినెట్ నిర్ణయించింది.



సీఎం రేవంత్ రెడ్డి తో పాటు కేబినెట్ సహచరులు అందరూ మగ్దూమ్ భవన్‌కు వచ్చి ఘనంగా నివాళులు అర్పించారు.సురవరం సుధాకర్ రెడ్డి గారి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుంది.

# జవహర్ నవోదయ విద్యాలయం లో సరైన సదుపాయం లేక విద్యార్థుల మనోవేదన




సత్య మేవ జయతే. ఉమ్మడి మెదక్

వర్గల్ జవహర్ నవోదయ విద్యాలయం లో ఆరవ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్నటువంటి విద్యార్థులకు బాలికలకు వేడినీళ్ల వ్యవస్థ ఉన్నప్పటికీ, అదే బాలురకు సంబంధించి వేడినీళ్లు లేకపోవడంతో, పై వాటర్ ట్యాంక్ లో స్టాక్ నీళ్లు ఉండటం మూలాన,ఈ మధ్యనే వచ్చినటువంటి తుఫాను వల్ల జలుబు తీవ్ర జ్వరంతో బాధపడుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ ఆరు ఏడు తరగతుల బాలురు చాలా చిన్నగా ఉండడం వల్లన వారికి కూడా వేడి నీళ్లు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పిల్లల బాగోగులు చూసుకోవాల్సిన బాధ్యత జేఎన్వి పై ఉందని సత్యమేవ జయతే సామాజిక బాధ్యత రాష్ట్ర ఉపాధ్యక్షుడు %దీ% సంతోష్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి జెఎన్వి ప్రిన్సిపల్ కు డిమాండ్ చేయడం జరిగింది. త్వరలోనే ఇట్టి విషయాన్ని పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు గారికి, తెలియజేస్తామని ఇదివరకే మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీ బీబీ పాటిల్ గారికి తెలియజేశామని అవసరం అనుకుంటే ఎక్స్ ద్వారా ప్రధానమంత్రి మోడీ గారికి తెలియజేస్తామని చెప్పడం జరిగింది ఇట్టి విషయంలో జెఎన్వి ప్రిన్సిపాల్ గారు కూడా ఆరవ తరగతి చిన్న విద్యార్థులను మానసిక అంశాలను దృష్టిలో ఉంచుకొని, మధ్య తరగతి తల్లిదండ్రులకు భయభ్రాంతులకు గురిచేయవలసిన అవసరం లేదని తన విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ సక్రమంగా

## ఖదీం హాసిమి మస్జిద్ కి చెందిన భూముల రక్షణ కొరకు జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ గారిని కలిసిన నారాయణాఖేడ్ మున్సిపాల్ పట్టణ ముస్లిం సోదరులు





సత్య మేవ జయతేనారాయణఖేడ్ నియోజకవర్గంఈరోజు హైదరాబాద్ లోని మిస్టర్ క్వాటర్ లొనారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఖదీం హాసిమి మస్జిద్ ను డాక్టర్ అబ్దుల్ మజీద్ ముత్తవలి గారి తాత ముత్తాతల నుండి ఖదీం హాసిమి మస్జిద్ ముత్తవలి గా ఉండేవారు కానీ అట్టి మస్జిద్ భూములను సదర్ ఖాజీ అనే వ్యక్తి ఖదీం హాసిమి మస్జిద్ యొక్క భూములు తనవని ముత్తవలి నేనే అని తన సొంత వ్యాపారాలకు వాడుకోవాలనీ ఉద్దేశంలో భాగంగా వక్స్ బోర్డులో ఈ భూములను అప్పజెప్పాలని అప్లికేషన్ ఇవ్వడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న పట్టణ మున్సిపాలిటీ ముస్లిం పెద్దలు మస్జిద్ సబ్ ముత్తవలి నారాయణాఖేర్ పట్టణ ముస్లిం పెద్దల ఆధ్వర్యంలో ఈరోజు జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ గారికి ముస్లిం పెద్దలు మరియు ముస్లిం సోదరులు ఎంపీ గారికి ఖదీం హాసిమి మస్జిద్ భూములను కాపాడడానికి ఎంపీ గారికి మెమరాండం ఇచ్చి మస్జిద్ భూములను కాపాడాలని ముస్లిం సోదరులు కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మూతవాలి డాక్టర్ సయ్యద్ మజీద్ సహబ్, మీర్ శికందర్ అలీ సహబ్, మీర్ అంజాద్ అలీ, మీర్ సాజిద్ అలీ, ఫయాజ్, తాసిఫ్ సబ్, వాసీమ్ ఖాతీబ్, అర్షద్, మొయిద్ ఖాన్, బసిర్, అబ్దుల్ హై, మరియు పెద్దలు ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## పేకాట స్థావరంపై దాడి చేసిన జహీరాబాద్ పట్టణ పోలీసులు

సత్యమేవ జయతే- జహీరాబాద్ జహీర్ బాద్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వినయ్ కుమార్ ఆధ్వర్యంలో బహిరంగ ప్రదేశంలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి నుంచి 2720 నగదును స్వాధీనం చేసుకున్నామని అరెస్ట్ చేశామని అలాగే ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నారని...

ముఖ్యంగా జహీరాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, మద్యం సేవించిన మరియు మద్యం సేవించి వాహనాలను నడిపితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జహీరాబాద్ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వినయ్ కుమార్ మీడియాతో తెలిపారు....





సత్యమేవ జయతే



## పోలీసుల్లో మహిళల సంఖ్య చాలా తక్కువ

### - నియామకాల్లో 33 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి

### - మహిళా పోలీసు సదస్సులో కీలక తీర్మానాలు



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : పోలీసు శాఖలో పని చేసే మహిళలు జాతీయ స్థాయిలో 12.32 శాతం ఉంటే, తెలంగాణలో 8.6 శాతం మాత్రమే ఉన్నారని ఇటీవల జరిగిన మహిళా పోలీసుల సదస్సు పేర్కొంది. పోలీసు నియామకాల్లో కనీసం 33 శాతం పోస్టులను మహిళలతో భర్తీ చేయాలని ప్రభుత్వానికి సూచించింది. తెలంగాణలో తొలిసారి కానిస్టేబుల్ నుంచి సీనియర్ ఐపీఎస్ వరకు పని చేస్తున్న 400 మంది మహిళలు తెలంగాణ పోలీసు అకాడమీలో ఈ నెల 21, 22 తేదీల్లో జరిగిన సదస్సులో పాల్గొన్నారు. ఇందులో ఐదు అంశాలపై సమీక్ష నిర్వహించి, ఆ తీర్మానాలను ప్రభుత్వానికి పంపడానికి ఉన్నతాధికారులు సన్నద్ధమయ్యారు.
"పోలీసు శాఖలోని పని భారం మహిళలపై ప్రభావం చూపుతోంది. అందువల్ల షిఫ్టు పద్ధతి అమలు చేయాలి. చాలా పోలీసు స్టేషన్లలో మహిళలకు తగిన రెస్ట్ రూంలు, దుస్తులు మార్చుకునే వసతి, విశ్రాంతి గదులు లేవు. పదోన్నతులు, పోస్టింగ్‌ల విషయంలో మహిళలు లింగ వివక్షకు గురవుతున్నారు. ప్రతి యూనిట్ లేదా జోన్‌లో కనీసం ఒక మహిళను స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా నియమించాలి. మహిళా పోలీసు స్టేషన్లలో నిర్దిష్ట శాతం మహిళా ఎస్‌హెచ్‌ఓలు ఉండాలి.
మహిళా సిబ్బందికి అన్ని రకాల కేసుల దర్యాప్తు అప్పగించాలి. సైబర్ క్రైం, నార్కోటిక్స్ విభాగాల్లో శిక్షణ ఇప్పించాలి. మహిళా సబ్ ఇన్‌స్పెక్టర్, మహిళా కానిస్టేబుల్ అని పిలవడం ఆపేసి అందరినీ సమానంగా చూడాలి" అని సదస్సులో తీర్మానించారు. లింగ వివక్ష, పని ప్రదేశంలో వేధింపులు, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై సదస్సులో సుదీర్ఘ చర్చ జరిగిందని అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ ఒక ప్రకటనలో తెలిపారు..

## అపోహలు వీడండి, రక్తదానం చేయండి..

### మెతుకు ఆనంద్






సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్ వికారాబాద్ పట్టణంలో బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ దంపతులు. వారు ఈ కింది విధంగా స్పందించారు.
రక్తదానం చేస్తే బలహీనపడిపోతామేమో అనే అపోహ చాలామందికి ఉంటుంది. కానీ అది వాస్తవం కాదు. రక్తదానం చేసినా, చేయకపోయినా మనిషిలోని పాత రక్త కణాలు చనిపోవడం (120 రోజుల తర్వాత),కొత్తవి పుట్టుకు రావటం జరుగుతుంది.
అత్యవసర సమయాల్లో రక్తదానం ఎన్నో ప్రాణాలను నిలబెడుతుంది. కుల మతాలకతీతంగా రక్తదానం చేయటం చాలా గొప్ప విషయం.ఈ కార్యక్రమంలో వికారాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఓంశాంతికి వచ్చే భక్తులు, ప్రజలు, బ్రహ్మకుమారీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమానంతో భర్త భార్యపై కత్తితో దాడి?



సత్యమేవ జయతే- ఖమ్మం భార్యపై అనుమానంతో కత్తితో దాడి చేసిన సంఘటన ఖమ్మం జిల్లా మధిర మండలంలో మాటురులో చోటుచేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందినదిల్ల సూర్యనారాయణ, విజయవాడలో లారీ డ్రైవర్ గా పనిచేస్తున్న సమయంలో మంగళగిరిలో అనాథ అయిన సాయి నాగలక్ష్మి తో పరిచయం ఏర్పడింది, ఆ పరిచయం కాస్త ప్రేమగా మారి ఇద్దరు వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు కుమారులు ఒ ఒడగా.. మళ్లీ సాయి నాగలక్ష్మి గర్భవతి.. సూర్యనారాయణ, కొద్ది రోజుల నుండి మద్యానికి బానిసై భార్య సాయి నాగలక్ష్మి పై అనుమానం పెంచుకొని భార్యాభర్తలు. ఇద్దరూ గొడవ పడి బయటకు వచ్చారు. చికెన్ షాప్‌లో ఉపయోగించే కత్తితో భార్య మెడపై దాడి చేశాడు. అనంతరం అక్కడి నుంచి పారిపోయా డు. రోడ్డుపై అపస్మారస్థితి లో పడి ఉన్న సాయి నాగలక్ష్మిని స్థానికులు దవాఖానకు తరలించారు. కాగా, నాగలక్ష్మి అక్రమ సంబంధం పెట్టుకున్నదని సూర్యనారాయణ అనుమానిస్తున్నాడు. వీరిది క్రితం కూడా అనుమానంతో ఆమె తలపై రోకలిబండతో దాడికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న స్థానిక రూరల్ ఎస్ఐ లక్ష్మీ భార్గవి సంఘటన స్థలానికి చేరుకొని కుటుం బ సభ్యులను వివరాలని తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పరిగి ప్రాంతాన్ని టూరిజం హాబ్ గా తీర్చిదిద్దుతా - ఎమ్మెల్యే టీ రామ్మోహన్



.. సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.పరిగి మండలంలోని 140 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న జాఫర్‌పల్లి అర్బన్ పార్క్,లక్ష్మాపూర్ ప్రాజెక్టు మరియు పరిగి పట్టణంలోని కొత్తకుంట చెరువును పరిగి ఎమ్మెల్యే %c% డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు %ఎవీజా% అధికారులు శివకుమార్ రెడ్డి (%ణజుజు, ఎవీజా%), సత్యనారాయణమ్మ (%బీ=ా, ఎవీజా%) అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు మరియు నాయకులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే %==% గారు మాట్లాడుతూ %-%"రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన లేక్ బ్యూటిఫికేషన్ కార్యక్రమంలో భాగంగా 140 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న జాఫర్‌పల్లి అర్బన్ పార్క్,లక్ష్మాపూర్ ప్రాజెక్టు మరియు పరిగి పట్టణంలోని కొత్తకుంట చెరువును పరిశీలించడం జరిగిందని,గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు, మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు గారితో చర్చించి, హెచ్ఎండిఏ కమిషనర్ గారికి ప్రత్యేక రిక్వెస్ట్ లెటర్ అందించడం జరిగింది.ఈరోజు అధికారులను తీసుకువచ్చి కొత్తకుంట చెరువు,లక్న పూర్ చెరువు,అలాగే జాఫర్ పల్లిలో 144 ఎకరాల్లో విస్తరించి ఉన్న అర్బన్ పార్క్ ను పరిశీలించాము.కొత్త కుంట చెరువు మరియు లక్నాపూర్ చెరువుల అభివృద్ధితో పాటు పార్క్ ను కూడా ప్రజలకు వినోదం, విశ్రాంతి, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాము.పరిగి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించడమే మా లక్ష్యం.త్వరలోనే అభివృద్ధి పనులు వేగవంతం చేసి, ప్రజలందరికీ ఉపయోగపడేలా చేస్తాము,పరిగి ప్రాంతాన్ని అన్ని విధాలుగా టూరిజం హబ్ గా తీర్చిదిద్దడానికి అన్ని విధాలుగా సౌకర్యాలు మరియు లక్మాపూర్ చెరువులో బోటింగ్ చేసే విధంగా బోటింగ్ సౌకర్యం కల్పించి స్థానిక యువతకు ఉపాధి కల్పిస్తాం అని తెలిపారు.త్వరలో మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయిస్తామని తెలిపారు.అప్ప జంక్షన్ నుండి మన్నెగూడ వరకు ఏర్పడే నాలుగు లైన్ల రహదారి మరియు %===% రోడ్డు పరిగి నియోజకవర్గం నుండి వెళ్లడం ద్వారా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని అదేవిధంగా పరిగి నుండి షాద్నగర్ వరకు నాలుగు లైన్ల రహదారి పనులు జరుగుతున్నాయని,పరిగి నుండి లక్నాపూర్ డబుల్ రోడ్డు పనులు కూడా కొనసాగుతున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి,పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి.అయూబ్, డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు దండు అశోక్,రాజ పుల్లారెడ్డి, తౌరియా నాయక్,సర్వర్,అభిరామ్, చిన్న నరసింహులు,ఆనంద్, వెంకటేష్,రహీం పటేల్,మహేష్,నిఖిల్, అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## హత్య జరిగిన రోజే.. నిందితుడిని ముందే అనుమానించిన తల్లి!

### -ప్రవర్తన చూసి ప్రశ్నిస్తే.. దబాయించిన

### బాలుడుక్రైమ్ వెబ్‌సిరీస్‌లు చూసి తప్పటడుగులు

### -సహస్ర హత్య కేసులో సంచలన విషయాలు



సత్యమేవ జయతే హైదరాబాద్ ఎవరైనా తోటి పిల్లల వస్తువులపై మనసు పడితే తనకూ కొనివ్వాలని తల్లిదండ్రులను పోరుపెడతారు..

అతను మాత్రం ఇంట్లోకి చొరబడి ఎలా కొట్టేయాలో ప్లాన్ రాసుకున్నాడు. పిల్లలు తప్పు చేస్తూ దొరికితే భయంతో పారిపోతారు.. అతను మాత్రం హత్య వరకూ వెళ్లాడు. ఇలాంటి నేరం చేస్తే ఎవరైనా భయపడిపోతారు.. అతను మాత్రం ఏ జంకూ లేకుండా ఆధారాలు మాయం చేయడానికి ప్రయత్నించాడు. పక్కింట్లో బాలికను చంపేసి కూడా బాధపడని అతడు.. అదేరోజు తన పెంపుడు కుందేలు చనిపోతే మాత్రం దిగాలు పడ్డారు. అనుమానంతో ప్రశ్నించిన తల్లిని మాయమాటలతో బురిడీ కొట్టించాడు. కూకట్‌పల్లి సంగీత్‌నగర్‌లో బాలిక సహస్ర హత్య కేసులో నిందితుడు పదో తరగతి విద్యార్థి ప్రవర్తన ఇది. విచారణలో అతడు వెల్లడించిన విషయాలకు పోలీసులు సైతం ఆశ్చర్యపోయారు. ఇందుకు సంబంధించిన వివరాలను సైబరాబాద్ పోలీసు కమిషనరేట్‌లో సీపీ అవినాశ్ మహంతి శనివారం మీడియాకు వెల్లడించారు.
-కళ్లు మూసుకొని కత్తితో పొడిచి..
సెలవు రోజుల్లో గల్లీలో పిల్లలందరూ కలిసి క్రికెట్ ఆడేవారు. కొన్ని రోజుల క్రితం సహస్ర తమ్ముడి బ్యాట్ నచ్చిన నిందితుడు తానొకసారి ఆడి ఇస్తానని అడిగా.. అతడు అంగీకరించలేదు. దీంతో ఎలాగైనా దాన్ని కొట్టేయాలని నిర్ణయించుకున్నాడు. వారి అపార్ట్‌మెంట్ల మధ్య కేవలం 2 అడుగుల దూరం మాత్రమే ఉండటంతో రెండుసార్లు గోడదూకి వెళ్లి పరిశీలించాడు. ఇంట్లో వాళ్లు బయటకు వెళ్లినా తలుపులు తీసి లోపలకు వెళ్లే అవకాశం ఉందని గ్రహించాడు. ఓటీటీలో క్రైమ్ వెబ్‌సిరీస్‌లు, యూట్యూబ్‌లో సీఐడీ సీరియల్స్ చూసిన అనుభవంతో దొంగతనానికి పథకం రాసుకున్నాడు. ఎవరైనా అడ్డొస్తే భయపెట్టాలని వంటగదిలోని కత్తి తీసుకొని బయలుదేరాడు. కానీ, ఇంట్లో ఎవరూ ఉండరనుకుంటే సహస్ర కనిపించడంతో కాసేపు ఆలోచించాడు. ఆమె టీవీ చూస్తుండటంతో గుట్టుగా వెళ్లి బ్యాట్ తీసుకొని బయలుదేరాడు. ఈలోపు బాలిక గమనించి దొంగ‌దొంగ అంటూ కేకలు వేస్తూ.. ఇంటి గుమ్మం వద్ద అతని చొక్కా పట్టుకొని వెనక్కి లాగింది. మీ డాడీకి చెబుతానంటూ బెదిరించింది. దీంతో భయపడిన బాలుడు కత్తితో విచక్షణరహితంగా పొడిచాడు. మెడపై తీవ్రగాయం కావటంతో బాలిక నిర్జీవంగా పడిపోయింది. తరువాత బాలుడు కత్తిని అక్కడే నీళ్లతో కడుక్కొని, బ్యాట్ తీసుకొని తన ఇంటికి వచ్చాడు.
సహస్ర హత్యకు ఉపయోగించిన కత్తి, నిందితుడు దొంగిలించిన క్రికెట్ బ్యాట్
-అమ్మ మీద ఒట్టు పెట్టి అబద్ధం..
ఇంట్లో తండ్రి, సోదరి ఉండటం చూసి.. రక్తపు మరకలు అంటిన చొక్కా కనబడకుండా అక్కడే ఆరేసిన మరో చొక్కాను అడ్డుపెట్టుకొని లోపలికి వెళ్లాడు. కత్తిని ఫ్రిజ్‌పై కవర్‌లో దాచాడు. దుస్తులు విప్పి వాషింగ్‌మెషిన్‌లో వేసి, స్నానం చేశాడు. తరువాత అతడు పెంచుకునే కుందేలు అపస్మారకస్థితికి చేరటంతో ఆసుపత్రికి తీసుకెళ్లాడు. పరీక్షించిన వైద్యులు అది చనిపోయినట్టు చెప్పడంతో దిగాలుగా ఇంటికి చేరాడు. అప్పటికే సహస్ర హత్య విషయం వెలుగులోకి వచ్చింది.పోలీసులు అతన్ని విచారించగా.. తను ఇంట్లోనే ఉన్నానని.. సహస్ర డాడీ..డాడీ అంటూ కేకలు వేయడం వినిపించిందని.. కరదుగట్టిన నేరస్థుడి ఇదంతా చేసి ఉంటాడని వారిని తప్పుదోవ పట్టించాడు. కుమారుడి ప్రవర్తనలో మార్పును తల్లి పసిగట్టింది. ఎవరూ చెప్పకుండానే స్నానం చేయటం, దుస్తులు తానే ఉతుక్కోవడం చూసి.. 'సహస్ర హత్య విషయం నీకేమైనా తెలుసా' అని ప్రశ్నించింది. అయినా బాలుడు ఆమె మీద ఒట్టేసి తానేం చేయలేదంటూ అమాయకత్వం నటించాడు. నువ్వే నన్ను పోలీసులకు పట్టించేలా ఉన్నావంటూ తల్లిని దబాయించాడు.
-క్రికెట్ బ్యాట్ కొనేందుకు డబ్బుల్లేవని.. బీబీ
బాలిక శరీరంపై కత్తిపోట్లు బలంగా లేవని, 14-15 ఏళ్ల వయసున్న వారు చేసి ఉంటారని పోస్టుమార్టం చేసిన వైద్యులు చెప్పారు. ఆ దిశగా దర్యాప్తు చేపట్టిన పోలీసులకు.. హత్య సమయంలో ఒక బాలుడు గోడ పక్కన అనుమానాస్పదంగా కనిపించాడని అపార్ట్‌మెంట్‌లో ఉంటున్న ఒక విద్యార్థి చెప్పాడు. దాని ఆధారంగా బాలుడిని రాజాకు తీసుకెళ్లి ప్రశ్నించారు. 'క్రికెట్ బ్యాట్‌పై మోజు పడ్డాను. ఇప్పటికే మా కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. బ్యాట్ కొనివ్వమని అమ్మానాన్నలను ఇబ్బంది పెట్టలేకపోదని.. దొంగిలించేందుకు వెళ్లాను. దొంగతనం గురించి నా తల్లిదండ్రులకు చెబుతానని సహస్ర అనడంతో భయమేసి కత్తితో పొడిచాను' అని అంగీకరించాడు. అతన్ని సీసీఎల్ (చైల్డ్ ఇన్ కాన్‌ఫ్లిక్ట్ విత్ లా) ప్రకారం న్యాయస్థానంలో హాజరుపరిచారు.
సీఐడీ ఆఫీసర్ అవుతాననేవాడు..
నిందితుడు తనను సీఐడీ అధికారిగా భావించుకునేవాడని పోలీసుల దర్యాప్తులో తేలింది. మిత్రులతో తాను పెద్దయ్యాక సీఐడీ ఆఫీసర్ అవుతానని చెబుతుండేవాడు. 2 నెలల క్రితం తన బ్యాట్ విరగ్గొట్టాడని బెదిరించి ఓ బాలుడి వద్ద రూ.500 తీసుకుని ఆ డబ్బుతో పాత సెల్‌ఫోన్ కొన్నాడు. దానిలో హత్య, నేరాల వీడియోలు చూస్తుండటంతో తల్లి గమనించి స్విచ్ఛాఫ్ చేసింది.

## తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌కు మళ్లీ అస్వస్థత.. పర్యవేక్షిస్తున్న ప్రత్యేక వైద్యులు



సత్యమేవ జయతే -ఎర్రవల్లిఫుగర్, సోడియం స్థాయుల్లో హెచ్చుతగ్గులుహైదరాబాద్ నుంచి వచ్చిన ప్రత్యేక వైద్య బృందంతో చికిత్స
లిఫాంహౌస్‌కు చేరుకున్న కేటీఆర్, హరీశ్ రావు ఇతర నేతలు
లిఅవసరమైతే హైదరాబాద్‌కు తరలించే యోచన
లిబీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) శనివారం అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం ఎర్రవల్లిలోని తన ఫాంహౌస్‌లో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనకు ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో హైదరాబాద్ నుంచి ప్రత్యేక వైద్యుల బృందం వెంటనే అక్కడికి చేరుకుంది.
విశ్వసనీయ సమాచారం ప్రకారం కేసీఆర్ రక్తంలో చక్కెర (షుగర్), సోడియం స్థాయిల్లో హెచ్చుతగ్గులు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. ఈ నేపథ్యంలో వైద్య బృందం ఆయనకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని పార్టీ వర్గాలు తెలిపాయి.
తండ్రి అనారోగ్య వార్త తెలియగానే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తన కుమారుడు హిమాన్షుతో కలిసి హుటాహుటిన కారు నడుపుకుంటూ ఫాంహౌస్‌కు చేరుకున్నారు. ఆయనతో పాటు మాజీ మంత్రులు హరీశ్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి కూడా ఎర్రవల్లికి వచ్చి కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.విప్రస్తుతం వైద్యుల బృందం ఫాంహౌస్‌లోనే ఉండి కేసీఆర్ ఆరోగ్యాన్ని నిరంతరం గమనిస్తోంది. మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి కూడా అక్కడే ఉండి వైద్య సేవలను పర్యవేక్షిస్తున్నట్లు సమాచారం. ఆయన ఆరోగ్యం మెరుగుపడకపోతే, మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించే అవకాశం ఉందని తెలుస్తోంది..

## ఘనంగా శ్రావణం మాసం ముగింపు కార్యక్రమం

సత్య మేవ జయతే. మనూర్
సంగారెడ్డి జిల్లా మనూర్ మండలంలోనితొర్నల్ గ్రామంలో ఉన్న శ్రీ పాండురంగ ఆలయంలో జరిగిన శ్రావణమాసం ముగింపు కార్యక్రమానికి గ్రామ స్తులు, పందరి నాథ్ భక్తులు, ఘనంగా జరుపు కున్నారు. దళిత నాయకులు ఆంబోజీ అధ్వర్యంలో జరిగిన శ్రావణ మాస కార్యక్రమానికి అతిథిగా హాజరయ్యారు. పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ఘనంగా జరిగింది. భక్తితోనే ముక్తి లభిస్తుందని, భక్తిలో ఉన్న మనశ్శాంతి దేంట్లో ఉండదని, భగవంతుని నామ స్మరణతో భజన, కీర్తన, భక్తి పాటలు, స్త్రీలు, పురుషులు, చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ ఆనందోత్సవంతో ఘనంగా జరుపుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మోహన్, రవి, రాజు, షర్నప్ప, కేకే నర్సింలు, పుండ్లిక్, రాజు, చింటూ, తదితరులు పాల్గొన్నారు.



## న్యూఢిల్లీ...ఆల్ ఇండియా స్పీకర్స్ పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్..



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..ఢిల్లీ అసెంబ్లీ భవనంలో జరిగే రెండు రోజుల ఆల్ ఇండియా స్పీకర్స్ కాన్ఫరెన్స్ ను ఈరోజు ప్రారంభించిన కేంద్ర హెూంశాఖ మంత్రి శ్రీ అమిత్ షా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ ఆద్వర్యంలో పాల్గొంటున్న తెలంగాణ శాసనసభ, శాసనపరిషత్ బృందం. పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే



సత్యమేవ జయతే-సదాశివపేట సదాశివపేట మండలం వెల్టూర్ గ్రామానికి చేసిందిన అల్మాన్ సరిహ కు మెరుగైన వైద్యం రూ.2,00,000 రెండు లక్షల రూపాయల విలువగల ఎల్ ఓ సి ను సంగారెడ్డి శాసనసభ్యుల చింతా ప్రభాకర్ మజూరు చేయించి ,ఆదివారం సదాశివపేట లో వారు కుటుంబ సభ్యులకు అందజేశారు...

నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు...ఈ కార్యక్రమంలో సదాశివపేట మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, శ్రీహరి , రామప్ప తదితరులు ఉన్నారు...

## ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు!



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : తెలంగాణలో 10 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశం రాజకీయ వర్గాల్లో మళ్లీ చర్చకు తెచ్చింది. సుప్రీంకోర్టు గడువు ప్రకారం స్పీకర్ ఈ ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. న్యాయనిపుణుల సలహాతో, స్పీకర్ మరోసారి ఈ పది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు. తొమ్మిది మంది ఎమ్మెల్యే లు అధికారికంగా పార్టీ మారలేదని, నేతలతో మర్యాద గా కలిసినట్లు వివరించారు.

అయితే, దానం నాగేందర్ ప్రత్యేక దృష్టిలో ఉన్నారు, ఆయన సికింద్రాబాద్ నుంచి ఎంపీగా పోటీ చేసి, సాంకేతికంగా కాంగ్రెస్‌లో చేరిన రికార్డు ఉంది. రేవంత్ రెడ్డి సార్వత్రిక దృక్కోణంలో, ఈ ఫిరాయిం పును ఉపఎన్నికలకు మార్గం చేయడం ద్వారా, ప్రభుత్వాన్ని బలోపేతం చేయవచ్చా అనే వ్యూ హాన్ని పరిశీలిస్తున్నారు.

ప్రస్తుతం, కాంగ్రెస్ అసంతృ ప్తి తక్కువగా ఉంది, అధికార పార్టీగా ఉండటం అదనపు లాభం. అయితే, తుది నిర్ణయం పూర్తి స్థాయిలో హైకమాండ్ సూచనల ఆధారంగా మాత్రమే తీసుకోవనున్నా రు. ఈ పరిణామాలు, బీఆర్ఎస్ పార్టీపై రాజకీయ ఒత్తిడి పెంచే అవకాశాన్ని చూపిస్తున్నాయి.

10 మంది ఎమ్మెల్యేల వ్యవహారం, రాష్ట్ర రాజకీయాల్లో వ్యూహాత్మక పరీక్షగా మారింది. రాజకీయ వ్యూహాలు ఈ పరిణామం కాంగ్రెస్ పార్టీకి వ్యూహాత్మకంగా ఒక అవకాశం మాత్రమే కాక, ఒక సవాలుగా కూడా మారింది. ప్రభుత్వంపై వ్యూహాత్మక ఒత్తిడి పెంచడం, రేవంత్ రెడ్డి ఆలోచన ప్రకారం....

ఉపఎన్నికల ద్వారా ప్రభుత్వ స్థిరత్వాన్ని పరీక్షించేందుకు ఉపయోగపడుతుంది. ప్రతి నిర్ణయం రాజకీయ పరిణామాలను ప్రభావితం చేయనుంది.

## తెలంగాణలో మరో నాలుగు రోజులపాటు వర్షాలు

హైదరాబాద్: పశ్చిమ మధ్య, దక్షిణ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతోందని, ఇది సోమవారం నాటికి తూర్పు మధ్య బంగాళాఖాతంలో తుఫానుగా మారే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీంతో రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. 26వ తేదీ నాటికి బంగ్లాదేశ్, పశ్చిమ బెంగాల్ తీరానికి తుఫాన్ చేరుకుంటుందని పేర్కొంది. బంగాళాఖాతంలోని మరిన్ని ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలు విస్తరిస్తున్నాయని వాతావరణ కేంద్రం వివరించింది.

సోమవారం రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మాల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

## డప్పు వాయిద్యం చాలా అరుదైన కళ

### ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా పదిమంది జిల్లా వాసులకు సన్మానం డప్పు వాయిద్యంలో ఏం ఫీల్ పరిశోధన పూర్తి చేసిన అనిల్ కుమార్..








సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా ప్రతినిధి :ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, సౌజన్యంతో అనిల్ ఆర్ట్ బీట్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో సూర్యభగవంతరావు డప్పు కళా విన్యాసం ఒక పరిశీలన పుస్తక ఆవిష్కరణ ఆగస్ట్ 23 నాడు అంతర్జాతీయ వేదిక రవీంద్ర భారతి లో ఘనంగా జరిగింది. డప్పు నేర్చుకునే విధానంపై వచ్చిన మొట్టమొదటి పుస్తకం. పుస్తక ఆవిష్కరణకు అతిథులుగా బలగం మూవీ డైరెక్టర్ వేణు, పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం పద్మజా రెడ్డి , సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య బట్టు రమేష్ , జానపద కళల శాఖ పూర్వ శాకాధిపతి ఆచార్య బిట్టు వెంకటేశ్వర్లు , ఆచార్య వెంకటరామయ్య , సంస్కార భారతి రాష్ట్ర సంఘటన మంత్రి జమాల్పూర్ నిరంజన్ పుస్తకాన్ని ఆవిష్కరించి పుస్తకం గురించి మాట్లాడుతూ....డప్పు వాయించే వ్యక్తిపై %వీ. ı్రాష్ట్రఅశ్రీ% పరిశోధన చేయడమే ఒక ఎత్తు అయితే డప్పు నేర్చుకునే విధానాన్ని వివరించడం మరో ఎత్తు అని ఇందులో రెండు పరిశోధనలు కలిసి ఉన్నాయన్నారు. ఇది చాలా గొప్ప విషయం అంటూ ఆచార్య బట్టు రమేష్ అన్నారు, డప్పు వాయించేటప్పుడు చూస్తే ఎంత కష్టమో అనుకునేదాన్ని నేర్పించేటప్పుడు చాలా సులభమైన రీతిలో నేర్పిస్తూ ఎలా నేర్చుకోవాలో అనే విధానాన్ని కూడా పుస్తకంలో వివరించాడు, నా తర్వాతి సినిమాలో లో డప్పు వాయిద్యానికి సంబంధించిన కొన్ని సన్నివేశాలు ఉన్నాయి అందుకు గాను నేను నా సినిమాలో హీరో అనిల్ కుమార్ తో డప్పు నేర్చుకుంటున్నాము అనీ బలగం మూవీ డైరెక్టర్ వేణు అన్నారు, పద్మ శ్రీ డాక్టర్ పద్మజా రెడ్డి మాట్లాడుతూ అనిల్ కుమార్ తో కలిసి నేను కూడా కాకతీయం అనే ప్రాజెక్ట్ చేస్తున్నాను దాంట్లో అనిల్ కుమార్ డప్పు జతులకు అనిల్ కుమార్ డప్పు జతులు కంపోజ్ చేస్తున్నాము అని అన్నారు అనిల్ కుమార్ %వీ. ı్రాష్ట్రఅశ్రీ% పరిశోధనకు సూపర్వైజర్ అయినటువంటి వెంకటరామయ్య మాట్లాడుతూ 120 మంది %వీ. ı్రాష్ట్రఅశ్రీ% ప్రవేశాలు పొందితే అందరికంటే ముందు అనిల్ పూర్తి చేశాడు అన్నారు.ఎంత కష్టమైనా పరిశోధన అయినా తాను అన్ని చోట్లకు తిరుగుతూ సకాలంలో పూర్తి చేసి పుస్తకం రూపంలో తీసుకొచ్చాడు అంటూ ఆయన కితాబిచ్చారు .అప్పటి కాలంలో డప్పు వాయిద్యం అంటేనే రవీంద్ర భారతి వంటి వేదికలు ఎక్కనివ్వలేదు అలాంటిది ఈరోజు మోత్కూరి అనిల్ కుమార్ డప్పు జతులతో శాస్త్రీయ నృత్యం మరియు మృదంగంతో జుగల్బందీ ప్రోగ్రాం చాలా కొత్తగా ప్రయోగాత్మకంగా చేశారని చాలా అద్భుతమైన ప్రదర్శన ఇచ్చారు అంటూ అందరూ అభినందించారు ఇలాంటి ప్రదర్శనలు ఇంకెన్నో చేయాలి అన్నారు. అది చాలా గొప్ప విషయం అంటూ మాట్లాడారు, జమాల్పూర్ నిరంజన్ మాట్లాడుతూ అనిల్ కుమార్ దేశంలోని వివిధ రాష్ట్రాలలో తిరుగుతూ ఆ రాష్ట్రాల యొక్క సాంప్రదాయాలను తెలుసుకుంటూ పరిశోధనలను త్వరగా పూర్తిచేసి పుస్తకం రూపంలో దాన్ని ముద్రించడం చాలా అభినందనీయం అన్నారు. ఈ పుస్తకం ఎంతో మందికి ఉపయోగపడుతుంది అని చరిత్రలో నిలిచిపోయేదిగా ఉంటుంది అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా వికారాబాద్ జిల్లాకు సంబంధించిన 10 మంది జానపద కళాకారులకు సన్మానం చేయడం జరిగింది. కార్యక్రమంలో రెండు వందల కంటే ఎక్కువ మంది పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ ఏర్పాటు చేసిన డప్పు, కూచిపూడి, మృదంగం జుగల్బందీ అందరిని ఆకర్షితులను చేసింది ఇలాంటి ప్రయోగాలు ఎన్నో చేయాలి అంటూ అందరూ ప్రశంసించారు. చివరగా పుస్తక రచయిత అనిల్ కుమార్ మాట్లాడుతూ డప్పు నేర్చుకునే విధానం అందరికీ అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ పుస్తకం రాయడం జరిగింది అన్నారు. ప్రస్తుతం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో డప్పు వాయిద్యంపై %్రాష్ట్ర.ణ% చేస్తున్నాను అని ఆ గ్రంథంలో ఇంకా వివరంగా అన్ని విషయాలను పొందుపరుస్తాను అంటూ పుస్తక ఆవిష్కరణకు అందరూ వచ్చి విజయవంతం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..

## నిజం తెలిసే లోగా అబద్ధం ప్రపంచాన్ని చుట్టి వస్తుంది : ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్

సత్యమేవ జయతే – మహబూబ్ నగర్మహబూబ్ నగర్ : నిజం తెలిసే లోగా అబద్ధం ప్రపంచాన్ని చుట్టి వస్తుందన్నారు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని హన్వాడ మండల కేంద్రంలో జరిగిన రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి, షాధిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఎప్పుడైనా నిజం నిలకడగానే తెలుస్తుందన్నారు. గత ప్రభుత్వ లో మంత్రిగా పనిచేసిన వ్యక్తి, ఒక ఆటో డ్రైవర్ కు ఫిట్స్ వస్తే ఆ వ్యక్తిని ఎరువులు కొనుగోలు కేంద్రం దగ్గరకు తీసుకొచ్చి, యూరియా కోసం వచ్చిన రైతు స్పృహ తప్పి పడిపోయాడు అని అందరినీ నమ్మించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు . ఈ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని కోరుకుంటుందన్నారు. అందుకే ఇచ్చిన మాట ప్రకారం అన్ని రకాల హామీలను ఒక్కోటిగా అమలు చేస్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు. ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణాలు కల్పించామని, అది జీర్ణించుకోక , మహిళలు ఆర్టీసీ బస్ లలో అల్లం వెల్లుల్లి పొట్టు తీస్తున్నారని, డ్యాన్స్ లు చేస్తున్నారని అవహేళన చేస్తూ కేటిఆర్ మహిళలను అవమానపరిచారని ఆయన ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి గారు పావలా వడ్డీ రుణాలు ఇస్తే గత బిఆర్ఎస్ ప్రభుత్వం దుర్మార్గపు ఆలోచనలు చేసి, పావలా వడ్డీ పథకాన్ని తీసివేసిందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి సారధ్యంలో రేషన్ షాపుల్లో పేదలకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, కొత్తగా రేషన్ కార్డులలో కొత్తగా 9600 మంది పేర్లను చేర్చడం జరిగిందన్నారు. వారందరికీ రేషన్ షాపు లో ప్రతి నెలా ఆరు కిలోల సన్న బియ్యం వస్తాయన్నారు.

రైతులంటే ప్రేమ ఉంది కాబట్టి ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణ మాఫీ చేశామని ఆయన గుర్తు చేశారు. హన్వడ మండలంలో లో ఓల్టేజ్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు సబ్ స్టేషన్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గొండ్యాలలో 132 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేసి శాశ్వతంగా లో ఓల్టేజ్ సమస్యలు పరిష్కారిస్తామని ఆయన చెప్పారు. తాగునీటి కోసం గత సంవత్సరం మండలంలో 49 బోర్లను వేయించడం జరిగిందన్నారు. ఇన్ని మంచి పనులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని ఆయన కోరారు. 9511 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులను, 41 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాధిముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రము లోని తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో 5 లక్షల రూపాయలతో నిర్మించిన ఇందిరమ్మ మాడల్ ఇల్లు ప్రారంభించారు. తదనంతరం హన్వాడ మండల కేంద్రంలోని బాలాజీ దేవాలయం దగ్గర ఎస్డీఎఫ్ నిధులు 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న షెడ్ నిర్మాణపు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి , బుద్దారం సుధాకర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్, డిసిసి కార్యదర్శి టంకర కృష్ణయ్య , హన్వాడ మండల కార్యనిర్వాహక అధ్యక్షులు చెన్నయ్య , నవనీత, వెంకటయ్య , మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటాద్రి , యదిరెడ్డి , ,లింగం నాయక్, సంజీవరెడ్డి, మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ , బొక్కి రాములు, ఇస్నతి సుధాకర్, కావలి శ్రీను, ఎంపిడిఓ యశోద , తహసీల్దార్ కిష్యానాయక్ , తదితరులు పాల్గొన్నారు.

## కరివేపాకు ద్వారా రాష్ట్రంలో ప్రతి సంవత్సరం రూ.100 కోట్ల వ్యాపారం జరుగుతోంది.

సత్యమేవ జయతే – హైదరాబాద్

హైదరాబాద్ : కర్రీకి రుచి రావాల్సింది అంటే కచ్చితంగా కరివేపాకు ఉండాల్సిందే. మనం మాత్రం దాన్ని ప్లేట్ నుంటి తొలగిస్తాం. ఆ కరివేపాకు సాగే ఇప్పుడు కోట్లలో వ్యాపారం జరుగుతోంది. ఎన్నో పోషక విలువలు కలిగిన దీన్ని 2 తెలుగు రాష్ట్రాల్లో సాగు చేస్తున్నారు. ఇక్కడి నుంచే ఇతర దేశాలకు ఎగుమతి అవుతుంది. వివరాలు ఏంటో తెలుసుకుందాం!

కరివేపాకు రూ.5 లేదా రూ.10 పెడితే ఏ సంతలో, మార్కెట్లోనైనా ఓ చిన్న కట్ట లభిస్తుంది. అంతమాత్రాన దాన్ని తేలిగ్గా తీసి పారేయొద్దు. ఎందుకంటే కరివేపాకు ద్వారా రాష్ట్రంలో ప్రతి సంవత్సరం రూ.100 కోట్ల వ్యాపారం జరుగుతోంది. గుంటూరు జిల్లా పెదవడ్లపూడి కరివేపాకు సాగుకు ఎంతో పేరు గాంచింది. అక్కడి రైతులు దీనిని వాణిజ్య పంటల కూడా సాగు ప్రారంభించారు. క్రమంగా ఇతర ప్రాంతాల్లోనూ భూములు లీజుకు తీసుకుని, సాగుచేయడం మొదలుపెట్టారు. అనంతపురం జిల్లా తాడిపత్రి, పెద్దపప్పూరుల్లో భారీ విస్తీర్ణంలో కరివేపాకు సాగవుతోంది. ప్రకాశం జిల్లా దర్శి, వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు తదితర ప్రాంతాలతో పాటు, పల్నాడు, బాపట్ల, కృష్ణా జిల్లాల్లోనూ, తెలంగాణలోని హైదరాబాద్ శివార్లలో కొన్ని ప్రాంతాల్లోనూ సాగు చేస్తున్నారు.

ఎకరానికి రూ.లక్ష : ఆంధ్రప్రదేశ్ ఉద్యానవన శాఖ లెక్కల ప్రకారం 3000 ఎకరాలకు పైగా పంట సాగులో ఉంది. రైతులు మాత్రం ఇంకా చాలా ఎక్కువ విస్తీర్ణంలో ఉందని



చెబుతున్నారు. నవంబరు నుంచి ఫిబ్రవరి వరకు కరివేపాకు సాగు మెట్రిక్ టన్నుకు గరిష్ఠంగా రూ.30,000 రూ.40,000 వరకు ధర లభిస్తుంది. మిగిలిన సమయాల్లో అయితే దీని ధర రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకు ఉంటుంది. పంట సాగుకు ఎకరానికి ఏడాదికి రూ.లక్ష ఖర్చు అవుతుంది. దాదాపు 20 మెట్రిక్ టన్నుల వరకు దిగుబడి వస్తుంది. రాష్ట్రంలోని అన్ని నగరాలు, పట్టణాలతో పాటుగా చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, కోయంబత్తూరు, ముంబైలకు కలిపి నిత్యం 50 నుంచి 60 లారీల ఆకు తరలిస్తారు. ఒక్కో లారీలో సగటున నాలుగున్నర టన్నుల లోడు తీసుకెళతారు. ఇది రవాణా చేసే సమయంలోనూ ప్రతి 50-60 కిలోమీటరుకు ఓసారి మొత్తం ఆకును నీటితో తడుపుతారు. లేకపోతే నల్లగా మారిపోయి, పనికిరాకుండా పోతుంది.

30 ఏళ్ల వరకు దిగుబడి: రాష్ట్రంలో సాగు చేసిన కరివేపాకు గతంలో ముంబై నుంచి ఫ్రాన్స్, జర్మనీ, దుబాయ్‌లకు ఎగుమతి అయ్యేది. ఇటీవల కాలంలో పురుగు మందుల వినియోగం పెరగడంతో ప్రస్తుతం దుబాయ్‌కు మాత్రమే ఎగుమతి అవుతోంది. ఈ పంట సాగు కోసం ఒకసారి విత్తనం వేస్తే 30 సంవత్సరాల వరకు దిగుబడి చేతికి వస్తూనే ఉంటుందని రైతులు చెబుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ కరివేపాకు సాగు ఆరంభించాలన్నా విత్తనాలను గుంటూరు జిల్లా పెదవడ్లపూడి నుంచే తీసుకెళుతారు.

సత్యమేవ జయతే

సోమవారం 25 ఆగస్టు 2025

# స్థానిక సంస్థల ఎన్నికలు.. ఆ నియోజకవర్గాలపై బీఆర్ఎస్ ఫోకస్

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : 10 ఏళ్ల పాటు అధికారాన్ని చేపట్టిన బీఆర్ఎస్ పార్టీ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్షానికి పరిమితమైంది. ఇక సార్వత్రిక ఎన్నికల్లో ఒక్క ఎంపీ సీటు సైతం ఆ పార్టీ గెలుచుకోలేక పోయింది. అయితే మరి కొద్ది రోజుల్లో స్థానిక సంస్థలు ఎన్నికలు జరగనున్నాయి. అందుకు నోటిఫికేషన్ విడుదల చేసేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుంది. ఆ ఎన్నికల్లో తన సత్తా చాటాలని బీఆర్ఎస్ అగ్రనాయకత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా కీలక నిర్ణయం తీసుకొంటుంది. అలాగే ప్రజల మధ్యకు వెళ్లి పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. ఆ క్రమంలో రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ నేతలు.. ఆ పార్టీకి రాజీనామా చేసి.. మరో పార్టీ గూటిలోకి చేరారు. అలాంటి నియోజకవర్గాలపై పార్టీ అగ్రనాయకత్వం ముఖ్యంగా దృష్టి కేంద్రీకరించింది. దీంతో ఆ యా నియోజకవర్గాలకు చెందిన పార్టీ కేడర్‌తో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం కానున్నారు. ఆదివారం.. అంటే ఆగస్టు 24వ తేదీన శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య కేడర్‌తో కేటీఆర్ సమావేశం కానున్నారు. ఈ రోజు ఉదయం 11.00 గంటలకు మియాపూర్‌లోని నరేన్




గార్డెన్స్‌లో నేతలు, కార్యకర్తలతో కేటీఆర్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నారు.

ఈ సమావేశంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి పార్టీ ఇన్‌ఛార్జ్‌ను కేటీఆర్ ప్రకటించనున్నారు. అయితే 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల అనంతరం అరికెపూడి గాంధీ.. బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న సంగతి తెలిసిందే. అలాగే వివిధ నియోకవర్గాల కేడర్‌తో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి.. ఇన్‌ఛార్జ్‌లను నియమించాలని ఇప్పటికే ఆ పార్టీ అధినేత కేసీఆర్ పార్టీ ముఖ్యనేతల సమావేశంలో ఆదేశించినట్లు ఓ చర్చ అయితే సాగుతోంది..

# హస్తిన వెళ్లి.. న్యాయ కోవిదుల సలహాలు తీసుకోండి

### అడ్వకేట్ జనరల్‌కు సూచించిన మంత్రుల కమిటీ

హైదరాబాద్‌: వెనుకబడిన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేంచుకు ఏ విధంగా ముందుకు వెళ్ళాలన్న అంశంపై మరింత లోతుగా అధ్యయనం చేసేందుకు హస్తినకు వెళ్ళి న్యాయకోవిదులను సంప్రదించాలని రాష్ట్ర మంత్రుల కమిటీ రాష్ట్ర ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డికి సూచించింది. బిసి రిజర్వేషన్లకు సంబంధించి మంత్రుల కమిటీ ఏర్పాటైన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆదివారం ప్రజాభవన్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సమావేశమై సుదీర్ఘంగా చర్చించారు.




అయితే అడ్వకేట్ జనరల్ ఢిల్లీకి వెళ్ళి నిష్ణాతులైన ప్రముఖ న్యాయకోవిదులను కలిసి చర్చించి వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటే బాగుంటుందని మంత్రులు భావించారు. దీంతో పొన్నం ప్రభాకర్ అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డికి ఫోన్ చేసి మంత్రుల కమిటీ నిర్ణయాన్ని తెలిపారు. దీంతో సుదర్శన్ రెడ్డి సోమవారం ఢిల్లీకి వెళ్ళనున్నారు. ఇదిలాఉండగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాజకీయ వ్యవహారాల కమిటీ శనివారం గాంధీ భవన్‌లో సమావేశమై సుదీర్ఘంగా చర్చించింది. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ ప్రభృతులు హాజరైన సంగతి తెలిసిందే. బిసి రిజర్వేషన్ల అంశంపై ఏ విధంగా ముందుకు వెళ్ళాలన్న అంశాన్ని చర్చించేందుకు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క నేతృత్వంలో మంత్రుల ఉప సంఘం ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకుంది.

ఈ ఉప సంఘం ఈ నెల 26వ తేదీలోగా నివేదిక సమర్పించాల్సి ఉండడంతో, ఆదివారం ప్రజా భవన్‌లో సమావేశమై ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి ఢిల్లీ నుంచి వచ్చిన తర్వాత కమిటీ మరోసారి సమావేశమై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందజేస్తుంది. ఈ నెల 29న జరగబోయే మంత్రివర్గ సమావేశాలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటారు. ఎన్నికలకు ముందు బిసిలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం శతవిధాల ప్రయత్నిస్తున్నది. బిసిలకు రిజర్వేషన్లు కల్పించినట్లయితే వారికి సామాజిక, ఆర్థిక రంగాలతో పాటు విద్యా, ఉద్యోగ రంగాల్లోనూ ఎదిగేందుకూ అవకాశం కల్పించినట్లు అవుతుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారు. స్థానిక సంస్థలకు వచ్చే నెల 30వ తేదీలోగా ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ఎన్నికల నిర్వహణకు ముందే బిసి రిజర్వేషన్లు సాధించాలన్న పట్టుదలతో ప్రభుత్వం ఉంది.

# ట్రంప్‌ను లైట్ తీసుకోవద్దు ..రష్యా చమురుపై తేల్చుకోండి

న్యూయార్క్: రష్యా చమురు కొనుగోళ్లపై ట్రంప్ అభ్యంతరాలు, హెచ్చరికలను భారతదేశం సీరియస్‌గా తీసుకోవల్సి ఉందని అధికార రిపబ్లికన్ నేత నిక్కీ హేలీ సూచించారు. సజావుగా సాగుతున్న భారత్, అమెరికా సంబంధాలు బెడిసికొడుతున్న క్రమంలో ఆమె సామాజిక మాధ్యమం ద్వారా స్పందించారు. నిక్కీకి భారత్ ఫ్రెండ్ అనే పేరుంది. రష్యా నుంచి భారత్ చమురు తీసుకోవడంపై ట్రంప్ నిరసన వ్యక్తం చేస్తున్నారు. దీని వల్ల తలెత్తిన పరిస్థితిని భారత ప్రభుత్వం వెంటనే చక్కదిద్దుకోవల్సి ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఎప్పుడో కాకుండా సాధ్యమైనంత త్వరగా ఈ విషయంలో భారత్ స్పందించాల్సి ఉంది. వైట్‌హౌస్ వర్గాలతో సంప్రదింపులకు దిగితే మంచిదని అభిప్రాయపడ్డారు. చిరకాల మిత్రబంధంతో ఉన్న ఇరుదేశాలు రష్యా చమురు విషయంలో దూరం కావడం బాధాకరం అవుతుందని, ట్రంప్ చెపుతున్న అంశాలపై భారత్ సరైన రీతిలో వివరణలు ఇచ్చుకోవాల్సిన అవసరం ఉందని.. ఇంతకు ముందు సౌత్ కరోలినా గవర్నర్‌గా ఉన్న హేలీ తెలిపారు. చిరకాల మిత్రబంధం ఉన్నందున ఇరుదేశాలు ఉన్నట్లుండి దూరం అయ్యే వీలులేదని, ఇంతకు ముందటి మిత్రత్వం ప్రాతిపదికన భారతదేశం ఇప్పుడు ఏర్పడుతున్న దూరాన్ని చెరిపేసుకోవల్సి ఉందని చెప్పారు. భారత్‌పై భారీ సుంకాలకు దిగే హక్కు తమ నేతకు ఉందని, ఇండియా నుంచి వచ్చే భారీ మొత్తాన్ని పుతిన్ ఉక్రెయిన్ యుద్ధానికి వాడుతున్నారనే ట్రంప్ వాదన సబబే అని నిక్కీ హేలీ స్పష్టం చేశారు. అయితే ఇదే సమయంలో ఇండియా భారత్‌కు నిజమైన విలువైన స్వేచ్ఛాయుత, ప్రజాస్వామిక మిత్రపక్ష దేశం, చైనా వంటిది కాదని ఆమె ట్రంప్ నిర్ణయాలపై కూడా విరుచుకుపడ్డారు. చైనాను ఎదుర్కోవడమే భారత్ అమెరికాల ఉమ్మడి అంశం కావల్సి ఉంటుంది. అంతేకానీ ఒకరిని ఒకరు చూసుకోలేని పరిస్థితి రాకూడదని ఆమె కోరారు. భారతీయ సంతతి, భారతీయ పూర్వపు మూలాలు ఉన్న నిక్కీహేలీ ఓసారి ఐరాసలో అమెరికా రాయబారిగా వ్యవహరించారు. ఇప్పుడు ట్రంప్ ఆమెను తమ అధికార యంత్రాంగంలో కేబినెట్ హోదా స్థానంతో గౌరవించారు. రెండు అతి పెద్ద ప్రజాస్వామిక భావసారూప్య దేశాల సంబంధాలు బలీయంగా ఉండాలన్నారు. అత్యధిక యువశక్తితో భారత్ చైనాను దాటేసిన జనాభాతో ఉన్న సాగుతోన్న ఆర్థిక శక్తి అని ఆమె తేల్చివిశ్లేషించారు.





# సోషల్ మీడియా రెండు వైపులా పదునైన కత్తి: బిజెపి చీఫ్

సోషల్ మీడియా రెండు వైపులా పదునైన కత్తి వంటిది కాబట్టి జాగ్రత్తగా ఉండాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పార్టీ నాయకులను, శ్రేణులను అప్రమత్తం చేశారు. నగర శివారులోని బైరామల్‌గుడా వద్ద ఓ ఫంక్షన్ హాలులో ఆదివారం ఐటి, సోషల్ మీడియా వర్క్ షాప్‌ను బిజెపి ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఎన్. రాంచందర్ రావు ప్రసంగిస్తూ సోషల్ మీడియా రెండు వైపులా కత్తి వంటిదని అన్నారు. దానిని ఎవరైతే సానుకూలంగా వాడితే వారికి అది శక్తివంతమైన ఆయుధంగా ఉంటుందని తెలిపారు. లేనిపక్షంలో నష్టం కలిగిస్తుందన్నారు. ఎవరైనా తమ పార్టీపై వ్యతిరేక వార్తలు సృష్టించడం, కార్యకర్తల్లో విభేదాలు సృష్టించే ప్రయత్నం చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. పార్టీ చర్యలు తీసుకుంటుందని ఆయన హెచ్చరించారు. ఇటీవల కొందరు యూట్యూబ్ వీడియోలలో తప్పుదారి పట్టించే విధంగా థంబ్ నైల్స్, మిస్ ఇన్ఫర్మేషన్ వార్తలను పంపిస్తున్నారని, వాటిని పార్టీ కార్యకర్తలు విశ్వసించకూడదని ఆయన సూచించారు.

సోషల్ మీడియా వారియర్లు పార్టీ కార్యక్రమాలను, పార్టీ సిద్ధాంతాలను, ప్రధాని నరేంద్ర మోడి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతి గురించి ప్రజల్లోకి తీసుకెళ్ళడం పార్టీ సోషల్ మీడియా వారియర్స్ ప్రధాన కర్తవ్యంగా పెట్టుకోవాలని ఆయన సూచించారు. అప్పుడే మన సందేశం ప్రతి ఇంటికీ చేరుతుందని, మన బలం పెరుగుతుందని రాంచందర్ రావు అన్నారు. పార్టీ జాతీయ అధికార ప్రతినిధి ప్రేమ్ శుకా ప్రసంగిస్తూ ఒబిసి రిజర్వేషన్ల పేరుతో బిజెపిని బద్నాం చేయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. ఒబిసి వర్గానికి చెందిన నరేంద్ర మోడి ప్రధాని కావడాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా వారియర్స్ ప్రజల్లోకి తీసుకెళ్ళాలని అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికల్లో తెలంగాణకు చెందిన బిసి నాయకుడు డాక్టర్ కె. లక్ష్మణ్‌ను రిటర్నింగ్ అధికారిగా నియమించడం బిసిల పట్ల బిజెపి ఇచ్చిన గౌరవానికి నిదర్శనం కాదా? అని ఆయన ప్రశ్నించారు. దేశం వేగంగా అభివృద్ధి దిశగా పయనిస్తుంటే తెలంగాణ మాత్రం అప్పులు, నిధుల ఎగవేతలతో ఆర్థికంగా దివాళా తీసిందని ఆయన దుయ్యబట్టారు. స్థానిక సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలు, కేంద్ర పథకాలు, అభివృద్ధి పనులపై పూర్తి అవగాహనతో ఉండాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. పత్రికలు న్యూస్ ఛానళ్ళు, సోషల్ మీడియాను కార్యకర్తలు నిశితంగా గమనిస్తుండాలని ప్రేమ్ శుక్లా సూచించారు. ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ ప్రసంగిస్తూ తెలంగాణలో బిజెపి బలపడడాన్ని దేశ ప్రజలు ఆసక్తిగా గమనిస్తున్నారని తెలిపారు. అధికార కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా బిజెపి నిలబడిందన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని ఆయన చెప్పారు. తెలంగాణలోనూ డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన తెలిపారు.



# అద్భుతాలు సృష్టిస్తారు : ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు

సత్యమేవ జయతే - మహబూబ్ నగర్‌మహబూబ్ నగర్ : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు చేయూత ఇస్తే అద్భుతాలు సృష్టిస్తారని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు అన్నారు. మహబూబ్ నగర్ ఫస్ట్, వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని 28 ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసి, పైలెట్ ప్రాజెక్ట్ గా శతశాతం అనే వినూత్న కార్యక్రమానికి ఎమ్మెల్యే గారు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా రెండు రోజుల పాటు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యార్థులకు శిక్షణ తరగతులను (ప్రేరణ తరగతులు) నిర్వహిస్తున్నారు. మెరిట్ ఆధారంగా ఎంపిక చేసిన 263 మంది పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అనుభవజ్ఞులైన అధ్యాపకుల చేత ప్రేరణ తరగతులను నిర్వహిస్తున్నారు. ఇట్టి ప్రేరణ తరగతులను గౌరవ ఎమ్మెల్యే గారు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మొదటి రోజు శిక్షణ లో నేర్చుకున్న విషయాలను విద్యార్థులను అడిగి ఎమ్మెల్యే గారు తెలుసుకున్నారు. విద్యార్థులు మొదటి రోజు శిక్షణ లో నేర్చుకున్న అంశాలను ఎమ్మెల్యే గారి ముందు ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టును చూసి ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ మన ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు మట్టిలో దాగిన మాణిక్యాలు అని అన్నారు. ఇక్కడ రెండు రోజుల పాటు సిలబస్ బోధించడమే కాకుండా, పెద్దలను గౌరవించడం , విద్యార్థులలో ఆత్మ విశ్వాసం పెంచడంతో పాటు పదవతరగతి లో 100% ఫలితాలు సాధించడమే శతశాతం కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ నియోజకవర్గం లో 28 ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసి, వాలంటీర్స్ ను నియమించామన్నారు. ఆ వాలంటీర్స్ విద్యార్థులకు మెంటర్స్ గా వ్యవహరిస్తారని ఆయన చెప్పారు.

మెంటర్స్ గా వ్యవహరించే వాలంటీర్స్ విద్యార్థులను మానసికంగా, ధృడంగా ఎదిగేందుకు కృషి చేస్తారన్నారు. ప్రతిరోజూ విద్యార్థుల అటెండెన్స్ తో పాటు వారు ఇతరులతో ఉండే విధానాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించి సరిదిద్దే ప్రయత్నం చేస్తారు. విద్యార్థుల పరీక్షలలో వచ్చిన మార్కుల ను పరిశీలించి , వెనుకబడిన సబ్జెక్టు లలో మంచి ఫలితాలు సాధించేవిధంగా విద్యార్థులకు సూచనలు సలహాలు ఇచ్చి ప్రోత్సహించడం జరుగుతుంది అని చెప్పారు. శతశాతం కార్యక్రమం నిర్వహించడం వల్ల రాబోయే 4 ,5 సంవత్సరాల కాలంలో అద్భుతమైన ఫలితాలు వస్తాయని ఆయన చెప్పారు. పేద జిల్లా, వెనుకబడిన జిల్లాగా, వలసల జిల్లాగా ఉన్న మహబూబ్ నగర్ పేరు చెరిపి వేసి, వేల మంది యువతకు విద్యా ఉపాధి రంగాల్లో ప్రథమ స్థానంలో నిలపాలనే ఉద్దేశం తో తాను పనిచేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఎక్కడ చూసినా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అంటే రాజకీయ నాయకుల తో ఉంటాయని కానీ మన మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఈరోజు పాఠశాల విద్యార్థులతో నిండుకొని వారి కిలకిల రాగాలతో మనసు తన్మయత్వం చెందుతుంది అని ఆయన చెప్పారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎన్ టి ఆర్ టి వర్క్ షాప్ లా ఉందన్నారు వందేమాతరం ఫౌండేషన్ సభ్యులు రవీందర్. ఎమ్మెల్యే గారు గత 18 నెలలుగా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారు. అందులో భాగంగా పయనీర్ కార్యక్రమం ద్వారా ఎప్సెట్, నీట్ ఎంట్రెన్స్ టెస్ట్ కోసం ఉచిత శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగిందని అన్నారు. వీరి కృషి తో మహబూబ్ నగర్ నగరానికి మూడు కొత్త ఇంజనీరింగ్ కళాశాలలు వచ్చాయని అందులో ఐఐఐటి కళాశాల అని ఆయన చెప్పారు. ఎమ్మెల్యే గారు చేపట్టిన ఈ శతశాతం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఎమ్ఓ దుంకుడు శ్రీనివాస్, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, అనిల్, రాజ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఒబిసి సైద్ధాంతిక కమిటీలో కంచ ఐలయ్యకు స్థానం



హైదరాబాద్‌: కాంగ్రెస్ పార్టీ ఒబిసి సైద్ధాంతిక కమిటీలో తెలంగాణకు చెందిన ప్రొఫెసర్ కంచ ఐలయ్యకు స్థానం లభించింది. ఒబిసి రిజర్వేషన్ల పెంపు, బిసి నినాదం, కుల గణన లక్ష్యంతో కాంగ్రెస్ ముందుకెళుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఒబిసి విభాగం చైర్మన్ డాక్టర్ అనిల్ జైహింద్ ఆదివారం 23 మందితో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ జాతీయ కన్వీనర్‌గా ప్రొఫెసర్ సుధాంశు కుమార్‌ను నియమించారు. ఈ కమిటీలో తెలంగాణకు చెందిన ప్రొఫెసర్ కంచ ఐలయ్యను నియమించారు. కమిటీలో దేశంలోని 23 మంది మేధావులను నియమించినట్లు చైర్మన్ డాక్టర్ అనిల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒబిసిల రిజర్వేషన్లు, హక్కులు బిసి రిజర్వేషన్ల పెంపు, కులగణన లక్ష్యంగా ముందుకు వెళుతున్న కాంగ్రెస్ పార్టీ ఒబిసి మేధావులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయడంతో మరో అడుగు ముందుకేసినట్లు అయ్యిందని పార్టీ నేతలు సంతోషిస్తున్నారు.

నేను కాంగ్రెస్ సభ్యున్ని కాదు..

తాను కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా వస్తున్న వార్తల్లో ఏ మాత్రం వాస్తవం లేదని ప్రొఫెసర్ కంచ ఐలయ్య షెపర్డ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ జాతీయ ఒబిసి సైద్ధాంతిక కమిటీ సభ్యుడిగా నియమితులైన సందర్భంగా ఆయన మన తెలంగాణ ప్రత్యేక ప్రతినిధితో మాట్లాడారు. దేశంలో మెజారిటీ జనాభా కలిగిన ఒబిసిల తరపున ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటం తనను ఆకట్టుకున్నదని, ఈ పోరాటం ఒబిసిలకు రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాల్లో వారికి సముచితమైన వాటా దక్కుతుందన్న నమ్మకంతో రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి మద్దతునిస్తున్నట్లుగా ఆయన తెలిపారు.

# కీలక బిల్లుల జెపిసికి ఆప్ దూరం




న్యూఢిల్లీ: ప్రధాని, సిఎంలు, మంత్రులపై వేటు సంబంధిత బిల్లుల జెపిసికి ప్రతిపక్షాలు షాక్ ఇచ్చాయి. తమ పార్టీ కూడా జెపిసిలో చేరడంలేదని, తమ ఎంపిలను కమిటీకి పంపించడం లేదని ఆమ్ ఆద్మీపార్టీ ఆదివారం తెలిపింది. బిల్లుల పరిశీలనకు జెపిసి ఏర్పాటు అయింది. అయితే ఇదంతా కంటితుడుపు చర్య, మోడీ ప్రహసనం అని పేర్కొంటూ ఇప్పటికే టిఎంసి, సమాజ్‌వాది పార్టీలు నిర్ణయం తీసుకున్నాయి. ఏదో విధంగా ప్రతిపక్ష ప్రభుత్వాలను కూల్చివేయడమే కేంద్రంలోని బిజెపి తంతు అయిందని ఆప్ తరఫున ఎంపి సంజయ్ సింగ్ విమర్శించారు. మోడీ ప్రభుత్వం అధికార బలంతో చట్టాలకు సిద్ధం అయింది. ప్రతిపక్ష నేతలను జైలుకు పంపించడం, ప్రభుత్వాలను పడగొట్టడం, ప్రజాస్వామ్యానికి ముగింపు పలకడం బిజెపికి తంతు అయిందని సింగ్ స్పందించారు. బిజెపికి, అవినీతికి ఉన్న బంధం లైలా-మజ్నూ, రోమియో-జూలియట్ లాగా సాగుతూ వస్తోందని విమర్శించారు.

## ఎడిటోరియల్

# పాత్రికేయులు దేశద్రోహులా!

ఎలాంటి విమర్శలు, వ్యాఖ్యలను సహించలేని కక్షపూరిత రాజకీయ నాయకుల పాలనలోని రాష్ట్రాల్లో పత్రికలపైన, జర్నలిస్టులపైన ప్రతీకార చర్యలు నిరాఘాటంగా సాగుతున్నాయి. పాలకవర్గాల లోపాలను, అవకతవకలను ఎత్తిచూపిస్తూ పాత్రికేయులు ప్రచురించిన సమీక్షల ఆధారాలపై సరైన దర్యాప్తు, పరిశీలన చేయకుండా పనికిమాలిన కేసులు బనాయించడం ఆయా రాష్ట్రాల్లోని పోలీస్ యంత్రాంగం దినచర్యగా మారింది. ఇదే తరహాలో అసోం లోని 'ది వైర్' మీడియా సంస్థకు చెందిన సీనియర్ జర్నలిస్టులు సిద్ధార్థ వరదరాజన్, కరణ్ థాపర్‌పై దేశద్రోహం కేసు నమోదు కావడం దేశంలోని పత్రికా రంగంలో చర్చనీయాంశమైంది. భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 152 కింద క్రైమ్ బ్రాంచ్ పోలీసులు ఆ జర్నలిస్టులపై దేశద్రోహం కేసు నమోదు చేశారు. ఆగస్టు 12న ఈ సమన్లు జారీ అయ్యాయి.ఋఇది పోలీసుల ప్రతీకార చర్యగా విమర్శలు వస్తున్నాయి. కొత్త దేశద్రోహ చట్టం (సెక్షన్ 152) రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేస్తూ 'ది వైర్' మీడియా సంస్థ సుప్రీం కోర్టుకు పిటిషన్ దాఖలు చేసింది. అసోం పోలీసులు బలవంతంగా ఎలాంటి నిర్బంధ చర్యలు జర్నలిస్టులపై తీసుకోకుండా రక్షణ కల్పించాలని కోరింది. దీనిపై సుప్రీం కోర్టు ఆగస్టు 12న నోటీస్ జారీ చేసింది. అదే రోజున అసోం క్రైమ్ బ్రాంచి సమన్లు జారీ కావడం గమనార్హం. మోరిగావ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుతో సంబంధ లేకుండా ఆపరేషన్ సిందూర్ గురించి 'ది వైర్'లో వెలువడిన కథనంపై ఈ సమన్లు జారీ అయ్యాయి. దీన్ని బట్టి సుప్రీం నోటీసును కూడా పట్టించుకోకుండా పోలీసులు సమన్లు జారీ చేయడంలో ఎంత నిర్లక్షంగా వ్యవహరించారో స్పష్టమవుతోంది. ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తేదీ ఆ సమన్లలో లేదు సరికదా ఎటువంటి నేరానికి పాల్పడ్డారో, ఏ కారణంతో సమన్లు ఇస్తున్నారో ఎలాంటి వివరాలు లేకపోవడాన్ని 'ది వైర్' ఎత్తి చూపించింది. ఎఫ్ఐఆర్‌లను రహస్యంగా ఉంచడం పోలీసుల బెదిరింపులకు సాక్షంగా 'ది వైర్' ఆరోపించింది. భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 152 బ్రిటిష్ వలసవాద పాలన నాటి భయపెట్టే దేశద్రోహ చట్టం వంటిదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ సెక్షన్ కింద నమోదైన కేసుల విచారణ 2022 లో కోర్టు ఎటూతేల్చకుండా ఆపేసింది. ఇది వరకటి దేశద్రోహ చట్టం కన్నా ఇప్పుడు సెక్షన్ 152 చట్టం అత్యంత ప్రమాదకరమైన నిబంధనలతో మరింత భయంకరంగా తయారైంది. అధిక ప్రమాణాలను నిర్దేశించడాన్ని తక్కువ చేస్తుంది. సెక్షన్ 124 ఎ ప్రకారం అసంతృప్తిని ప్రేరేపించారనడానికి స్పష్టమైన ఉద్దేశాన్ని నిరూపించాలన్న నిబంధన ఉన్నప్పటికీ దానికి భిన్నంగా సెక్షన్ 152 ప్రకారం హాని కలిగించే ఉద్దేశం లేనప్పటికీ 'తెలిసింది' వంటి పదాలు ప్రాసిక్యూషన్‌కు వీలు కల్పిస్తాయి. 'సార్వభౌమాధికారం, ఐక్యత, సమగ్రత' ఈ పదాల చుట్టూ ఉన్న అస్పష్టమైన భాష చట్టపరమైన దర్యాప్తు సంస్థలకు ప్రమాదకరమైన అక్షాంశాన్ని అందిస్తుంది. ప్రభుత్వ పాలనా విధానపరమైన విమర్శలు వంటి చట్టబద్ధమైన చర్యలు కూడా ఐక్యతకు హాని కలిగించేవిగా భావించవచ్చు. స్పష్టమైన నిర్వచనాలు లేదా రక్షణలు లేకుండా కేవలం ఉత్తినే అభిప్రాయాలను వ్యక్తం చేసిన వ్యక్తులను కూడా సెక్షన్ 152తో టార్గెట్ చేయవచ్చు. దీనిని సాకుగా తీసుకుని పాలకవర్గాలు బెదిరించవచ్చు.

ఈ 152 సెక్షన్ దేశసమగ్రతకు భంగం కలిగిస్తున్నారన్న అనుమానంతో ఎవరినైనా ప్రాసిక్యూట్ చేసి జీవిత ఖైదు లేదా ఏడేళ్ల జైలు శిక్ష విధించే ప్రమాదం ఉంటుంది. దీనికి బెయిల్ కూడా మంజూరు కాదు. ప్రభుత్వ విధానాలను విమర్శించే జర్నలిస్టులపై ఈచట్టం నేరం మోపుతుంది. పత్రికా స్వాతంత్ర్యాన్ని అణగ దొక్కుతుంది. పోలీస్‌ల బలవంతపు నిర్బంధాల నుంచి జర్నలిస్టులను రక్షించేటప్పుడు 'ది వైర్' కేసులో కోర్టు జోక్యం చేసుకుని సెక్షన్ 152 రాజ్యాంగ చెల్లుబాటును సమగ్రంగా పరిశీలించవలసిన అవసరం ఉంది. దీని దుర్వినియోగాన్ని కూడా గమనించక తప్పదు. పటిష్టమైన న్యాయ పర్యవేక్షణ లేకుండా, స్పష్టమైన ఆదేశాలు లేకుండా అసోం పోలీసుల ధిక్కార ధోరణిని చూస్తుంటే సెక్షన్ 152ని ఆయుధంగా చేసుకుని అసమ్మతి వర్గాలపై ప్రయోగించే విపరీత విధానం కొనసాగుతుందని తెలుస్తోంది.

ప్రజాస్వామ్య సమాజంలో ఇదివరకు లేదా ఇప్పుడు రాజ్యాంగ విరుద్ధమైన దేశద్రోహ చట్టాలకు చోటు లేదు. అలాంటి రాజ్యాంగ విరుద్ధమైన చట్టాల ప్రమాదాన్ని గుర్తించవలసిన బాధ్యత కోర్టుపై ఉంది. మనదేశం ప్రజాస్వామ్యమే అయినప్పటికీ రానురాను పాలకుల్లో నియంతృత్వ పోకడలు పెచ్చుమీరుతున్నాయి. పత్రికా స్వేచ్ఛకు అనేక ప్రతిబంధకాలు ఎదురవుతున్నాయి. పత్రికా స్వేచ్ఛ అంటే భావప్రకటన స్వాతంత్ర్యం.దేశంలో జరుగుతున్న పరిణామాలపై నిర్భయంగా అభిప్రాయాన్ని ప్రకటించే స్వేచ్ఛ. అలా ఎవరైనా పాత్రికేయులు తమ విధులను నిర్వర్తిస్తే వారికి రక్షణ కరవై ప్రాణాలతో చెలగాటమాడే దుస్థితి ఎదురైతే పత్రికా స్వేచ్ఛ అన్నది శూన్యమైనట్టే.

ప్రజాస్వామ్య భవనానికి ఉన్న నాలుగు స్తంభాల్లో పాత్రికేయం కూడా ఒకటి. అవినీతిని, అక్రమాలను బయటపెట్టే పరిశోధనాత్మక కథనాలకు, ప్రమాదం పొంచి ఉంటోంది. ఉత్తరప్రదేశ్‌లోని దైనిక్ జాగరణ్ దినపత్రిక విలేఖరి రాఘవేంద్ర వాజ్‌పాయ్‌ని పట్టపగలే కొందరు దుండగులు అత్యంత పాశవికంగా హత్య చేయడం సంచలనం కలిగించిన సంగతి తెలిసిందే. చైనా నుంచి నిధులు అందుతున్నాయన్న కారణంపై 2023లో ఆన్‌లైన్ న్యూస్ పోర్టల్ న్యూస్‌క్లిక్ కార్యాలయాలపై కేంద్ర ప్రభుత్వమే దాడులు జరిపించడం మరిచిపోలేని విషాద ఘట్టం. మణిపూర్‌లో జర్నలిస్టుల కలాలు, గళాలపై ఉక్కు పాదం మోపుతున్నారు. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచీలో మనదేశం 11 ర్యాంకులు కోల్పోయి, 150 నుంచి 161 స్థాయికి పడిపోయిన వాస్తవాన్ని మనం తెలుసుకోక తప్పదు.

# బాలలపై సోషల్ మీడియా నియంత్రణ



నేటి ఆధునిక యుగంలో సామాజిక మాధ్యమాల వినియోగం విపరీతంగా పెరుగుతుంది. వాట్సప్, ఫేస్‌బుక్, ఎక్స్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ వంటి ఆన్‌లైన్ వేదికలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. సామాజిక, విద్య, ఆర్థిక, రాజకీయ సంబంధిత విషయాల తెలుసుకోవడానికి ఎంతగానో దోహదపడుతున్నాయి. మారుమూల ప్రాంతాల అణచివేయబడిన వర్గాల గొంతును వినిపిస్తున్నాయి. సామాజిక చైతన్యానికి ఊపిరిలూదుతున్నాయి. కానీ రోజురోజుకు జనాలు వాటికి బానిసవ్వడం ఆందోళన కలిగిస్తున్నది. ఒకప్పుడు పెద్దలకే పరిమితమైన ఈ ఆన్‌లైన్ వేదికలు ఇప్పుడు పిల్లల్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఆటపాటలతో సాగే బాల్యం మొబైల్ స్క్రీన్‌లో ఇరుక్కుపోయింది. వీటినుంచి పిల్లల్ని కట్టడి చేయడం తల్లిదండ్రులకు తలనొప్పిగా మారింది. ఈ నేపథ్యంలో గత ఏడాది ఆస్ట్రేలియా ప్రభుత్వం తమ దేశంలో 16 ఏళ్లలోపు పిల్లలు సామాజిక మాధ్యమాలు వినియోగించడంపై నిషేధం విధించింది. ఇప్పుడు ఫ్రాన్స్ కూడా అదే బాటలో నడిచే ప్రయత్నం చేస్తుంది. ఇటీవల తూర్పు ఫ్రాన్స్‌లోని నోజెంట్ పట్టణంలోని ఓ పాఠశాలలో విద్యార్థి దాడి ఘటన తర్వాత 15 ఏళ్ల లోపు వారికి సోషల్ మీడియాను నిషేధించే యోచనలో (%జూశ్రీఖఅ ఝఅ%) ప్రభుత్వం ఉందని ఫ్రాన్స్ ప్రధాని పేర్కొన్నారు. ఈ విషయంలో ఇయు నిర్ణయం కోసం వేచి చూస్తున్నామని లేదా తామే అమలు చేస్తామన్న ప్రకటించాడు. ఇలాంటి కఠిన నిర్ణయం తీసుకున్న రెండో దేశంగా ఫ్రాన్స్ నిలిచే అవకాశం ఉంది. సామాజిక మాధ్యమాల కంటెంట్ పిల్లల మనస్తత్వంపై తీవ్రప్రభావం చూపుతుంది. దుష్ప్రవర్తనకు కారణం అవుతున్నాయి. వీటిని నియంత్రించకపోతే భవిష్యత్తు భావి పౌర సమాజం అంధకారమయ్యే ప్రమాదం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి పలు దేశాలు సామాజిక మాధ్యమాలనుంచి పిల్లలను దూరంగా చేయాలని ఆలోచిస్తున్నాయి. మరోవైపు తల్లిదండ్రులనుంచి కూడా ప్రభుత్వాలపై ఒత్తిడి పెరుగుతుంది.ఐపిల్లలు ఎదుగుతున్న దశలో సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమ్స్‌లకు బానిసవడం వలన వారిలో విపరీత ప్రవర్తన, దూకుడు స్వభావం పెరుగుతుంది. విలువలు పతనమవుతున్నాయి. సామాజిక మాధ్యమాల కంటెంట్ పిల్లలను కొన్నిసార్లు తప్పుదారి పట్టిస్తున్నాయి.సామాజిక మాధ్యమాలు తరచూ వీక్షించడం వలన పిలల్లో ఓపిక, సహనం, ఆలోచనశక్తి నశిస్తుంది. విద్య విషయాలలో వెనకబడుతున్నారు. పిల్లలు పెద్దలపట్ల గౌరవం మర్యాద లేకుండా ప్రవర్తిస్తున్నారు. ప్రపంచంలో అత్యధిక జనాభా గల భారతదేశంలో బాలల జనాభా కూడా అధికం. పిల్లలు సామాజిక మాధ్యమాల బారినపడకుండా చూడడం చాలా అవసరం. ప్రభుత్వ పరంగా చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవాలి. 2023లో కర్ణాటక హైకోర్టు పాఠశాల పిల్లలు సామాజిక మాధ్యమాలకు అధికంగా వ్యసనం కావడం, దాని ప్రతికూల ప్రభావాల గురించి ఆందోళనల వ్యక్తం చేసింది. ఈ మేరకు కోర్టు వీటిని వినియోగించడానికి 21 సంవత్సరాల వయోపరిమితిని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది.

సామాజిక మాధ్యమాల్లో రోజురోజుకు అభ్యంతరకర వ్యాఖ్యలు పెరిగిపోతున్న నేపథ్యంలో వాటి కట్టడికి మార్గదర్శకాలు రూపొందించండనీ అటార్నీ జనరల్‌కు సుప్రీం కోర్టు ఆదేశించింది. పిల్లల్లో నేరప్రవృత్తి, వింతప్రవర్తన పెరుగుతున్న నేపథ్యంలో పిల్లలను డిజిటల్ డిటాచ్ చేయడం అనేది ముఖ్యమైన అంశం. వారు సెల్ ఫోన్లు వినియోగిస్తున్నప్పుడు ఏం చూస్తున్నారో తల్లిదండ్రులు గమనించాలి. వారిలో విపరీత పోకడలను సరిదిద్దాలి. ఇంట్లో కుటుంబ సభ్యులు వారానికి ఒకసారి ఫోన్ హాలిడే పెట్టుకోవాలి.

ఇటీవల చత్తీస్‌గఢ్‌లోని రాజ్నంద్ గావ్ జిల్లా గహీరాబేడీ గ్రామ పంచాయతీలో ఓ వినూత్న తీర్మానంచేశారు. గ్రామంలోని పిల్లలు ఫోన్ గేములు ఆడితే తల్లిదండ్రులకు రూ. 3,000 జరిమానా విధిస్తామని ఆంక్షపెట్టారు. ఈ సమాచారం ఇచ్చినవారికి బహుమతిగా రూ. 1,000 అందజేస్తామని కూడా ప్రకటించారు. దీంతో ఆ గ్రామంలో చాలావరకు మార్పు కనిపించింది. ఇలాంటి కట్టడి ప్రతి గ్రామంలో రావాలి.

చరవాణి వ్యసనం నుంచి పిల్లలు దూరం చేయాలంటే వారిని ప్రకృతితో మమేకం చేయాలి. కుటుంబ బంధుత్వాలు, విలువల గురించి బోధించాలి. పిల్లలతో కలిసి ఆడుకోనివ్వాలి. భారత్‌లో భావప్రకటన స్వేచ్ఛ పేరుతో సోషల్ మీడియాపై నియంత్రణ లేదు. కానీ స్వేచ్ఛ పేరుతో మితిమీరడం తగదు. పిల్లలు, యువత బాధ్యతయుత వినియోగంతో ముందుకెళ్లాలి. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుతెరిగి నడుచుకోవాలి.

# యూరప్‌తోనే అసలు సమస్య



ఉక్రెయిన్ యుద్ధంలో యథాతథంగానే అనేక విషయాలు ఇమిడి ఉన్నాయి. ఆ సమస్యను పరిష్కరించటం తేలిక కాదు. అటువంటి స్థితిలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గత వారం రోజులలో రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ తో చర్చలద్వారా సమస్యను నెమ్మదిగా ఒక కొలిక్కి తెచ్చేందుకు ప్రయత్నించారు. కాని, మౌలికంగా ఆ యుద్ధం ప్రారంభానికీ, మూడేళ్లుగా కొనసాగుదలకూ కారణమైన యూరోపియన్ రాజ్యాలు, ఆ ప్రయత్నాలను భంగపరిచేందుకూ ఇప్పటికీ ప్రయత్నిస్తుండటం గమనించదగ్గది. ట్రంప్ ఈ నెల 15న రష్యా అధ్యక్షుడితో అలాస్కాలో, 18న ఉక్రెయిన్ అధ్యక్షుడితో వైట్‌హౌస్‌లో జరిపిన చర్చలద్వారా, శాంతి సాధనకు స్థూలంగా ఒక మార్గం ఏర్పడింది.

అందులో ప్రధానంగా మూడు అంశాలున్నాయి. ఒకటి, రష్యా ఆక్రమించిన భూభాగాలను ఉక్రెయిన్ వదలుకోవటం. రెండు, నాటో సైనిక కూటమిలో (%ఎఅశ్రీఙ్ఖుతీఎ ఖశ్రీశ్రీఋఅఎవ%) చేరకపోవటం. మూడు, ఉక్రెయిన్ రక్షణకు అమెరికా, యూరప్‌లు కలిసి హామీగా నిలవటం. ఇవి మూడూ అమలుకు తేలికైనవి కాదు. అందులోని చిక్కులేమిటో మునుముందు వివరాలలోకి వెళ్లి ఉభయ పక్షాల మధ్య చర్చలు జరిగిన కొద్దీ తెలియవస్తుంది. విషయాలు తేలి అంతిమ ఒప్పందం కుదిరేందుకు ఎంతకాలం తీసుకునేదీ చెప్పలేము. కాని, విషయం దానికదే ఎంతో కిష్టమైనదిగా కనిపిస్తుండగా, అందులో సమస్యలు సృష్టించేందుకు యూరోపియన్ దేశాలు, వైట్‌హౌస్ చర్చలు 18న జరిగిన మరునాటి నుంచే ప్రయత్నాలు ఆరంభించాయన్నది ఇక్కడ గమనించవలసిన విషయం.అదెట్లానో ముందు చెప్పుకుని తక్కిన చర్చలోకి తర్వాత వెళదాము. ఒప్పందం తర్వాత ఉక్రెయిన్‌కు రక్షణ కల్పించే బాధ్యతను అమెరికా, యూరప్ కలిసి తీసుకోవాలన్నది అవగాహన. ఉక్రెయిన్ నాటోలో చేరకూడదన్నంత వరకే తమ షరతు తప్ప, ఇతరత్రా అటువంటి రక్షణలకు అభ్యంతరం లేదన్నది అలాస్కాలో ట్రంప్‌కు పుతిన్ చెప్పిన మాట. అదే సమయంలో ఆయన ఒక సంగతి స్పష్టం చేసారు. నాటో ఎటువంటి రక్షణలైనా కల్పించవచ్చు గాని, పదాతి సేనలను ఉక్రెయిన్‌కు పంపటాన్ని మాత్రం సమ్మతించబోమన్నారు. ఎందుకంటే ఒకసారి ఆ సేనలు కేవలం రక్షణ పేరిట వెళ్లినా, ఆ మాటకు నిర్వచనాలు అనేకం ఉంటాయి. ఎవరికి అనుకూలమైనవి వారు చెప్పుకోవచ్చు. అటువంటపుడు ఏదో ఒక దశలో, ఏదో ఒక రూపంలో, ఉభయ సేనలు ఎదురుపడవచ్చు. దాని పర్యవసానం రష్యా నాటోదళాల మధ్య యుద్ధంగా మారుతుంది.అటువంటి పరిస్థితిని నివారించేందుకు ముందు చూపుతోనే పుతిన్ ఆ షరతును విధించారు. అది గ్రహించినందువల్లనే అమెరికా అధ్యక్షుడు తమ పదాతి సేనలను పంపే ప్రసక్తి లేదని వైట్‌హౌస్ సమావేశానికి ముందు, తిరిగి అదే సమావేశంలో ప్రకటించారు. రక్షణలంటే ఏ రూపంలో అన్నచర్చలు ఇంకా జరగవలసి ఉంది. ఆ ప్రశ్నకు పదిరోజులలో స్పష్టత రావచ్చునని జెలెన్స్కీ వైట్‌హౌస్ చర్చల రోజునే అన్నారు కూడా. కాని, బ్రిటిష్ సైనికదళాల అధిపతి టోనీ రాడ్‌కిన్ 19న మాట్లాడుతూ, తమ పదాతి సేనలను పంపగలమని ప్రకటించారు. ఈ ఒక్క మాట యూరోపియన్ల ఆలోచనా ధోరణికి అద్దంపడుతుంది. తన మాటకు ఆయన ఏవో వివరణలు ఇవ్వబూనారు. తమ సైన్యాలు యుద్ధ క్షేత్రానికి వెళ్లబోవని, అక్కడినుండి దూరంగా ఉంటాయని, ఉక్రెయిన్ సేనలకు శిక్షణలు ఇవ్వటం, ఇతర విధాలుగా సహకరించటం మాత్రమే చేస్తాయని అన్నారాయన.

సైన్యం పరిభాషలో ఇందుకు అర్థం ఏమవుతుందో తెలిసిందే. 'సహకారం' అనే మాటలో ఇమిడి అనేకం జరుతుతాయి. చివరికి వారు ఉక్రెయిన్ సేనల యూనిఫారాలు ధరించి యుద్ధంలోనూ పాల్గొనవచ్చు. అటువంటిది జరగటం ఇటువంటి సందర్భాలలో సర్వసాధారణమే. కనుకనే పుతిన్, ట్రంప్‌లు ముందు జాగ్రత్తలు మాట్లాడారు. ఇదంతా బ్రిటన్‌గాని, ఇతర యూరోపియన్ దేశాలు గాని గ్రహించలేనిది కాదు. అయినప్పటికీ తొలి రోజులలోనే ఆ విధంగా ఎందుకు మాట్లాడినట్లు? బ్రిటిష్ సైన్యాధిపతి తీరు యూరోపియన్ దేశాలు అన్నీ కూడా మొదటినుంచి చూపుతున్న ధోరణిలోనే ఉందన్నది తెలుసుకోవలసిన విషయం. గమనించదగినది మరొకటి ఉంది.

ఉక్రెయిన్‌కు రక్షణలు ఏవిధంగా ఉండాలో చర్చించేందుకు అన్ని యూరోపియన్ దేశాల సైన్యాధికారులు ఈ 20 21 తేదీలలో సమావేశమవుతున్నారు. తన ప్రతిపాదనను రాడ్‌కిన్ అక్కడ ముందుంచనున్నారు. అన్ని దేశాలు కలిసి 30,000 సైన్యాన్ని పంపాలనే సూచన కొద్ది కాలం క్రితం రాగా, అందుకు కొన్ని దేశాలు అప్పుడే నిరాకరించాయి. అయినప్పటికీ అటువంటి చర్చను మళ్లీ తీసుకురానున్నారు. తామందుకు సిద్ధంగా లేమని ట్రంప్ ప్రభుత్వం స్పష్టం చేసింది. చివరకు నిర్ణయం ఏమయేదీ తెలియదు గాని, ఇక్కడ గమనించవలసినవి కొన్నున్నాయి. అసలు నాటో సేనలనే తాము అంగీకరించబోమన్నది రష్యా షరతు కాగా, దళాల గురించి చర్చించటమేమిటి? రక్షణలు ఏ రూపంలోననే చర్చలు కూడా ఇంకా జరగలేదు. దళాల వద్దన్నది అమెరికా అభిప్రాయం.

అంతిమంగా రక్షణలు ఎట్లున్నా అందుకు రష్యా కూడా ఒప్పుకోవలసి ఉంటుంది. తమ ప్రమేయం లేని చర్చలను ఒప్పుకోబోమని ఇదంతా చూసే 20 నాడు రష్యా స్పష్టం చేసింది. ఎక్కడ ఏ చిక్కు తలెత్తినా వ్యవహారమంతా ఆగిపోతుంది. మరి యూరప్‌కు ఎందుకీ తొందర? మరొక విషయం చెప్పుకోవాలి. ఉక్రెయిన్ నాటోలో చేరితే, అందులోని 5వ ఆర్టికల్ ప్రకారం మొత్తం సైనిక కూటమి ఉక్రెయిన్‌కు సహాయంగా ముందుకు రాగలదన్నది ఉక్రెయిన్‌తోపాటు యూరోపియన్ దేశాల ఆలోచన. కాని ట్రంప్ అందుకు కాదనగా, అట్లా చేరకపోయినా 'ఆ తరహా' రక్షణలకు అభ్యంతరం లేదని ట్రంప్‌తో పుతిన్ చెప్పారు. ఇక్కడ రెండు విషయాలున్నాయి. 'ఆ తరహా' రక్షణలు అంటే ఏమిటి? ఆ నిర్వచనంపై అమెరికా ప్లస్ యూరప్‌ల మధ్య చర్చలు ఇంకా మొదలైనా కాలేదు. అమెరికా తాము గగనతల రక్షణలు కల్పిస్తామని మాత్రం సూచించింది.

బ్రిటన్ మరొక అడుగు ముందుకు వేసి సముద్రతలంనుంచి కూడా అన్నది. ఇక్కడ సమస్య ఉంది. ఉక్రెయిన్, రష్యాలకు పొరుగున ఉన్నది నల్ల సముద్రం మాత్రమే. రష్యా అధీనంలో గల క్రిమియా ద్వీపకల్పం అక్కడే ఉంది. ఆ సముద్రమంతటా రష్యా నౌకా బలం ఉంది. అటువంటపుడు బ్రిటన్ చేయదలచిందేమిటి? యూరోపియన్ నౌకలను సుదూరానగల మధ్య ధర సముద్రంలో మోహరించటమా? పోతే, అసలు ఆర్టికల్ 5 చెప్తున్నది నాటో దేశాలన్నీ ఆటోమేటిక్‌గా ఉక్రెయిన్‌కు మద్దతుగా యుద్ధంలోకి దిగవచ్చునని కాదు. ఆ కూటమిలోని దేశాలు ఏది ఏవిధంగా సహకరించాలనేది అదే నిర్ణయించుకుంటుంది. ఒక కూటమిగా నాటో నిర్ణయించేది ఉండదు. ఇదంతా ఇట్లుండగా ఉక్రెయిన్ పక్షాన ఏ దేశం యుద్ధంలో పాల్గొన్నా తాము ఉక్రెయిన్‌తో గల ఆ దేశం సేనలపైనే గాక అసలు ఆ దేశంపైనే నేరుగా దాడి జరపగలమని రష్యా పలుమార్లు హెచ్చరించింది కూడా. ఇంతకూ విషయం ఏమంటే, మొదట చెప్పుకున్నట్లు, యుద్ధం ఆరంభానికి కారణమైన యూరోపియన్ దేశాలు, అది పరిష్కారం కాకుండా ఇంతకాలం అడ్డుపడి, తీరా ఇపుడు అమెరికా అధ్యక్షుని చొరవతో సమస్య ఒక కొలిక్కి వస్తుండగా, తమ ధోరణిని మాత్రం మార్చుకోవటం లేదు. 24 గంటలు గడవకముందే ఇట్లా వ్యవహరిస్తున్నావారు, రాగల రోజులలో ఎట్లా ప్రవర్తించేదీ ఊహించవచ్చు. వాస్తవానికి ఈ యుద్ధం మొదలు కావటానికి కారణమే వారు. ఈ మాటను సాక్షాత్తూ ట్రంప్ పలుమార్లు అన్నారు. ఉక్రెయిన్ నాటోలో చేరదలచుకున్నందువల్లనే రష్యా యుద్ధం మొదలుపెట్టిందన్నారు. అందుకు ఉక్రెయిన్ గాని, యూరపియన్ దేశాలు గాని ఒక్కసారైనా స్పందించకపోవటం గమనార్హం. ట్రంప్ మాటను కొంత పొడిగించి చూస్తే కనిపించేది ఈ విధంగా ఉంటుంది. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో అప్పటి సోవియెట్ యూనియన్ నాయకత్వాన ఉండిన వార్సా సైనిక కూటమి, ఆ యూనియన్ 1991లో పతనం కావటంతో రద్దయింది. కాని అమెరికా నాయకత్వాన ఉండిన నాటో సైనిక కూటమిని కూడా రద్దు చేయటానికి బదులు అదే విధంగా కొనసాగించారు. ఆ కూటమిని ఇక విస్తరించబోమని రష్యాకు ఇచ్చిన హామీని ఉల్లంఘిస్తూ రష్యా వైపు విస్తరిస్తూ ఇప్పటికి మరొక 12 దేశాలను కొత్తగా చేర్చుకున్నారు. రష్యా సరిహద్దున మిగిలిన చివరి దేశం ఉక్రెయిన్. ఆ విధంగా విస్తరించటంలోపాటు రష్యాను చుట్టుముట్టి బలహీనపరచి ఆధిపత్యం వహించాలన్నది వ్యూహం. ఆమేరకు ఉక్రెయిన్‌లో ఎన్నికైన రష్యా అనుకూల ప్రభుత్వాన్ని పడగొట్టి, తమకు అనుకూలమైన జెలెన్స్కీని అధికారానికి తెచ్చారు. ఆయన తాము నాటోలో చేరగలమన్నమాటను రాజ్యాంగంలో చేర్చటం, చేర్చుకోగలమని నాటో ప్రకటించటం క్రమంగా యుద్ధానికి దారితీసింది. తర్వాత విషయాలుపైన చెప్పుకున్నవే.యూరప్‌కు వందలాది సంవత్సరాల సామ్రాజ్యవాద చరిత్ర ఉంది.

ఆ పరిస్థితులు 20వ శతాబ్దపు మధ్యకాలం నుంచి క్రమంగా మారుతూ ఈ సరికి తాము గణనీయంగా బలహీనపడినా, చింతచచ్చినా పులుపు చావలేదన్నట్లు ఆ లక్షణాలను వదలుకోవటం లేదు. అనూహ్యమైన రీతిలో కొంత భిన్నమైన ఆలోచనలు గల ట్రంప్ అమెరికా అధ్యక్షుడైనా వారి ధోరణి మారటం లేదు. అందుకే, జెలెన్స్కీని ఎప్పటికపుడు యుద్ధానికి రెచ్చగొడుతున్నారు. యుద్ధం 2022 ఫిబ్రవరిలో మొదలుకాగా, తొలిరోజులలోనే ఉక్రెయిన్ తన బలహీనతను గుర్తించి రాజీకి వచ్చింది. స్థూలంగా రాజీ జరిగింది. కూడా. కాని దానిని ఉక్రెయిన్ ధ్రువీకరించకుండా యూరప్‌లో పాటు అప్పటి బైడెన్ ప్రభుత్వం అడ్డుపడ్డాయి. ఇది తన యుద్ధం కాదని, బైడెన్ యుద్ధమని, తాను అధ్యక్షుడై ఉంటే జరిగే కాదని ట్రంప్ ఈ నెల 18 వరకు కూడా పలు మార్లు అనటానిన బట్టి విషయాన్ని అర్థం చేసుకోవచ్చు.ఆ విధంగా గత మూడు సంవత్సరాలుగా ఉక్రెయిన్ రాజీపడకుండా ఆపుతూ యుద్ధాన్ని రెచ్చగొడుతూ, ఉక్రెయిన్‌ను ఒక పావుగా వాడుకుంటూ వచ్చిన యూరప్‌కు ట్రంప్ విధానం సరిపడనిది అయింది. ఆయన తోడురాకున్నా ఉక్రెయిన్‌తో 'చివరికంటా' యుద్ధం చేయించగలమని అన్నారుగాని, రష్యా, బల సంపత్తుల ముందు నిలబడలేమని అర్థమై, ఏ విధంగానైనా సరే ట్రంప్‌ను తమ వైపు తిప్పుకో జూసారు. ఆ ప్రయత్నాలు అలాస్కా, వైట్‌హౌస్ సమావేశాల వరకు సైతం కొనసాగించి విఫలమయారు. అప్పటికీ ఆశలు వదలక, పైన పేర్కొన్న మూడు అంశాలపై చర్చల సమయంలో వీలైనన్ని సమస్యలు సృష్టించేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు. కాని అవి నెరవేరకపోయే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి.

సత్యమేవ జయతే


**విదేశీ విహారానికి ఖాతాలో డబ్బులు, వాలెట్‌లో క్రెడిట్ కార్డులు ఉంటే సరిపోదు. అనుక్షణం రక్షణనిచ్చే ప్రయాణ బీమా ఉండాలి. క్లెయిమ్ చేయాల్సి రాకపోతే మంచిదే! కానీ, అవసరానికి బీమా లేకపోతేనే అసలు సమస్య. ఏ చిక్కులు లేకుండా విహారం చక్కగా సాగాలంటే బీమా ఉండాలి. చాలామంది ప్రయాణ బీమాను తేలికగా తీసుకుంటారు. కానీ, అత్యవసర పరిస్థితిల్లో ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. విదేశాల్లో వైద్యం చాలా ఖరీదు. బీమా తోడుగా ఉంటే తప్ప ఆ ఖర్చులు భరించలేం. అందుకే కొన్ని షెంజన్ దేశాలు ట్రావెల్ ఇన్సూరెన్స్ తప్పనిసరి చేశాయి.**

# బీమాతో వెళ్లి.. ధీమాగా రండి



ఎవరు తీసుకోవచ్చు?

ఆరేళ్ల చిన్నారుల నుంచి 70 ఏళ్ల పెద్దలూ ప్రయాణ బీమా తీసుకోవచ్చు.

బీమాల్లో సిల్వర్, గోల్డ్, ప్లాటినమ్ రకాలు ఉంటాయి. వేటి ప్రత్యేకతలు వాటివి.

పరిశీలించాల్సినవి

ఒకసారికే కాదు అనేకసార్లు ప్రయాణానికీ కవరేజీ లభించే పాలసీలూ ఉంటాయి.

ప్రయాణ బీమా పాలసీల గడువు ఒక రోజు నుంచి రెండేళ్ల వరకు ఉంటుంది.

పర్యటిస్తున్న దేశం, అక్కడ వైద్యానికయ్యే ఖర్చు వివరాలు తెలుసుకొని బీమా చేయాలి. బీమా మొత్తాన్ని బట్టి ప్రీమియం ఉంటుంది.

సాధారణ ప్రయాణ బీమా ప్రీమియం ప్రయాణ ఖర్చులో 5 నుంచి 8 శాతంగా ఉంటుంది. సాహస క్రీడల్లో పాల్గొనే పనైతే.. ప్రత్యేక పాలసీ తీసుకోవాలి. ఇలాంటి బీమాలకు ప్రీమియం కూడా ఎక్కువే.

**ప్రయోజనాలు**

అనారోగ్యంతో ఆస్పత్రి పాలైతే.. చికిత్సకయ్యే ఖర్చంతా బీమా కంపెనీ భరిస్తుంది.

బ్యాగులు, బ్యాంక్ కార్డులు అపహరణకు గురైనా, పోగొట్టుకున్నా పరిహారం ఇస్తుంది.

పాస్‌పోర్ట్ పోతే.. కొత్త/ డూప్లికేట్ పాస్‌పోర్ట్ తీసుకునేందుకు అయ్యే ఖర్చు చెల్లిస్తుంది.

అనివార్య పరిస్థితుల్లో ప్రయాణం వాయిదా పడినా, విమానాన్ని అందుకోలేకపోయినా.. ఇలాంటి సమయాల్లో హొటల్‌లో బస, భోజనం, మళ్లీ టికెట్ కొనుగోలుకు అవసరమయ్యే డబ్బును బీమా కంపెనీలు అందజేస్తాయి.

పాలసీదారు విదేశాల్లో మరణిస్తే.. మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడానికి అయ్యే ఖర్చులు బీమా సంస్థే భరిస్తుంది.

వీటికి వర్తించవు

ముందస్తు వ్యాధులకు పరిహారాన్ని ఇవ్వవు.

ఉగ్రవాదుల దాడి, భూకంపాలు, ప్రకృతి విపత్తులు కలిగినప్పుడు పరిహారం రాదు.

పాలసీదారు ఆత్మహత్యకు పాల్పడితే పరిహారం లభించదు.

పాలసీ తీసుకునే ముందు వేటికి పరిహారం ఇస్తారు.. వేటికి ఇవ్వరు అనే విషయాలను స్పష్టంగా తెలుసుకోవాలి.

పాలసీ రద్దు

వివరాలు తప్పుగా నమోదు చేయడం, దాచి పెట్టినపుడు.

అంతర్జాతీయ నేరాలకు పాల్పడినపుడు.

క్రూయిజ్ లైనర్స్ బుకింగ్స్ ఆరు నెలల ముందు నుంచే మొదలవుతాయి. తీరా సమయానికి ప్రయాణించే పరిస్థితులు ఉండకపోవచ్చు..

టికెట్లు రద్దు చేస్తే నష్టం తప్పదు. ప్రయాణ బీమా ఉంటే నష్టం పూడ్చుకోవచ్చు.

గతంలో ప్రయాణ బీమాలు దంత వైద్యానికయ్యే ఖర్చులు ఇచ్చేవి కావు. ఇప్పుడు పోటీ పెరగడంతో పలు కంపెనీలు దంత సమస్యలకూ ఇన్సూరెన్స్ అందిస్తున్నాయి.

విదేశీ విహారాల్లోనే కాదు.. స్వదేశీ ప్రయాణాల్లోనూ ప్రయాణ బీమాలు ఉన్నాయి.

# బ్రహ్మాండమాన్ అద్భుత ద్వీపాలు.. ఆహ్లాద తీరాలు



ఒకప్పుడు స్వతంత్ర సమరయోధులు బందీలక్కడ. ఇప్పుడు ప్రకృతి ఆరాధకులంతా బందీలే! సుందర తీరాల్లో కాలం కరిగిపోతుంది. అలల జడిలో మేను పరవశిస్తుంది. పచ్చదనంతో మనసు పులకరిస్తుంది. కొత్త జంటలు.. పాత స్నేహితులు.. విదేశీయులు.. ఎవరైనా ఒకటే! అక్కడ అడుగు పెట్టాక అండమాన్ అందాల్లో అందరూ చిక్కుకుపోవాల్సిందే! ఆ జాబితాలో మీరూ చేరాలనుకుంటున్నారా..? ఈ సుందర ద్వీపాల సమూహం గురించి తెలుసుకోండి. భారతదేశానికి పక్కగా.. బంగాళాఖాతంలో ఉన్న 572 ద్వీపాల సముదాయమే అండమాన్ అండ్ నికోబార్. ఇందులో జనాలు ఉన్న దీవులు సుమారు 32. పర్యాటకులను అలరిస్తున్నవి ఓ తొమ్మిది వరకూ ఉంటాయి. ఈ కేంద్రపాలిత ప్రాంతం మినీ ఇండియాను తలపిస్తుంది. ఎందుకంటే ఇక్కడ తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, బెంగాలీ తదితర భాషలు మాట్లాడేవాళ్లు కనిపిస్తారు. శతాబ్దాల కిందటే కొందరు రాజులు అండమాన్‌ను విడిది కేంద్రంగా మలుచుకున్నారు. చోళులు, మరాఠాలు ఈ దీవుల్లో కార్యకలాపాలు కొనసాగించారు. ఆంగ్లేయులు ఒక అడుగు ముందుకేసి ఈ దీవులను తమకు అనుకూలంగా ఉపయోగించుకున్నారు. స్వతంత్ర సమరయోధులను బందీలు చేసి ఇక్కడికి తరలించేవారు. కాలాపాని జైలు నిర్మించడానికి ముందు.. రాస్, వైపర్ ద్వీపాల్లో బందీలను ఉంచేవారు. పరదేశీయుల పాలనలో భయాందోళనలు కలిగించిన ప్రాంతాలు ఇప్పుడు పర్యాటక కేంద్రాలుగా అలరిస్తున్నాయి.



**ఉదయం.. సాయంత్రం..**

అండమాన్ అనగానే ముందుగా గుర్తొచ్చేది కాలాపాని జైలే! భారత స్వతంత్ర సమరయోధులకు ఈ జైలులోనే కఠిన శిక్షలు విధించేవారు. 1906లో నిర్మించిన ఈ జైలు ఏడు విభాగాలతో నక్షత్రాకారంలో ఉండేది. ప్రస్తుతం మూడు మాత్రమే ఉన్నాయి. మ్యూజియంగా రూపుదిద్దుకున్న సెల్యులార్ జైలులో నాటి చరిత్రను కళ్లముందుంచే ఏర్పాట్లు చేశారు. స్వతంత్ర సమరయోధులను ఉంచిన గదులు, వారికి విధించిన శిక్షలు, ఉరి కొయ్యలు.. ఇలా అన్నీ చూడొచ్చు. ప్రతి రోజూ సాయంత్రం సౌండ్ అండ్ లైట్ షో నిర్వహిస్తున్నారు. జైలు గురించి, అక్కడ శిక్షను అనుభవించిన సమరయోధుల త్యాగాల గురించి వ్యాఖ్యానం సహా లైట్‌షో జరుగుతుంది. ఉదయం కాలాపానిలో కలియ తిరిగిన పర్యాటకులు.. సాయంత్రం ప్రత్యేక షోను తిలకించేందుకు మళ్లీ వస్తుంటారు.

**ఇలా చేరుకోవచ్చు**

విశాఖపట్టణం నుంచి అండమాన్ రాజధాని పోర్ట్‌బ్లెయిర్‌కు నాన్‌స్టాప్ విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. హైదరాబాద్ నుంచి సింగిల్ స్టాప్ సర్వీసులు ఉన్నాయి. చెన్నై నుంచి నాన్‌స్టాప్ సర్వీసులు నడుస్తున్నాయి.

విశాఖపట్టణం, చెన్నై నుంచి పోర్ట్‌బ్లెయిర్‌కు నౌకలు కూడా నడుస్తాయి. అయితే ప్రయాణానికే మూడు, నాలుగు రోజుల సమయం పడుతుంది. అందుకే చాలామంది ప్రయాణికులు విమానయానానికే ఎక్కువ ప్రాధాన్యమిస్తారు.



**కడలి లోతుల్లో..**

సముద్ర క్రీడలకు అండమాన్ పెట్టింది పేరు. సర్ఫింగ్, స్కూబాడైవింగ్, స్నోర్కిలింగ్, బోటింగ్ తదితర క్రీడలు జోరుగా సాగుతాయి. స్కూబా డైవింగ్‌లో శిక్షణ ఇచ్చే సంస్థలూ ఉన్నాయి. పోర్ట్‌బ్లెయిర్, హేవ్‌లాక్ ద్వీపాల్లో జలక్రీడలు ఎక్కువ. స్కూబాడైవింగ్‌కు రూ.3000 నుంచి రూ.5000 వరకు ఛార్జి చేస్తారు. 45 నిమిషాల ప్రత్యేక శిక్షణ తర్వాత సముద్ర గర్భంలోకి తీసుకెళ్తారు. ఇక్కడ ఫిషింగ్ భలేగా ఉంటుంది. పర్యాటకులు సముద్రంలోకి వెళ్లి పట్టిన చేపలను మళ్లీ అందులోనే వదిలేయాలి. సముద్రంలో పది అడుగుల లోతులో నడుస్తూ వెళ్లడం విచిత్రమైన అనుభూతిని కలిగిస్తుంది. పోర్ట్‌బ్లెయిర్, హేవలాక్ తీరాల్లో సీ-వాకింగ్ అవకాశం ఉంది.



**ఏ సంబంధం లేకుండా..**

అండమాన్‌కు వెళ్లిన పర్యాటకులకు మిగతా లోకంతో సంబంధం ఉండదు. కొత్త జంటలకైతే మరీనూ. వానాకాలం మరింత మంచి తరుణం. నిమిషాల వ్యవధిలో మేఘాలు కమ్ముకొస్తాయి. గంటల తరబడి ముసురు పట్టేస్తుంది. చలి గిలిగింతలు పెడుతుంది. ఇవేవీ లెక్క చేయకుండా తీరానికి తరలిపోతారు ప్రేమికులు. అలలొచ్చి పాదముద్రలను తీసుకెళ్లిపోతాయి. ఇక వారి లోకం వారిదే! పరుపుల్లాంటి ఇసుక తిన్నెలపై వాలిపోతారు. నిమిషాలు, గంటలు.. గడిచిపోతుంటాయి. ఊసులు పంచుకోవడానికి ఇంతకన్నా అనువైన చోటు ఏముంటుంది చెప్పండి. అందుకే హనీమూన్ అనగానే ఈ దీవి పేరు వినిపిస్తుంది. అండమాన్ రాజధాని పోర్ట్‌బ్లెయిర్, నీల్ ద్వీపం, హేవ్‌లాక్ ఐలాండ్‌లు ప్రేమయాత్రలకు చిరునామాగా నిలుస్తున్నాయి. భారీ రిసార్ట్‌లు హనీమూన్ జంటల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాయి. టూర్ ఆపరేటర్లు ప్రత్యేక హనీమూన్ ప్యాకేజీలు కూడా నిర్వహిస్తున్నారు.

**సొంతంగా తిరిగేద్దాం**

అండమాన్‌లో ఒక ద్వీపం నుంచి మరో ద్వీపానికి ఫెర్రీలు, బోట్లలో ఎక్కువగా వెళ్తుంటారు. సీప్లేన్‌లోనూ విహరించవచ్చు. హెలికాప్టర్ సౌకర్యమూ ఉంది. అయితే ఇవి ఖర్చుతో కూడుకున్నవి. అందుకే చాలామంది ఫెర్రీలపై ప్రయాణానికే ఓటేస్తారు. దీవుల్లో విహారానికి రిక్షాలు, ట్యాక్సీలు ఉంటాయి. మోటర్‌బైక్‌లు అద్దెకు తీసుకోవచ్చు. వీటి అద్దె రూ.500 నుంచి రూ.1,000 వరకు ఉంటుంది. పోర్ట్‌బ్లెయిర్, నీల్, హేవ్‌లాక్ వంటి ద్వీపాల్లో అద్దెబైక్‌లు లభిస్తాయి.

**సుందర తీరాలు**

అండమాన్ అందమైన తీరాలకు పెట్టింది పేరు. ఒక బీచ్ నుంచి మరో బీచ్‌కు గంటల వ్యవధిలో బోట్లలో వెళ్లిపోవచ్చు. అండమాన్‌లో ప్రధాన బీచ్‌లివి..

భరత్‌పూర్ బీచ్
రాధానగర్ బీచ్
ఎలిఫెంట్ బీచ్
లక్ష్మణ్‌పూర్ బీచ్
కాలాపత్తర్ బీచ్
డిగ్లిపూర్ బీచ్

**ఎన్నెన్నో అద్భుతాలు**

**లైమ్‌స్టోన్ గుహలు :** బరతంగ్ దీవిలో లైమ్‌స్టోన్ గుహలు ప్రత్యేకమైనవి. ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన ఈ గుహల్లో విచిత్రాకృతులు కళాఖండాల్లా కనువిందు చేస్తాయి. పోర్ట్‌బ్లెయిర్ నుంచి స్పీడు బోటులో బరతంగ్ చేరుకోవచ్చు. ఈ ప్రయాణంలో దట్టమైన అడవి, అక్కడ నివసించే జార్వా ఆదివాసీలు కనిపిస్తారు. వారితో మాట్లాడటం, ఫొటోలు తీయడం నిషేధం.

**మెరీనా పార్క్ అక్వేరియం:** పోర్ట్‌బ్లెయిర్‌లోని మెరీనా పార్క్ అద్భుతంగా ఉంటుంది. ఐదు భాగాలున్న పార్క్‌లో భౌగోళిక సమాచారం, పురావస్తు, స్థానిక ప్రజల జీవన విధానం, సముద్ర జీవుల విశేషాలు, అండమాన్-నికోబార్ చరిత్ర గురించి చెబుతారు. భారతీయ నౌకాదళం మెరైన్ పార్క్‌ను నిర్వహిస్తోంది. పోర్ట్‌బ్లెయిర్‌లోనే రాజీవ్‌గాంధీ వాటర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఉంటుంది. ఇందులోని ఆటలు చిన్నారులకు కావాల్సినంత వినోదాన్ని అందిస్తాయి.

**లిటిల్ అండమాన్:** ఈ చిట్టి దీవి సర్ఫింగ్‌కు కేరాఫ్‌గా నిలుస్తోంది.

ఇది పోర్ట్‌బ్లెయిర్‌కు 120 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఇక్కడి బీచ్‌లో ఏనుగుపై విహారం భలేగా ఉంటుంది.

# గ్లౌవ్స్ వేసుకున్నా.. బ్రౌజ్ చేయొచ్చు



చలికాలంలో విహారయాత్రలకు ఎక్కువగానే వెళ్తుంటాం. ఎముకలు కొరికే చలిని తట్టుకోవడానికి ఆపాద మస్తకం రక్షణ కవచాలు ధరిస్తుంటాం! అందులో చేతులకు వేసుకునే గ్లౌవ్స్ కూడా ఉంటాయి. ఇవే పెద్ద చిక్కు తెచ్చిపెడతాయి. గ్లౌవ్స్ ఉన్న చేతులతో చరవాణి తాకేతెరను ఎంత తడిమినా అది తెరుచుకోదు. పోనీ.. ఫోన్ వాడిన ప్రతిసారీ గ్లౌవ్స్ తొలగిద్దామా అంటే అదీ కుదరదు. టచ్ స్క్రీన్ వింటర్ గ్లౌవ్స్ వేసుకుంటే ఈ ఇబ్బందులు ఉండవు. వీటికి ఉండే గ్రిప్‌తో సులువుగా ఫోన్ ఆపరేట్ చేయొచ్చు. ఇంటర్నెట్ బ్రౌజ్ కూడా చేయొచ్చు. వేలిముద్ర లాక్ పెట్టుకుంటే మాత్రం.. గ్లౌవ్స్ తీసేయాల్సిందే! ఆన్‌లైన్ అంగట్లో టచ్ స్క్రీన్ గ్లౌవ్స్ అందుబాటులో ఉన్నాయి. వీటి ధర రూ.500 నుంచి రూ.2,000 వరకూ ఉంది.

# కీటకాలకు షర్ట్‌సర్క్యూట్



విహారమన్నాక ఏ తీరానికో వెళ్లిపోతుంటాం. అడవిలో ఉండిపోతాం. పుణ్యక్షేత్రానికి చేరుకుంటాం. ఎక్కడికి వెళ్లినా.. అంతటా ఎదురయ్యే ఇబ్బంది దోమల బెడద. ఈ షర్ట్ వేసుకుంటే.. దోమలు మీ దగ్గరికి రావు. ఇందులోని ప్రత్యేకమైన ఫ్యాబ్రిక్ దోమలను మీ దరికి రానీయదు. దోమలే కాదు.. ఏ కీటకాలూ దగ్గరకు రావు. ఆన్‌లైన్ మార్కెట్‌లో మస్కిటో రిపెల్లెంట్ దుస్తుల డిజైన్లు అందుబాటులో ఉన్నాయి. వీటి ధర రూ.2,500 నుంచి మొదలవుతోంది. దుస్తులే కాదు.. మస్కిటో రిపెల్లెంట్ బాండ్లు, కీచెయిన్లు కూడా లభిస్తున్నాయి. వీటిని దగ్గరుంచుకున్నా.. కీటకాల ఆటలు సాగవిక.

# విహారంలో ఆహారం

విహార యాత్రలో తినే వేళలు.. తినే పదార్థాల విషయంలో నిర్లక్ష్యం చేస్తుంటారు. ఎక్కడపడితే అక్కడ, ఏది పడితే అది తినేస్తుంటారు. దీనివల్ల మీ ప్రయాణం భారంగా మారే ప్రమాదం ఉంది. ఆహారం విషయంలో ఈ సూచనలు పాటిస్తే మీ ప్రయాణం ఆద్యంతం ఆనందంగా సాగిపోతుంది.



- ప్రయాణంలో ఉన్నప్పుడు ప్రతి రెండు గంటలకోసారి తేలికపాటి ఆహారం తీసుకోవాలి. దీనివల్ల జీవక్రియలు సాఫీగా సాగుతాయి.
- అన్ని ప్రదేశాల్లో మనకు నచ్చిన ఆహారం దొరకదు. అందుకే పళ్లు, డ్రైఫ్రూట్స్, చాక్లెట్లు, బిస్కెట్లు దగ్గరుంచుకోవాలి.

సోడా, కూల్‌డ్రింక్స్‌కు సాధ్యమైనంత వరకు దూరంగా ఉండాలి. కొబ్బరి నీళ్లు, పళ్ల రసాలు తాగండి.

తరచూ నీళ్లు తాగుతుండాలి. దీనివల్ల శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటుంది.

ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల జోలికి వెళ్లకపోవడం మంచిది.

ప్రయాణంలో ఫలానా ఆహారమే కావాలంటే కుదరదు. పట్టువిడుపులు ఉండాలి. ఏది తిన్నా.. మితంగా తినడం ఉత్తమమైన మార్గం. మసాలాలు లేని పదార్థాలను ఎంచుకోండి.

# ఈ పర్యాటక ప్రాంతాలను చూడటం మరవద్దు

: ప్రకృతి అందాలను ఆస్వాదించాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. సహజసిద్ధంగా ఏర్పడ్డ అందాలను తిలకించాలని అందరికీ ఉంటుంది. రోజూ జరిగే జీవన పోరాటంలో విశ్రాంతి కోరుకున్నా.. కాస్త సేద తీరాలని అనుకున్నా అందరికీ పర్యాటక ప్రదేశాలు చిరునామాగా నిలుస్తాయి. అలాంటివి తెలంగాణ రాష్ట్రంలో చాలా ఉన్నాయి. జీవితంలో ఒక్కసారైనా వెళ్లాలి అనిపించే చూడదగ్గ ప్రాంతాలు ప్రతి జిల్లాలోనూ ఉన్నాయి. మరి అలాంటి ప్రాంతాలను ఉమ్మడి జిల్లాల వారీగా మీరూ తెలుసుకోండి.: పర్యాటకం.. ఈ రంగాన్నిఇష్టపడని వారు ఎవరూ ఉండరు. పిన్నల నుంచి వృద్ధుల వరకు కొత్త ప్రాంతాలు, ప్రదేశాలకు తిరగడం అంటే ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి? కొందరేమో అదే పనిగా తిరిగితే.. మరికొందరు ప్రత్యేక సందర్భాల్లో వాటిని దర్శిస్తూ ఉంటారు. ఒత్తిడి సమయాల్లో ఉపశమనం కోసం చాలా మంది విహార యాత్రలకు వెళుతుంటారు. ఏదేమైనా.. రొటీన్ లైఫ్ నుంచి వెరైటీ కోరుకునే వారికి ఇవి మంచి స్ట్రెస్ బస్టర్స్(%హ్‌తీవంం దీబర్‌వతీం%). అలాంటి పర్యాటక ప్రాంతాలు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడెక్కడ ఉన్నాయో (ఉమ్మడి జిల్లాల వారీగా) ఇప్పుడు చూద్దాం.

ఆదిలాబాద్ జిల్లా: తెలంగాణకు తల వంటిది ఈ జిల్లా. ప్రకృతి అందాలకు నెలవు. కుంటాల, పొచ్చెర, మిట్టె జలపాతాలు మిమ్మల్ని పరవశంలో ముంచెత్తుతాయి. ఉట్నూర్ కోట, నాగోబా ఆలయం, కవ్వాల్ అభయారణ్యం, చదువుల తల్లి బాసర సరస్వతీ ఆలయం (%ధ్ఝుఖతీఝ ౦వఎజూశ్రీవ%), గాంధారి ఖిల్లా, శివ్వారం మొసళ్ల సంరక్షణ కేంద్రం, ఎల్లంపల్లి ప్రాజెక్టు, సింగరేణి బొగ్గు గనులు.. చూడదగ్గ ప్రదేశాలు.

బాసర సరస్వతీ ఆలయం

కరీంనగర్: కోటలకు పెట్టింది పేరు కరీంనగర్ జిల్లా. అగ్గిపెట్టెలో పట్టేంత ఆరు గజాల చీరను నేసిన ఘనత కరీంనగర్ నేతన్న సొంతం. సిరిసిల్ల చేనేత కళా వైభవం, ఎలగందుల, జగిత్యాల, నగునూర్, మొలంగూర్, రామగిరి కోటలు కరీంనగర్ రాజసానికి ప్రతీకలు. వేములవాడ రాజన్న, కొండగట్టు అంజన్న, కాళేశ్వర ఆలయాలు ఆధ్యాత్మిక శోభకు నిలువుటద్దాలు. దిగువ మానేరు, రాజీవ్ గాంధీ జింకల పార్కులు ఆహ్లాదకర ప్రాంతాలు.

వేములవాడ రాజన్న దేవాలయం

నిజామాబాద్: జిల్లా ప్రజల దాహార్తిని తీర్చే శ్రీరామ్ సాగర్, అశోక్ సాగర్ ప్రాజెక్టులు, బోధన్ భీముని గుట్టలు, నిజామాబాద్, సిర్నపల్లి, దోమకొండ గడీలు, డిచ్‌పల్లి రామాలయం, ఆర్మూర్ సిద్ధుల గుట్ట, రఘునాథ ఆలయం, బడా పహాడ్ దర్గా.

ఆర్మూర్ నవనాథ సిద్ధులగుట్ట

మెదక్: మెదక్ కోట, సీఎస్ఐ మెదక్ క్యాథడ్రల్ చర్చ్, ఏడుపాయల దుర్గమ్మ ఆలయం, పోచారం రిజర్వాయర్ సరస్సు, పోచారం వన్య ప్రాణుల అభయారణ్యం, సింగూరు, మానేరు జలాయాలు.

# అడవుల్లో షికారు




వన్యప్రాణుల్ని దగ్గర్నుంచి చూడాలంటే జూకి వెళ్లాలి. కానీ ఎన్‌క్లోజర్‌లలోకంటే అడవిలో స్వేచ్ఛగా విహరించే జంతువుల్ని చూస్తే ఆ మజానే వేరు. ఇలాంటి అనుభవాన్ని సొంతం చేసుకోవాలంటే ఈ ఫారెస్ట్ డెస్టినేషన్ ప్లాన్ చేయాలి.

**పెరియార్ వైల్డ్‌లైఫ్ శాంక్చురీ**

777 కి.మీ విస్తీర్ణం ఉన్న ఈ శాంక్చురీ కేరళలో ఉంది. దీన్లో అడవి దున్నలు, సాంబార్ డీర్, అడవి పందులు, వెయ్యి దాకా ఏనుగులు, 35 నుంచి 40 పులులు ఉన్నాయి. మౌంటెన్ సీనరీ, జంగిల్ వాక్‌కు అనుకూలమైన ఈ శాంక్చురీ జంతు ప్రేమికులకు కన్నుల పండగే! దీని నడిబొడ్డున ఉన్న క ృత్రిమ సరస్సు శాంక్చురీ మొత్తానికి ప్రధాన ఆకర్షణ. 1895లో బ్రిటిషర్లు వన్యప్రాణుల దాహార్తి తీర్చటం కోసమే ఈ కొలనును ఏర్పాటు చేశారు. ఉదయం ఈ కొలను దగ్గరకు చేరుకుంటే దాదాపు అన్ని రకాల వన్యప్రాణులను చూడొచ్చు. ఇందుకోసం ఇక్కడ బోట్ క్రూజ్‌లు అందుబాటులో ఉంటాయి. బోట్ మీద అప్పర్ డెక్ మీదకు చేరుకుంటే ఈ జంతువుల్ని స్పష్టంగా చూసే వీలుంటుంది. ప్రయాణ సమయానికి గంట ముందే పడవ దగ్గరికి చేరుకుంటే నచ్చిన సీట్లో కూర్చోవచ్చు. ఉదయం 7 గంటల క్రూజ్ అన్ని రకాల అనుకూలమైనది. ఇలా కుదరకపోతే సొంతంగా బోట్ అద్దెకు తీసుకునే వెసులుబాటు కూడా ఉంది. అడవిలో నీళ్లు లేనప్పుడు మాత్రమే జంతువులు ఈ సరస్సు దగ్గరకు వస్తాయి. కాబట్టి వర్షాకాలంలో కాకుండా వేసవిలోనే ఈ ట్రిప్ ప్లాన్ చేసుకోండి.

ఇలా చేరుకోవచ్చు: పెరియార్‌కు దగ్గరున్న ఎయిర్‌పోర్ట్‌లు తమిళనాడులోని కొచ్చి లేదా మధురై. రైల్లోనైతే కొట్టాయం వరకూ వెళ్లొచ్చు. రోడ్డు ద్వారానైతే మధురై, కుమిలి, ఎర్నాకుళంల నుంచి నేరుగా బస్సులుంటాయి. విశాఖపట్నం నుంచి కొచ్చికి విమానాలున్నాయి. రానుపోను ఛార్జీ 11 వేలు. అక్కడికి చేరుకుని టాక్సీలో శాంక్చురీ ఉన్న టెక్కడి చేరుకోవచ్చు. హైదరాబాద్ నుంచైతే కొచ్చికి నేరుగా విమానంలో చేరుకుని అక్కడినుంచి 154 కి.మీ దూరంలో ఉన్న టెక్కడికి క్యాబ్‌లో వెళ్లిపోవచ్చు. వైజాగ్, హైదరాబాద్‌ల నుంచి ట్రైన్ అయితే కొట్టాయం వరకు చేరుకుని అక్కడినుంచి క్యాబ్ ద్వారా టెక్కడికి వెళ్లాలి. ఛార్జీలు 600 నుంచి 800 రూ.

**ముదుమలై సఫారీ**

తమిళనాడులోని మైసూరు, ఊటీల మధ్యలో ఉన్న ముదుమలై నేషనల్ పార్క్ వన్యప్రాణులకు నిలయం. విస్తారమైన ఈ చిక్కని అడవిలో ఏనుగులు, అడవిదున్నలు మొదలు పులులు కూడా ఉంటాయి. ఈ నేషనల్ పార్క్‌లో సఫారీలే ప్రత్యేక ఆకర్షణ. అడవిగుండా తెప్పకాండు జంక్షన్ దాటి పది కి.మీ ప్రయాణిస్తే సఫారీ ఆఫీస్ చేరుకోవచ్చు. ఇక్కడ జీప్, వ్యాన్, ఎలిఫెంట్ సఫారీల్లో నచ్చిన దాన్ని ఎంచుకోవచ్చు. ప్రతి ఉదయం, సాయంత్రం వ్యాన్ సఫారీ ఉంటుంది. సఫారీ 30 నిమిషాలపాటు సాగుతుంది. ఇక జీప్ సఫారీ అడవి లోపలికి వెళ్లకపోయినా ప్రధాన ప్రదేశాలను చుట్టి వస్తుంది. ప్రైవేటు జీప్ ఆపరేటర్లు నడిపే వీటిని తెప్పకాడు సఫారీ ఆఫీసు దగ్గరే ఎక్కాలి. ఏనుగు సఫారీని ఇక్కడి ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ నడుపుతుంది. టిక్కెట్లు ఊటీలోని ఫారెస్ట్ ఆఫీసలోనే కొనాలి. సఫారీ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఎలిఫెంట్ ఇంటరాక్టివ్ క్యాంప్‌లో ఏనుగులకు ఆహారం పెట్టడం, వాటి చేత చిన్న చిన్న పనులు చేయించటంలాంటివి చూడొచ్చు. ముదుమలై ట్రైబల్స్ తయారుచేసిన ఉత్పత్తులు ముదుమలై టైగర్ రిజర్వ్ సావనీర్ షాప్‌లో కొనుక్కోవచ్చు.

ఇలా చేరుకోవచ్చు: హైదరాబాద్ నుంచి కోయంబత్తూరుకు విమానంలో వెళ్లి అక్కడినుంచి క్యాబ్ ద్వారా ముదుమలై చేరుకోవచ్చు. ప్రయాణ ఖర్చు 4 వేలు. ట్రైన్‌లో కూడా ఇదే దారి. ఖర్చు 2500. విశాఖపట్నం నుంచి వెళ్లాల్సివస్తే ట్రైన్‌లో నేరుగా కోయంబత్తూరు వెళ్లి అక్కడినుంచి క్యాబ్‌లో ముదుమలై చేరుకోవచ్చు. ప్రయాణ ఖర్చు 2000.

**కన్హా నేషనల్ పార్క్**

మధ్యప్రదేశ్‌లోని కన్హ నేషనల్ పార్క్‌లో పులులు, చిరుతపులులు, జింకలు, అడవిదున్నలు, 300 రకాల పక్షులు చూడొచ్చు. ఈ అడవిలో ప్రవేశించటానికి మూడు దార్లుంటాయి. వీటిలో ఫేమస్ గేట్ ఖతియా. ఇది ఖతియా గ్రామంలో ఉంటుంది. మిగతా రెండు ముక్కి, సరాహి. కన్హా సఫారీలో విహరించాలంటే ప్రయాణానికి 120 రోజుల ముందుగానే ఆన్‌లైన్‌లో టిక్కెట్స్ రిజర్వ్ చేసుకోవాలి. వీటిలో కేవలం 10 శాతం టిక్కెట్లను ఓపెనింగ్‌కి 10 నిమిషాలముందు సఫారీ గేటు దగ్గర విక్రయిస్తారు. అడవిలో మరింత లోపలికి వెళ్లాలనుకుంటే దానికి అదనంగా చెల్లించాలి. ఉదయం 6 నుంచి 11 గంటలవరకూ, మధ్యాహ్నం 3 నుంచి 6 వరకూ రెండు సఫారీ స్లాట్స్ ఉంటాయి. వీటిలో ఉదయం సఫారీ ఎంచుకుంటే పులుల్ని చూసే వీలుంటుంది.

ఇలా చేరుకోవాలి: హైదరాబాద్ నుంచి నాగపూర్, జబల్‌పూర్, రాయ్‌పూర్...వీటిలో ఏదో ఓ చోటికి చేరుకుని అక్కడినుంచి టాక్సీలో పార్క్‌కు చేరుకోవచ్చు. విమాన ఛార్జీ 3 వేలు. విశాఖపట్నం నుంచి కూడా ఇదే దారిన వెళ్లాలి. విమాన చార్జీ 3 వేలు. ట్రైన్‌లో వెళ్లాలంటే దగ్గరున్న గోండియా జంక్షన్‌కు చేరుకుని అక్కడినుంచి పార్క్‌కు చేరుకోవచ్చు.

**సత్పుర నేషనల్ పార్క్**

ఈ పార్క్ మధ్యప్రదేశ్‌లోని హెూషంగాబాద్‌లో ఉంది. లోతైన లోయలు, ఎత్తైన కొండ చరియలు, వాటర్‌ఫాల్స్, సాల్ చెట్లతో నిండిన చిక్కని అడవి ఈ నేషనల్ పార్క్ ప్రత్యేకతలు. ఇక ఈ అడవిలోని జంతువులను చూడటానికి ఇక్కడ రకరకాల సఫారీలు ఉంటాయి. కేవలం పులుల కోసమే ప్రత్యేకించిన ఎలిఫెంట్ సఫారీలో ఏనుగుల మీదకి ఎక్కి పులులను ఎంతో దగ్గర్నుంచి చూసి ఫొటోలు తీసుకోవచ్చు. ఇలా కాదనుకుంటే సొంతంగా గంట రెండు గంటలపాటు ఏనుగులను అద్దెకు తీసుకుని అడవిలో విహరించొచ్చు. బోట్, కనోయి లేదా కయాక్‌ల మీద నది ఒడ్డున ప్రయాణిస్తూ పక్షుల్ని చూడొచ్చు. హెూటల్‌వాళ్లు ఏర్పాటుచేసే జీప్ సఫారీలు కూడా ఎంచుకోవచ్చు.

ఇలా చేరుకోవాలి: ఈ పార్క్‌కు దగ్గరగా భోపాల్, జబల్‌పూర్, నాగపూర్‌ల్లో విమానాశ్రయాలున్నాయి. కాబట్టి అక్కడికి విమానం ద్వారా చేరుకుని టాక్సీ ద్వారా పార్క్‌కు చేరుకోవచ్చు. ఇక్కడికి దగ్గర్లోని రైల్వే స్టేషన్లు ఇటార్సి, పిపారియా, సోహగ్‌పూర్‌లో ఉన్నాయి. ఇక్కడికి చేరుకుని టాక్సిలో పార్క్‌కు వెళ్లొచ్చు. విమానంలో వెళ్లాలంటే విశాఖపట్నం నుంచి ముందుగా హైదరాబాద్ లేదా ఢిల్లీ చేరుకుని అక్కడినుంచి భోపాల్‌కు మరో విమానంలో వెళ్లాలి. మొత్తం ప్రయాణానికి 10 వేలు ఖర్చవుతుంది. భోపాల్ నుంచి పార్క్‌కు నేరుగా ట్రైన్లున్నాయి. ఛార్జీ 600. హైదరాబాద్ నుంచైతే భోపాల్‌కు విమాన ఖర్చు 4 వేలు, ట్రైన్ ఖర్చు 1400. బస్‌లో వెళ్లాలంటే నాగ్‌పూర్ అక్కడినుంచి భోపాల్ చేరుకోవచ్చు. మొత్తం ఖర్చు 1400.

# లంకలో రామాయణ యానం

రావణుడు సీతను ఎత్తుకెళ్లి దాచిన ప్రదేశం. హనుమంతుడు దహనం చేసిన నగరం. లక్ష్మణుని కోసం ఆంజనేయుడు తెచ్చిన సంజీవని పర్వతం ఉన్న ప్రదేశం. రాముడు రావణుణ్ణి సంహరించిన స్థలం. అదే.. శ్రీలంక. రామాయణానికి సంబంధించిన ఎన్నో ఆనవాళ్లను ఇప్పటికీ పదిలంగా దాచుకున్న శ్రీలంకను తప్పక సందర్శించాల్సిందే. ఆ వివరాలు ఇవి.

సీతమ్మను వెతుకుతూ లంకను చేరిన హనుమంతుడు ఆ నగర సౌందర్యాన్ని చూసి అబ్బురపడ్డాడట. ఇది లంకా పట్టణమేనా? పొరపాటున స్వర్గలోకానికి వచ్చానా? అని అనుకున్నాడట. హనుమంతుణ్ణి సైతం మైమరపింప చేసిన లంకానగర శోభ శ్రీలంకలో ఇప్పటికీ కనిపిస్తూనే ఉంటుంది.

గుర్లపోత : రావణుడికి సంబంధించిన అయిదు విమానాశ్రయాలను లంకలో చూడొచ్చు. గుర్లపోతలో విమాన మరమ్మత్తు కర్మాగారం కూడా ఉంది. వాల్మీకి రామాయణంలోనూ ఈ గుర్లపోత ప్రస్తావన ఉంది. రావణుడి విమానం పెద్ద నెమలి ఆకారంలో ఉండేదట. దీనిని సింహళ భాషలో గుర్లపోత అంటారు. అంటే పక్షివాహనం అని అర్థం. విమానాన్ని సింహళ భాషలో దండు మోనరా అంటారు. అంటే ఎగిరే నెమలి అని అర్థం.





సీతా కొటువ : సీతమ్మ కోట అని పిలుస్తారు. సీత ఇక్కడే ఉండేదని చెప్తారు.

అశోకవనం : అశోకవాటిక అని పిలిచే ఈ వనంలోనే సీతాదేవిని రావణుడు బంధించి ఉంచాడు. ఇక్కడి ప్రక ృతి శోభకు సీతమ్మ మురిసి, తనకు త్వరగా వశమవుతుందని ఆశించాడు. ఈ ప్రదేశంలో ఎవరు ప్రతిష్ఠించారో తెలియని వేల ఏళ్ల నాటి సీతారామచంద్రుల విగ్రహాలు మనకు కనిపిస్తాయి. తప్పక చూడాల్సిన ప్రదేశం ఇది.

సీత ఎలియా : సీత ఎలియా అంటే రావణుడు సీతమ్మను ఇక్కడికి రథంలో తెచ్చేందుకు వాడిన దారి అని అర్థం. సీతాదేవి కన్నీటితో ఏర్పడిన నీటికుండ అని ఇక్కడి ప్రజల విశ్వాసం పక్కనున్న వాగులో సీతమ్మ సాన్నం చేసేదని చెప్తారు. ఈ నీటి కుండాన్ని ఆనుకుని హనుమంతుని అడుగులను ఇక్కడ చూడొచ్చు. వీటిలో కొన్ని అడుగులు పెద్దవి, కొన్ని చిన్నవి ఉంటాయి. హనుమంతుడు తన ఆకారాన్ని మార్చుకోగలడు అన్నదానికి ఇవి సంకేతంగా కనిపిస్తాయి.

ఉస్సంగోడ : ఇది రావణుడి విమానాశ్రయం. ఇక్కడికి సమీపంలోని మొక్కల్లో నల్లమట్టి ఉంటుంది. ఇది మామూలు నల్లరేగడి మట్టో లేక మరొకటో కాదు. బాగా కాలిపోయి ఉన్నట్లు కనిపించే మట్టి ఇది. ఈ మట్టి ఇలా ఎందుకు ఉందో ఇప్పటి వరకు ఏ శాస్త్రవేత్తలకు అంతుబట్టలేదు. హనుమంతుడి లంకాదహనం కారణంగా మట్టి ఈ విధంగా మారిందని చెబుతుంటారు.

ఇస్త్రిపుర : అంటే స్త్రీలు సంచరించే ప్రాంతం అని అర్థం. హనుమంతుడు లంకకు వచ్చి బీభత్సం చేసిన తరువాత రావణుడు ముందు జాగ్రత్త చర్యగా రావణుడు సీతాదేవిని అశోకవాటిక నుంచి ఇస్త్రిపురకు తరలించాడట. ఇక్కడి నుంచి కూడా రావణగోడా అనే ప్రాంతానికి సీతను తరలించినట్టు చెప్తారు. అది ఇస్త్రిపురకు మరోవైపున ఉంది.

గాయత్రి పీఠం (లంకాధీశ్వరార్ ఆలయం) : మేఘనాధుడు(ఇంద్రజిత్తు) తపస్సు చేసి శివుడిని మెప్పించిన స్థలం. ఇక్కడి శివలింగం నర్మదానది నుంచి వచ్చిందట. ఇది ఇక్కడి మొదటి గాయత్రి పీఠం.

పాతాళలోక : ఇది మైరావణుడి రాజ్యం. రామలక్ష్మణులను అపహరించిన మైరావణుడు వారిని ఈ ప్రదేశంలోనే దాచాడు. హనుమంతుడు వచ్చి మైరావణునితో పోరాడి రామలక్ష్మణులను తన భుజాలపై ఎక్కించుకుని తీసుకెళ్లాడు. ఈ ప్రదేశం అత్యంత అద్భుతంగా ఉంటుంది.

సంజీవని పర్వతం : ఇది రితిగలలో ఉంది. మేఘనాధుడి నాగాస్త్రానికి మూర్ఛపోయిన లక్ష్మణుడికి స్పృహ తెప్పించడానికి హనుమంతుడు సంజీవని మూలిక తెచ్చేందుకు వెళ్తాడు. అయితే సంజీవని మూలిక ఏదో తెలియక మొత్తం కొండనే పెకిలించుకుని వస్తాడు. అది అయిదు ముక్కలై రుమసల, ఇంగాల్, రితిగల, తొలుకొండ, ఇంగిరిపితియ అనే ఐదు చోట్ల పడిందట. ఈ పర్వతాన్ని రాముసోలా అని ఇక్కడి ప్రజలు పిలుస్తారు. ఈ పర్వతం ఒక విచిత్రమైన పర్వతం. ఇది ఆంజనేయుడు తీసుకువచ్చిన సుమేరు పర్వతమే అనడానికి అనేక కారణాలున్నాయి. ఇలాంటి పర్వతభాగం శ్రీలంకలో మరెక్కడా కనిపించదు. మనకు ఇది మామూలు కొండ. కానీ శ్రీలంక ప్రజలకు ఆసుపత్రిగా ఉపయోగపడుతుంది. ఈ పర్వతంలో దొరికే మొక్కలన్నీ ఔషధ మొక్కలే కావటం గమనార్హం. ఈ ఔషధ మొక్కలు పెరగాలంటే ప్రత్యేకమైన మట్టి కావలసి ఉంటుంది. ఈ కొండపై మనకు కనిపించే మట్టి హిమాలయాల్లో మాత్రమే సాధారణంగా కనిపిస్తుంది.

కెలీనియా : రావణుడి తమ్ముడు విభీషణుడి రాజభవనం ఉన్న ప్రాంతం. ప్రస్తుతం బౌద్ధ ధర్మాన్ని పాటిస్తున్న శ్రీలంకలో కెలీనియా చాలా ముఖ్యమైన ప్రదేశం. బుద్ధ భగవానుడు ఈ ప్రాంతానికి వచ్చినట్టు చరిత్ర చెబుతుంది. బౌద్ధులు శ్రీలంకకు వస్తే కెలీనియా చూడకుండా వెళ్లరు. ఆ పక్కనే విభీషణుడి భవనాన్నీ సందర్శిస్తారు. లంక పార్లమెంటులో విభీషణుడి చిత్రపటం సైతం ఉంటుంది.

దునువిల : ఈ ప్రదేశాన్ని కూడా తప్పక చూడాలి. ఇదొక సరోవరం. దునువిల అంటే బాణాన్ని ప్రయోగించిన సరోవరం అని అర్థం. రాముడు రావణుడిపై ఇక్కడే బ్రహ్మాస్త్రం ప్రయోగించాడని చెప్తారు. దీనిపక్కనే ఒక ఎత్తైన కొండ ఉంటుంది. ఇక్కడి నుంచే రామసైన్యాన్ని మొదటిసారి చూశారట.

కటరగమ : యుద్ధం చివరి రోజున ఇంద్రుడి కోరికపై కార్తికేయుడు యుద్ధరంగానికి వచ్చాడట. అందుకు గుర్తుగా ఇక్కడ కార్తికేయుడి ఆలయం కనిపిస్తుంది.

ఎహంగల : అంటే బెడ్‌రాక్ (విశ్రామరాయి) అని అర్థం. ఇక్కడే రావణుడి దేహాన్ని ప్రజలు చివరిసారి నివాళి అర్పించేందుకు ఉంచారట. ఈ కొండ 3 మైళ్ల దూరం నుంచి, మూడు పక్కల నుంచి స్పష్టంగా కనిపిస్తుందట.

దివురుంపోల : దీనర్థం ఒట్టు వేసిన ప్రదేశం. ఇక్కడే సీతమ్మ అగ్నిపరీక్షకు గురై నిలిచిందట. శ్రీలంక న్యాయవ్యవస్థ కూడా ఇక్కడి ఆలయాన్ని గౌరవించి ఇక్కడ వివాదాలకు తీర్పు చెప్పటాన్ని సమ్మతిస్తుందట.

మునీశ్వరం : రాముడు పుష్పకవిమానంలో తిరిగి వెళ్తుండగా రావణుడిని చంపిన బ్రహ్మహత్యాపాతకం వెంట పడసాగింది. అయితే ఈ మునీశ్వరం అనే ప్రాంతానికి రాగానే ఆ దోషం రాముడికి కనిపించలేదట. వెంటనే శివుణ్ణి ప్రార్థించి దోష నివ ృత్తికి ఉపాయం కోరగా శివుడు మానవారి, తిరుక్కోణేశ్వరం, తిరుకేదేశ్వరం, రామేశ్వరంలో శివలింగాలు ప్రతిష్ఠించమని ఆదేశించాడట.

తిరుక్కోణేశ్వరం : ఇక్కడ అగస్త్య మహాముని శివుడి ఆజ్ఞతో ఆలయం నిర్మించాడట. రాముడు ఇక్కడి లింగాన్ని ఆరాధించినట్లు చెప్తారు. ఈ ఆలయాన్ని దర్శించాల్సిందే.

కన్నియ : తన తల్లి అంత్యక్రియల తరువాత స్నానాదులకు మంచి నీరు కరువైందట. అప్పుడు రావణుడు తన త్రిశూలంతో ఏడుసార్లు నేలను గట్టిగా కొట్టాడట. దీంతో ఏడు ప్రాంతాలలోని నీటి ధార ఉబికి వచ్చింది. సముద్రానికి దగ్గరలో మంచినీటి బావులు ఇవి. ఈ ఏడింటిలో నీటి ఉష్ణోగ్రతలు ఏడు రకాలుగా ఉంటాయి. ప్రత్యక్షంగా వాటిని చూడొచ్చు.

సొరంగ మార్గాలు : రావణుడి నిర్మాణ నైపుణ్యాన్ని చాటి చెప్తూ ఇక్కడ అనేక భూగ ృహాలు ఒకదానితో ఒకటి అనుసంధానించబడి ఉంటాయి.

ఇవి మానవ నిర్మితాలని తెలుస్తుంటుంది. ఆనాటి నైపుణ్యం తెలియాలంటే ఈ సొరంగాలను తప్పక చూడాల్సిందే.

ఎలా చేరుకోవచ్చు ? : హైదరాబాద్, విశాఖపట్నం నుంచి కొలంబొకు విమానసర్వీసులున్నాయి. వీసా తీసుకోవడం తప్పనిసరి. రానుపోను విమాన చార్జీలు 15 వేల రూపాయలు అవుతాయి .

# నోవోటెల్ ఇమాజికా కొత్త సెలవు విడిది



దైనందిన జీవితం నుంచి బయటపడి కోరుకున్నట్లుగా గడిపేందుకు అనువైన ఒక చక్కని ప్రదేశమే థీమ్ పార్క్ ఇమేజికా. ఒక నే పథ్య పార్క్, ఒక వాటర్ పార్క్, స్నో పార్క్ ఒక హెూటల్ ఇలా అన్నింటినీ అంతర్జాతీయ ప్రమాణాలతో ఉండేలా ఇమేజికా మీకు ఒకేచోట అందిస్తుంది. అత్యాధునికమైన హెూటళ్లల్లో తలమానికం లాంటిది నోవోటెల్ ఇమేజికా. విభిన్నమైనవన్నీ ఒకే చోట కేంద్రీక ృతమై ఉన్నాయి. ఈ సెలవు విడిదిని మరింత ఉత్సాహంగా మార్చేందుకు గాను, త్వరలోనే ఆసియాలోనే అతి పెద్దదైన స్నో పార్క్ కూడా ఇమేజికాలో ప్రారంభం కానుంది. ఈ విషయమై "భారతదేశంలో అంతర్జాతీయ ప్రమాణాలతో సెలవులు గడిపే అనుభూతిని కలిగించే ప్రదేశాన్ని ఏర్పాటుచేయడం, ఒక కమ్మని కల సాకారమైనట్లు అనిపిస్తోంది. ఇతర దే శాలకు వెళ్లే పనిలేకుండా దేశంలోనే విడిది కోరుకునే వారికి అత్యుత్తమమైన కేంద్రమిది. మా అతిధులనుంచి వచ్చిన స్పందనలతో మీటింగ్‌లు, ఇన్సెంటివ్‌లు, కాన్ఫరెన్స్‌లు, ఎగ్జిబిషన్లతో పాటుపెళ్లిళ్లు, కుటుంబ సెలవు పర్యటనలకు అనుకూలంగా ఇమేజికాను రూపొందిస్తున్నాం" అన్నారు యాడ్‌ల్యాబ్స్‌కు చెందిన పూజా శెట్టిదేవరా. ఇమేజికాలో నడిచే విలాసవంతమైన నాటకంలో ఎవరైనా భాగం కావచ్చు. అలీబాబా డెన్‌లో దొంగలను కాల్చేయవచ్చు. భారతీయ డైనోసార్ అయిన రాజాసారస్ నుంచి మిమ్మల్ని మీరు కాపాడుకోవచ్చు. మేజిక్ రంగుల రాట్నంలో తిరగవచ్చు. సరస్సులో కనిపించే జీవాలతో ఆడుకోవచ్చు నీటి తుపాకులతో మీ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుని కాల్చవచ్చు. ఇలా మిమ్మల్ని అబ్బురపరిచే ఎన్నెన్నో ఆటలు, నేపథ్యాల సమాహారమే ఈ నోవోటెల్ ఇమేజికా. కల్పిత సముద్రాల్లో అట్టడుగు ప్రాంతాల్లోకి డ్రైవ్ చేసి, డార్క్ ప్రిన్స్ రహస్యాలను ఛేదించవచ్చు. గోల్డ్ రష్, నైట్రో, స్క్రీమ్ మెషీన్, డీప్ స్పేస్, డేర్ 2 డ్రావ్ వంటివి మిమ్మల్ని గుక్క తిప్పుకోనీకుండా ఉద్రూతలూగిస్తాయి. ఈ పార్కుల్లో వినోదం, నవ్వులు, సాహసం, విందు, షాపింగ్, ఆతి?థ్యం అన్నీ ఉన్న అద్భుత మైన విడిది ప్రాంతమిది. ఇమేజికా, ఆక్వామేజికాల్లో ప్రవేశానికి టికెట్ ధరలు వరుసగా రూ. 1599, 899. సెలవు విడిదిని, నేపథ్య పార్కులను భారత దేశంలో తిరిగి నిర్వచించే స్థాయిలో ఎదుగుతున్న ఈ పార్కు మీ కుటుంబానికి అత్యధిక వినోదాన్ని తప్పనిసరిగా అందిస్తుంది.



# వీనాధరి అనే ఒక యువతి కథ

**పట్టువదలని విక్రమార్కుడు చెట్టు వద్దకు తిరిగి వెళ్లి, చెట్టుపైనుంచి శవాన్ని దించి భుజాన వేసుకుని, ఎప్పటిలాగే మౌనంగా శ్మశానం కేసి నడవ సాగాడు. అప్పుడు శవంలోని బేతాళుడు, "రాజా, చేపట్టిన కార్యం సాధించి తీరాలన్న పట్టుదలతో, అర్ధరాత్రి వేళ ఈ స్మశానంలో నువ్వు పడుతున్న శ్రమ చూస్తుంటే, నాకు నిన్ను గురించి ఒక శంక కలుగుతున్నది. అదేమంటే - అసలు నువ్వు సాధించదలచిన కార్యం ఏమిటి? అది నీ శక్తి సామర్థ్యాలకు, ప్రతిభకు, కీర్తి ప్రతిష్ఠలు తెచ్చేదా? లేక నలుగురిలో నిన్ను అవమానమూ, అపహాస్యాలపాలు చేసేదా? ఎందుకంటే, ఎవరూ తమ స్థాయికి మించిన పనులకు పూసుకోరాదని అనుభవజ్ఞులు చెబుతుంటారు. వారి మాటల్లోని వాస్తవాన్ని నిరూపించేందుకు ఉదాహరణగా, వీనాధరి అనే ఒక యువతి కథ చెబుతాను, శ్రమ తెలియకుండా, విను," అంటూ ఇలా చెప్పా సాగాడు.**



చంద్రశిలా రాజ్యలో రాజయ్యా అనే పేదరైతు ఉండేవాడు. అతడి భార్య కామాక్షి. వాళ్లకు చాలా కాలం గడిచేక, ఒక ఆడపిల్ల పుట్టింది. ఆ శిశువును చూసి అందరూ అద్భుతం చెందారు. ఆ శిశువు కనుముక్కు తీరుతోపాటు శరీరం మేలిని బంగారంతో తులతూగేలా వుంది. అటువంటి అందాలరాశి తన కుమార్తె అయినందుకు రాజయ్య సంతోషించి, ఆమెకు వీణాధరి అని పేరు పెట్టుకున్నాడు.

లా నెలలు, సంవత్సరాలూ గడిచి పోతూ, వీణాధరి పెరిగి పెద్దదవుతున్న కొద్దీ, ఆమె సౌందర్యం మరింత వికసించ సాగింది. అమ్మలక్కలు ఆమెతో, "నీ అద్భుత సౌందర్యం చూసి, ఏ రాజకుమారుదో నిన్ను వివాహమాడుతాడు!" అని హాస్యమాడుతూ వుండేవారు.

ఈ విధంగా వీణాధరి మనస్సులో తన వంటి అందగత్తెకు సరిజోడు ఏ రాజకుమారుదో తప్ప సామాన్యుడు కాదనే అభిప్రాయం బలంగా ముద్రపడిపోయింది.

రాజయ్య మిత్రుడు చంద్రయ్యకు సివుడనే కొడుకున్నాడు. వీణాధరి పుట్టినప్పతినించి చద్రయ్య, రాజయ్యతో, "నీ కూతుర్ని నా కోడలుగా చేసుకుంటాను!" అంటూ ఉండేవాడు.

వీణాధరి, శివుడు యుక్తివయస్కులయ్యారు. ఒకనాడు, వీనాధరితో, "వీణా! నా మనసులోని మాట చెబుతున్నాను. నువ్వంటే నాకు ప్రాణం. నువ్వు ఒప్పుకుంటే మన పల్లి జరిగేలా చేస్తాను," అన్నాడు. అందుకు వెంటనే వీణాధరి, " నిన్ను పెల్లాడాలన్న కోరిక నాకేమాత్రం లేదు." అన్నది.

ఆ మాటకు శివుడు నొచ్చుకుని, "ఇందులో బలవంతం ఏమి లేదు. నేను మాత్రం నిన్ను తప్ప ఎవ్వరిని పెళ్ళాడను." అన్నాడు.

ఆ జవాబుకు వీణాధరి మౌనంగా ఊరుకున్నది. తనవంటి సామాన్యురాలు రాకుమారుడిని వివాహమాడి రాణివాసం చేయడానికి అసాధారణమైన సౌందర్యమే కాక, మంచి వేషభాషలు, నడవడిక కూడా అవసరం అని, ఆమె ఆలోచించింది.

ఇందుకుగాను, కొంత కాలం మహారాణికి పరిచారికగా వుంది, అనుభవం గడించడం అవసరం అనుకుంది.

వీణాధరి స్నేహితురాలిన పద్మదీపిక అనే యువతి, మహారాణి చంద్రావతి వద్ద పరిచారికగా పనిచేస్తున్నది. ఆమె ద్వారా, వీణాధరి మాహారాణి వద్ద పరిచారికగా ఆశ్రయం సంపాదించింది.

2ఒక సారి మహారాణి వద్దకు ఒక చిత్రకారుడు వచ్చి, "మహారాణి! నేనొక చిర్తపటం తయారుచేసి, తమకు కానుకగా తెచ్చాను" అన్నాడు

వీణాధరి ఆ చిత్రపటాన్ని అందుకుని, మహారాణికి ఇచ్చింది.

ఆ చిత్రపటంలో అస్తమిస్తున్న సూర్యుడు అద్భుతంగా చిత్రిన్చాబడ్డాడు. ఆ చిత్రంలోని రంగులు మేలవిమ్పుకు ముగ్దురాలైన చంద్రావతి, చిత్రకారుడికి వేయి వరహాలు బహుమతిగా ఇచ్చింది. తర్వాత ఆమె వీనాధరిని దగ్గరికి పిలిచి, "ఎలా వుంది చిత్రపటం?" అని అడిగింది.

అందుకు వీణాధరి, "రోజు చూసే సూర్యుడే గదా! అందులో విసేశామేమున్నది. ఏమైనా, దీనికి వేయి వరహాల బహుమతి చాలా ఎక్కువనుకుంటాను." అని జవాబిచ్చింది.

ఆ మాటకు మహారాణి నవ్వి, "వీణా, భగవంతుడు నీకు అందమైన రూపం ఇచ్చాదేగాని, కళాహృదయం ఇవ్వలేదు. సరే ఇచ్చే బహుమానం మా స్థాయికి తగినట్లున్దాలన్న సంగతి నువ్వేరగావా?" అన్నది.

ఒక రోజు మహారాణి, మహారాజూ తమ మందిరంలో కూర్చుని వుండగా, వీణాధరి వింజామర వీస్తున్నది. అప్పుడు ఒక గూఢచారి అక్కడికి వచ్చి, "మహారాజా! వైదేహిరాజు మన రాజ్యంపై దాడి చేయడానికి సైన్యాన్ని సమాయుత్త పరిచాడు. ఆది ఏ క్షణాన అయినా జరగవచ్చు" అని చెప్పి వెళ్ళిపోయాడు.

యుద్ధవార్త వినగానే వీణాధరి భయంతో పంపిస్తూ, వింజామార వీచడం మరిచిపోయింది.

మహారాణి మాత్రం నిశ్చలంగా ఏదో ఆలోచిస్తూ ఉండిపోయింది.

మహారాజు, ఆమెతో, "శక్తిసింహుడు దాడి చేయవచ్చు గాని, అది అకస్మాత్తుగా మాత్రం కాదు. అతడు దాటవలసిన స్వర్ణముఖి నడీ తీరాన మన సైన్యం తగు జాగ్రత్తలోనే వుంది!" అని వీణాధరి కేసి తల తిప్పి చూసి, "అంతః పురంలోని వాళ్ళే యుద్ధవార్త విని ఇంతగా భయపడిపోతే, ఇక సామాన్యులు మాటేమిటి? ధైర్యంగా వుండడం నేర్చుకో." అన్నాడు.

ఒక నాడు రాణి చంద్రావతి వనవిహారానికి బయలుదేరింది.



ఆమెతో పాటు పరిచారికలందరూ బయలుదేరారు. అయితే, వీణాధరి మాత్రం శిరోవేదన నెపం పెట్టి తప్పించుకున్నది. అందుకు కారణం - మహారాణి లేనప్పుడు, ఆమె నగలు అలంకరించుకుని, అద్దంలో చూసుకోవాలన్న కోరిక, వీనాదరికి చాలా కాలంగా వున్నది.

మహారాణి వనవిహారానికి వెళ్ళగానే వీణాధరి, ఆమె పట్టువస్త్రాలు, నగలు ధరించి, అద్దం ముంది నిలబడింది.

అంతలో ఒక యువకుడు, అక్కడికి వచ్చాడు. అతడు వీణాధరి సౌందర్యానికి అబ్బురపాటు చెంది, "సుందరీ! ఎవరు నువ్వు?" అని ప్రశ్నించాడు.

సాధారణమైన దుస్తులు ధరించివున్న, ఆ యువకుణ్ణి చూసి వీణాధరి, అతణ్ణి ఆటపట్టిన్చాలనుకుని, "నేను శక్తిపురి రాజ్య యువరాణిని. ఈ రాజ్యం మహారాణి ఆహ్వానం పంపగా విందుకు వచ్చాను" అన్నది హుందాగా. అందుకు యువకుడు, "నేను రాజ్యం యువరాజు విజయదీపుడిని. విద్యాభ్యాసం ముగించుకుని, ఇప్పుడే గురుకులం నుంచి వస్తున్నాను. నీ సౌందర్యం నన్ను దిగ్భ్రాంతుదిని చేసింది. నీకు సమ్మతమైతే, పెద్దల అంగీకారంతో మన వివాహము జరిగేలా చూస్తాను," అన్నాడు.

# మిత్ర లాభం

ఒకరోజు కాకి, ఎలుక, తాబేలు ఆడుకుంటూ ఉండగా.. అక్కడికి ఓ లేడి పరుగున వచ్చింది. దాన్ని చూసి ఎలుక కలుగులోకి, తాబేలు చెరువులోకి, కాకి చెట్టుపైకి వెళ్ళిపోయాయి. ప్రమాదం లేదని నిర్ధారించుకున్నాక తిరిగి వచ్చాయి. 'నువ్వు ఎవరివి? ఇక్కడికి ఎందుకొచ్చావు?' అంటూ ఆ లేడిని అడిగింది మంథరుడు అనే పేరు కలిగిన ఆ తాబేలు. 'నా పేరు చిత్రాంగుడు. నన్నొక వేటగాడు తరిమితే ఇలా వచ్చాను.' అని చెప్పి, తననూ బృందంలో చేర్చుకోమని అడిగింది. లేడి సాధు స్వభావి కాబట్టి దాని స్నేహం ఒప్పుకో



తగ్గదేనంటూ.. 'మాలో ఒకడిగా ఇక్కడే ఉండవచ్చు' అని అంగీకరించింది తాబేలు.

అప్పటి నుంచీ ఆ నలుగురూ స్నేహితులుగా ఉండసాగారు. ఓనాడు బయటికి వెళ్ళిన చిత్రాంగుడు తిరిగి రాలేదు. మంథరుడు ఆందోళన పడసాగాడు. కాకి చిత్రాంగుడి జాడ కోసం వెతుకుతూ వెళ్ళింది. దానికి ఓ చోట వేటగాడి వలలో చిక్కుకున్న లేడి కనిపించింది. ఆ లేడి కాకితో 'ఈ వేటగాడు రాకముందే నేను బయట పడాలి. నువ్వు త్వరగా వెళ్ళి ఎలుకను తీసుకురా. తను ఈ వలను కొరికి నన్ను విడిపించగలదు' అంది. కాకి వెంటనే ఎగిరివెళ్ళి మిగతా మిత్రులతో ఈ సంగతి చెప్పింది. ఎలుకను తీసుకొని వచ్చింది. ఆ ఎలుక చకచకా ఆ వలని ముక్కలుగా కొరికేసింది. చిత్రాంగుడు వల నుండి బయటపడ్డాడు. ముగ్గురూ కలిసి తామున్న చోటికి బయల్దేరి వస్తుండగా, ఎలుక ఆ లేడిని 'నువ్వెంతో తెలివైన వాడివి. ఆపదలో ఎలా చిక్కుకున్నావు?' అని అడిగింది. 'తెలివైనవాడైనా తెలివి తక్కువ వాడైనా ఎప్పుడు ఏ కర్మ అనుభవించాలో అది అనుభవించక తప్పదు. కానీ సమయానికి మీరు వచ్చి రక్షించారు. మీలాంటి స్నేహితులు ఉండటం నా అదృష్టం' అని చెప్పింది లేడి.

# తెలివి గల కుందేలు, సింహం కథ

ఒక అడవిలో బలమైన సింహం మృగరాజు ఉండేది. దాని ఇష్టం వొచ్చినట్టు వేటాడుతూ జంతువుల్ని తినసాగింది. ఆకలి తో సంబంధం లేకుండా వినోదానికి కూడా వేటాడి, జంతువుల్ని పెద్ద ఎత్తున తినేస్తోంది. జంతువులు ఇది భరించలేక వాటిలో అవే బాగా చర్చించుకుని, అవన్నీ కలిసి కట్టుగా వొచ్చి సింహాన్ని కలిసాయి. "ఏమిటి మూకుమ్మడిగా వొచ్చారు?" గర్జించింది సింహం.

"ఏమీ లేదు మహారాజా ! మీతో ఒక విషయం విన్నవించుకుందామని వచ్చాము. మా సంగతి మీకు తెలిసిందే కదా, మీకు ఎప్పటికైనా ఆహారం కావాల్సిన వాళ్ళం. మీ వేట ప్రతినిత్యం మమ్మల్ని భయభ్రాంతుల్ని చేస్తోంది. అందుకని, మేము ఒక నిర్ణయానికి వొచ్చాము. రోజుకొకరుగా మాలో మే మే మీ ముందుకి వొస్తాము. మీరు వేటాడక్కర్లేదు. ఒక్కరిని తిని తృప్తిపడండి. అనవసరంగా ఎక్కువ జంతువుల్ని చంపకుండా."

ఏమనుకుందో గానీ, సింహం ఈ ఒప్పందానికి సరేనంది. "కానీ ఎప్పుడైనా జంతువుని పంపించక పొతే, నేను మీ అందరిని చంపేస్తాను !" అని బెదిరించింది.

ఒకరోజు కుందేలు వొంతు వొచ్చింది. కుందేలు వలవల ఏడ్చింది. ఎలాగైనా చావు తప్పదు, తెలివిగా ఆలోచించి ఈ ప్రమాదం అందరికీ తప్పిస్తే ఎంత బాగుంటుంది, అని ఆలోచిస్తూ నెమ్మదిగా నడక మొదలెట్టింది. అనుకోకుండా కుందేలు ఒక బావి లోకి తొంగి చూసింది. దాని ప్రతిబింబం నీటిలో కనిపించింది. దాన్ని చూస్తుండగా ఒక మంచి ఉ పాయం తట్టింది. కావాలని అక్కడా ఇక్కడా కూర్చుంటూ, ఆలస్యంగా సింహం గుహని చేరింది. అప్పటికే ఆకలితో నక నక లాడుతున్న సింహం కోపంగా, "నువ్వా? నా ఆకలికి నువ్వేమి సరిపోతావ్? పైగా ఇంత ఆలశ్యమా?" అంటూ గర్జించింది. "రాజా! నాతప్పేమీ లేదు ఇందులో. మీ ఆహారంగా నాలుగు కుందేలని పంపించారు మా వాళ్ళు కానీ దారిలో మరో సింహం ఎదురుపడి ,నేనే ఈ అడవికి మృగరాజుని . మరొకళ్ళు ఉండడానికి వీలు లేదని గట్టిగా అదిలించింది. ఎలాగో నేను తప్పించుకుని , మీ దగ్గరికి వొచ్చాను."

అసలే ఆకలితో మండిపోతున్న సింహం గర్జిస్తూ, "ఈ వనంలో నాకు పోటీయా? ఎవరది? ముందు వాడ్ని చంపి గానీ శాంతించను పదా! వాడు ఎక్కడ దాక్కున్నాడో చూపించు, వాడిని నాశనం చేస్తా," అంటూ బయల్దేరింది. "చిత్తం మహా రాజా! ఆ సింహం ఒక కోట లో ఉంది. దయచేయండి నా తో. ఈ రోజు వాడికి మీ చేతిలో చావు తప్పదు ," అన్నట్టు ముందు వేగంగా నడుస్తూ, ఒక బావి దగ్గిర ఆగి, అందులోకి చూడమని సైగ చేసింది.

అది గట్టిగా గర్జిస్తూ నీటిలో తన నీడని చూసి, తన శత్రువే అనుకుని, ఒక్క దూకులో బావి లో పడి, మునిగి చచ్చిపోయింది. ఆ రోజునించీ సింహం బెడద అందరికీ తప్పినందుకు కుందేలు ని ఎంతో అభినందించాయి జంతువులన్నీ.

**నీతి: ఈ తెలివితో అపాయాన్ని తప్పించుకోవచ్చు .**



# ఫ్రీగా క్రెడిట్ కార్డులు మంజూరు చేస్తున్న బ్యాంకులు.. లిస్ట్‌లో టాప్ బ్యాంకులు




బ్యాంకింగ్ రంగంలో పెరిగిన టెక్నాలజీ కారణంగా క్రెడిట్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవడం చాలా సులభం. అయితే వాటిని నిర్వహించడం మాత్రం చాలా కష్టం. చాలా బ్యాంకులు క్రెడిట్ కార్డులపై హిడెన్ చార్జీలతో వినియోగదారులపై భారాన్ని వేస్తాయి. చాలా వరకు బ్యాంకులు క్రెడిట్ కార్డుల వినియోగంపై వార్షిక రుసుము విధిస్తాయి. దాంతో ఆగకుండా ఇతర చార్జీలను కూడా వసూలు చేస్తాయి. ఈ నేపథ్యంలో ఇటీవల కొన్ని బ్యాంకులు ఎలాంటి చార్జీలు లేకుండా క్రెడిట్ కార్డులను రిలీజ్ చేస్తున్నాయి. ముఖ్యంగా వార్షిక రుసుము కూడా మాఫీ చేస్తూ కార్డులను అందిస్తున్నాయి. ఈ నేపథ్యంలో దేశంలో ఉచితంగా క్రెడిట్ కార్డులను మంజూరు చేసే టాప్ బ్యాంకులను ఓ సారి తెలుసుకుందాం.

ఐడీఎఫ్‌సీ ఫస్ట్ క్లాసిక్ క్రెడిట్ కార్డ్

ఈ కార్డుకు వార్షిక లేదా జాయినింగ్ ఫీజు లేదు, వెలకమ్ బోనస్‌లు కూడా ఉన్నాయి. కొత్త వినియోగదారులు తమ మొదటి ఈఎంఐ లావాదేవీపై రూ. 500 గిఫ్ట్ వోచర్‌ను ఆశ్వాదించవచ్చు. అలాగే రూ. 1,000 వరకు క్యాష్‌బ్యాక్ పొందవచ్చు. ఇతర ప్రయోజనాల విషయానికి వస్తే సినిమా టిక్కెట్లపై 25 శాతం తగ్గింపు, 1 శాతం ఇంధన సర్‌ఛార్జ్ మినహాయింపు, 300 కంటే ఎక్కువ భాగస్వామి వ్యాపారుల వద్ద ప్రత్యేక తగ్గింపులు అందుబాటులో ఉన్నాయి.

అమెజాన్ పే ఐసీఐసీఐ క్రెడిట్ కార్డ్

ఈ కార్డుకు కూడా ఎలాంటి వార్షిక రుసుములు లేవు. అలాగే రివార్డ్ పాయింట్లపై ఎలాంటి గడువు ఉండకపోవడం ఈ కార్డు ప్రత్యేకత. ఈ కార్డు ద్వారా అమెజాన్ ప్రైమ్ సభ్యులు అమెజాన్‌లో చేసే కొనుగోళ్లపై 5శాతం, ప్రైమ్ కాని వినియోగదారులకు 3 శాతం, ఇతర అన్ని ఖర్చులపై 1 శాతం క్యాష్‌బ్యాక్‌ను అందిస్తున్నారు. అలాగే ఈ కార్డుపై ఇంధన సర్‌ఛార్జ్ మినహాయింపు కూడా అందుబాటులో ఉంది. కాబట్టి రోజువారీ ఖర్చులకు ఈ కార్డు సరిగ్గా సరిపోతుంది.

బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రైమ్ క్రెడిట్ కార్డ్

ఈ కార్డ్ కొత్తగా క్రెడిట్ పొందిన లేదా ఆదాయ రుజువు లేని వ్యక్తులకు సరైన ఎంపిక. ఎందుకంటే ఇది రూ. 15,000 లేదా అంతకంటే ఎక్కువ ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై జారీ చేస్తారు. ఈ కార్డుకు కూడా ఎలాంటి వార్షిక రుసుము లేదు. అలాగే ఈ కార్డు వినియోగదారులు మొదటి 60 రోజుల్లో రూ. 5,000 ఖర్చు చేయడం చేస్తే 500 బోనస్ రివార్డ్ పాయింట్లను అందిస్తున్నారు. అలాగే కొనుగోళ్లపై ఖర్చు చేసే ప్రతి రూ. 100 కు 2 రివార్డ్ పాయింట్లను కూడా అందిస్తున్నారు. రూ. 2,500 కంటే ఎక్కువ కొనుగోళ్లను 6 నుండి 48 నెలల వరకు సులభమైన ఈఎంఐలుగా మార్చుకునే సౌలభ్యం కూడా అందుబాటులో ఉంది.

యాక్సిస్ బ్యాంక్ నియో క్రెడిట్ కార్డ్

ఈ కార్డు మంజూరు చేసిన మొదటి సంవత్సరం ఎలాంటి రుసుము ఉండవు. కానీ రెండో సంవత్సరం నుంచి నామమాత్రపు రుసుము రూ.250 వసూలు చేస్తారు.

వినియోగదారులు ఫుడ్ డెలివరీపై రూ.120 తగ్గింపు, పేటీఎం ద్వారా రీఛార్జ్‌లు, డీటీహెచ్ చెల్లింపులపై 5 శాతం తగ్గింపు, ఎంపిక చేసిన రెస్టారెంట్లలో 15 శాతం వరకు తగ్గింపును పొందుతారు. అలాగే రూ.2,500 కంటే ఎక్కువ బిల్లులపై గరిష్ట డిస్కౌంట్ రూ.500 అందిస్తారు.

## వ్యాపారం

# ఇటుక.. ఇటుక కూడబెడుతోంది.. బంగారు రహస్య నిధిని తొలిసారి బయటపెట్టిన రిజర్వ్ బ్యాంక్




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బంగారం నిల్వలను భారీగా పెంచుకుంటోంది. పసిడి నిల్వల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్, 2025 నాటికి రిజర్వ్ బ్యాంక్ వద్ద మొత్తం 880 టన్నులు (8.8 లక్షల కిలోలు) బంగారం నిల్వలు చేరుకున్నాయి. దేశంలోని ప్రతి ఇంటిలాగే, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా బంగారం ప్రాముఖ్యతను బాగా అర్థం చేసుకుంది. 1991 ఆర్థిక సంక్షోభం నుండి గుణపాఠం నేర్చుకున్న తర్వాత, ఇప్పుడు దాని బంగారు నిల్వలను చాలా రెట్లు పెంచుకోవడానికి ఇదే కారణం.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బంగారం నిల్వలను భారీగా పెంచుకుంటోంది. పసిడి నిల్వల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్, 2025 నాటికి రిజర్వ్ బ్యాంక్ వద్ద మొత్తం 880 టన్నులు (8.8 లక్షల కిలోలు) బంగారం నిల్వలు చేరుకున్నాయి. దేశంలోని ప్రతి ఇంటిలాగే, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా బంగారం ప్రాముఖ్యతను బాగా అర్థం చేసుకుంది. 1991 ఆర్థిక సంక్షోభం నుండి గుణపాఠం నేర్చుకున్న తర్వాత, ఇప్పుడు దాని బంగారు నిల్వలను చాలా రెట్లు పెంచుకోవడానికి ఇదే కారణం.ప్రస్తుతం, భారతదేశం బంగారు నిల్వలు 880 టన్నులు. కేంద్ర బ్యాంకు మొదటిసారిగా తన బంగారు ఖజానాను చూపించింది. '%=దీ×% అన్‌లాక్డ్: బియాండ్ ది రూపాయి' అనే ఐదు భాగాల డాక్యుమెంటరీ %=దీ×% రహస్య నిధిని గురించి వెల్లడించింది. ఈ డాక్యుమెంటరీని జియో హాట్‌స్టార్ సహకారంతో ప్రారంభించారు. ప్రత్యేకత ఏమిటంటే కేంద్ర బ్యాంక్ వివిధ ప్రదేశాలలో ఇటుకల రూపంలో బంగారాన్ని దాచుతున్నట్లు స్పష్టమవుతోంది. బంగారు నిల్వలలో ఉంచిన ఒక ఇటుక బంగారం బరువు 12.5 కిలోలు. ఆర్‌బిఐ తన పాత్రను ప్రజల ముందుకు తీసుకురావడానికి దీనిని విడుదల చేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద కరెన్సీ నోట్ల ఉత్పత్తిదారులలో భారతదేశం ఒకటి. అమెరికాలో ఇది దాదాపు 5,000 కోట్ల యూనిట్లు, యూరప్‌లో ఇది 2,900 కోట్ల యూనిట్లు, భారతదేశంలో ఇది 13,000 కోట్ల యూనిట్లు.డాక్యుమెంటరీలో ఇచ్చిన సమాచారం ప్రకారం, "1991 ఆర్థిక సంక్షోభం తర్వాత కేంద్ర బ్యాంక్ బంగారు నిల్వలను చాలా రెట్లు పెంచింది. దేశంలో బంగారు నిల్వల సంరక్షకుడిగా, దాదాపు 880 టన్నుల బంగారం చాలా సురక్షితమైన ప్రదేశాలలో దాచింది. చాలా తక్కువ మందికి బంగారు ఖజానాలను యాక్సెస్ చేసేందుకు వీలు ఉంటుంది. కేంద్ర బ్యాంక్ అధికారులు, "బంగారం కేవలం ఒక లోహం మాత్రమే కాదు, దేశ బలం. దేశాలు ఏర్పడుతూనే ఉంటాయి. విచ్ఛిన్నం అవుతూనే ఉంటాయి. ఆర్థిక వ్యవస్థలో హెచ్చు తగ్గులు ఉంటాయి. కానీ బంగారం ఎల్లప్పుడూ దాని విలువను కొనసాగిస్తుంది" అని ఆర్‌బీఐ అధికారులు అంటున్నారు. రిజర్వ్ బ్యాంక్ కొనుగోలు చేస్తున్న బంగారంలో చాలా వరకు విదేశాల్లోనే ఉంది. అయితే తన వ్యూహాన్ని మార్చుకున్న రిజర్వ్ బ్యాంక్, దేశంలోకి బంగారాన్ని తీసుకొస్తోంది. దేశీయ నిల్వలను ఇటీవలి కాలంలో భారీగా పెంచుకుంటోంది. డేటా ప్రకారం, జూన్ 20తో ముగిసిన వారంలో బంగారు నిల్వల విలువ %వి%573 మిలియన్లు తగ్గి 85.74 బిలియన్లకు చేరుకుంది. అదే సమయంలో, ఈ కాలంలో విదేశీ మారక నిల్వలు %1.01 బిలియన్లు తగ్గి 697.93 బిలియన్లకు చేరుకున్నాయి.

# నిప్పులు చెరిగిన ఎంగిడి.. ఐదో వన్డే సిరీస్ గెలుపొందిన దక్షిణాఫ్రికా



టెస్టుల్లోనే కాదు వన్డేల్లోనూ దక్షిణాఫ్రికా జోరు కొనసాగిస్తోంది. ఆస్ట్రేలియా గడ్డపై పొట్టి సిరీస్ కోల్పోయిన సఫారీ టీమ్.. వన్డే ట్రోఫీని మాత్రం పట్టేసింది. తొలి వన్డేలో ఆసీస్‌కు షాకిచ్చిన తెంబ బవుమా సేన రెండో మ్యాచ్‌లోనూ పంజా విసిరింది. కుర్రాళ్లు అర్ధ శతకాలతో రెచ్చిపోయి భారీ స్కోర్ అందిస్తే.. ఆపై సీనియర్ పేసర్ లుంగి ఎంగిడి నిప్పులు చెరిగాడు. కంగారూ బ్యాటింగ్ లైనప్‌ను కూల్చి జట్టుకు అద్భుత విజయాన్ని అందించాడు. దాంతో, 84 పరుగుల తేడాతో ఆస్ట్రేలియాను ఓడించి మరో మ్యాచ్ ఉండగానే సిరీస్ కైవసం చేసుకుంది ప్రొటీస్ జట్టు.

ఆస్ట్రేలియా పర్యటనలో అద్భుతంగా ఆడుతున్న దక్షిణాఫ్రికా వన్డే సిరీస్ గెలుపొందింది. తొలి వన్డేలో సూపర్ విక్టరీతో కంగారూలకు షాకిచ్చిన సఫారీలు రెండో మ్యాచ్‌లోనూ ఆల్‌రౌండ్ షోతో ఆసీస్ ఆట కట్టించారు. మొదట మాథ్యూ బ్రీట్జ్(88), ట్రిస్టన్ స్టబ్స్ (74)ల మెరుపు హాఫ్ సెంచరీలతో ప్రొటిస్ జట్టు 277 పరుగులు చేసింది. భారీ ఛేదనలో ఆస్ట్రేలియా ఆది నుంచి తడబడింది. ఓపెనర్లు ట్రావిస్ హెడ్ (6), మిచెల్ మార్ష్(18) స్వల్ప స్కోర్‌కే పెవిలియన్ చేరారు. ఆ తర్వాత ఎంగిడి నిప్పులు చెరగడంతో ఆసీస్ మిడిలార్డర్ కుప్పకూలింది. మార్నస్ లబూషేన్ (1)ను ఔట్ చేసిన ఈ స్పీడ్‌స్టర్ అర్ధ శతకంతో చెలరేగిన జోష్ ఇంగ్లిస్(87)ను వెనక్కి పంపి కంగారూలను ఓటమి అంచున నిలిపాడు.

టెయిలెండర్లు ఇలా వచ్చి అలా పెవిలియన్ చేరడంతో ఆసీస్ 37.4 ఓవర్లలో 193కే ఆలౌటయ్యింది. దాంతో, 84 రన్స్‌తో గెలుపొందిన మర్క్‌రమ్ సేన మరో మ్యాచ్ ఉండగానే సిరీస్ పట్టేసింది. ఆస్ట్రేలియాపై సఫారీలకు ఇది వరుసగా ఐదో వన్డే సిరీస్ విజయం కావడం విశేషం. సంచలన బౌలింగ్‌తో జట్టును గెలిపించిన ఎంగిడి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. ఇరుజట్ల మధ్య నామమాత్రమైన మూడో వన్డే ఆగస్టు 24 ఆదివారం జరుగనుంది.

## క్రీడలు

# రాణించిన రాగ్వి, జోషిత.. భారత్ 'ఏ' 299 ఆలౌట్




బ్రిస్బేన్: ఆస్ట్రేలియా 'ఏ'తో జరుగుతున్న అనధికారిక తొలి టెస్టులో భారత్ పుంజుకుంది. ఓవర్‌నైట్ స్కోరు 93/5తో రెండో రోజు శుక్రవారం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన భారత్ 'ఏ' 299 పరుగులు చేసింది. వర్షం కారణంగా 90 పరుగులకే సగం వికెట్లు కోల్పోయి కష్టాలో ఉన్న జట్టును రాగ్వి బిస్త్ (153 బంతుల్లో 99, 16ఫోర్లు), జోషిత (51) అర్ధసెంచరీలతో ఒడ్డున పడేశారు. ముఖ్యంగా రాగ్వి..ఆసీస్ బౌలింగ్‌కు ఎదురొడ్డి నిలుస్తూ సాధికారిక ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంది. కెప్టెన్ రాధాయాదవ్(33)తో కలిసి ఆరో వికెట్‌కు 75 పరుగులు జోడించిన బిస్త్..మిన్ను మణి(33)తో కలిసి స్కోరుబోర్డుకు కీలక పరుగులు జతచేసింది.మరోవైపు జోషిత కూడా రాణించడంతో భారత్ పోరాడే స్కోరు అందుకుంది. బ్రౌన్, ప్రెస్ట్‌బ్రిడ్జ్ మూడేసి వికెట్లు తీశారు. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్ 5 వికెట్లకు 158 పరుగులు చేసింది. సైమా ఠాకూర్ (2/21), రాధాయాదవ్( 2/40) ధాటికి కంగారూలు నిలదొక్కుకోలేకపోయా రు. కెప్టెన్ విల్సన్ (49) ఆకట్టుకుంది.

# 'బేర్' పంట.. సిరులు ఇంట..

బంగ్లాదేశ్ నుంచి మొక్కల దిగుమతి
మూడెకరాల్లో ఏడాదికి
28 టన్నుల పైనే దిగుబడి
గంగరేగు పండును
పోలిన మధురమైన పంట సాగు
సేంద్రియ పద్ధతిలోనే సాగు..
కిలోకు రూ.30 నుంచి
రూ.100 వరకు
అమ్మకం



'కాశ్మీర్ యాపిల్ బేర్' పండు చూడటానికి గంగరేగు పండును పోలి ఉంటుంది. కానీ అది గంగరేగు కాదు. యాపిల్‌ను పోలి ఉంటుంది. అయినా అది యాపిల్ కాదు. పై రెండింటినీ పోలినట్టుండే 'కాశ్మీర్ యాపిల్ బేర్' అది. తినగానే చాలా మధురంగా ఉంటుంది. ఈ 'బేర్' పంటను సాగు చేసే రైతులు జిల్లాకు ఒకరు లేక అసలు ఉండకపోవచ్చు. ఎందుకంటే, ఈ పంట సాగుపై రైతుల్లో అవగాహన తక్కువ. సాగు చేస్తే దిగుబడి వస్తుందో? రాదో? ఒక వేళ వచ్చినా తగిన డిమాండ్ ఉంటుందో..? లేదో? అన్న సందేహాలే అధికంగా ఉంటాయి. సంప్రదాయ సాగుకు భిన్నంగా వ్యవహరించే వాళ్లు మాత్రమే ఇలాంటి పంటలపై ఆసక్తి చూపుతూ కష్టాన్ని ఇష్టంగా చేసుకొని, నాలుగు రూపాయలు వెచ్చించి అయినా సఫలమవుతుంటారు. ఈ పండ్లకు మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంటుంది. రేగు పండు తిన్న మరు క్షణం నుంచే నోటికి ఏదో జిగురు పదార్థం అంటుకున్న భావన చాలా సేపటి దాకా కలుగుతుంది. ఈ పండ్ల సాగును రంగారెడ్డి జిల్లా, తుక్కుగూడ (హైదరాబాద్ నగర శివారు) పరిధిలోని ఇమాంగూడ గ్రామానికి చెందిన బక్కారం బుచ్చిరెడ్డి అనే రైతు మొట్టమొదటి సారిగా సాగు చేశారు. ఇప్పటికే రెండు విడుతలుగా కాతను కోశారు.



**సంప్రదాయ పంటలకు భిన్నంగా..**

బక్కారం బుచ్చిరెడ్డి హైదరాబాద్ నగర శివారులోని (తుక్కుగూడ) ఇమాంగూడ వాసి. పదో తరగతి వరకే చదువుకున్న రైతు. బుచ్చిరెడ్డి తనకున్న భూమిలో సంప్రదాయ పంటలను కాకుండా ఆరుతడి పంటలను వేసి ఆర్థికంగా నిలదొక్కుకోవాలని తపించేవారు. ఈ నేపథ్యంలో ఒకరోజు యూ ట్యూబ్‌లో 'కాశ్మీర్ యాపిల్ బేర్' పంట సాగు గురించి భద్రాచలవాసి రాజు సాగు చేసిన విధానాన్ని చూశారు. చూసిందే తడవుగా రాజు గురించి తెలుసుకొని, తన వ్యవ సాయ క్షేత్రానికి వెళ్లి ఆ పంట సాగు వివరాలను తెలుసుకొని బుచ్చిరెడ్డి సైతం సాగు చేసేందుకు సన్నద్ధమయ్యారు. రాజు సహాయంతో ఒక్కో మొక్కకు రూ.150 చొప్పున 1500 మొక్కలను బంగ్లాదేశ్ నుంచి తెప్పించారు. తనకు ఉన్న మూడెకరాల్లో ఒక ప్రణాళిక ప్రకారం, 'బేర్' పంటను సాగు చేయడం మొదలు పెట్టారు. ఇందుకు దాదాపు రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఖర్చు అయినట్టు చెబుతున్నారు.

**పకడ్బందీగా ఫెన్సింగ్**

మూడెకరాల పంట సాగుకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా, కోతులు, గబ్బిలాలు, పిట్టలు రాకుండా కట్టుదిట్టంగా జాలీతో కూడిన ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేశారు. ప్రతి మొక్కకూ పటిష్టమైన ఒక వెదురు బొంగు, డ్రిప్ ఇరిగేషన్ ఉండేలా ఏర్పాటు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో మూడెకరాలకు సరిపోయేలా 1350 మొక్కలను నాటారు. వీటి సాగుకు గింజలున్నప్పటికీ, గింజలతో కూడిన సేద్యం సరిగా రాదని, 'వై' ఆకృతిలో ఉన్న మొక్క అంటులనే సాగుకు వినియోగిస్తు న్నారు. సాధారణంగా గింజలతో కూడిన సాగు కూడా ఉంటు ంది. కాని, వ్యవసాయం ఆధునిక పోకడలో భాగంగా క్లోనింగ్ ద్వారానే పంటల అధిక దిగుబడి, ఉత్పత్తి తీసుకురావొచ్చని వ్యవసాయదారులు, శాస్త్రవేత్తల ప్రగాఢ విశ్వాసం.



**సేంద్రియ పద్ధతిలోనే పంట సాగు**

బుచ్చిరెడ్డి 1350 మొక్కలను మూడెకరాల్లో నాటారు. అయితే, గత ఫిబ్రవరి మాసాంతంలో పంట సాగును ఆరంభించారు. తొలుత ఎదుగుతున్న మొక్కలకు చీడ, పురుగు ఆవరించడంతో తెలిసిన మందులెల్లా వాడి డబ్బులు పోగొట్టుకున్నారు. కానీ, మొక్కను ఆవరించిన పురుగు మాత్రం పోలేదు. అయితే, ఇప్పటికే సాగు చేస్తున్న వారి సలహాలు, జిల్లా ఉద్యాన వన శాఖ అధికారుల సలహాలను తీసుకొని సేంద్రియ పద్ధతిలో పురుగు, చీడలకు చెక్ పెట్టారు. గో మూత్రం, పచ్చిమిర్చి, ఎల్లిగడ్డతో పాటు పొగాకు మిశ్రమాన్ని కలిపి, మరిగించి, ప్రతి 200 లీటర్ల నీటికి 12 లీటర్ల ఈ ద్రావణాన్ని పిచికారీ చేశారు. దీంతో మొక్కలను ఆవరించి ఉన్న పురుగు, చీడల పీడ విరగడయ్యింది. మొక్క ఎదుగుదల పదిహేను ఫీట్లను మించిపోయే అవకాశం ఉంది. అయితే, ఐదు నుంచి ఆరు ఫీట్ల వరకు రాగానే మొక్క ఎదిగే జుట్టును కత్తిరించాలని చెబుతున్నారు. అలా చేస్తేనే మొక్క మనకు అందుబాటులోకి వస్తున్నదని, పంటను కోయడానికి వీలవుతున్నదని అంటున్నారు.

**ప్రతి మొక్క నుంచి 20 కేజీలపైనే దిగుబడి**

మొక్క నాటిన నాలుగు నెలల నుంచే కాతకు వస్తుంది. అయితే, నాటిన ప్రతి మొక్క 20 కేజీల పైనే దిగుబడి ఇస్తుంది. ఇప్పటికే బుచ్చిరెడ్డి రెండు విడుతలుగా కాతను కోసినట్టు తెలిపారు. ఒక ఎకరాకు తొమ్మిది నుంచి పది టన్నుల మేర దిగుబడి వస్తుంది చెబుతున్నారు. అయితే, ఈ 'బేర్' ధర మార్కెట్‌లో రూ.32 నుంచి రూ.100 వరకు అమ్ముడవుతున్నదని చెబుతున్నారు. పంటను ప్రస్తుతం పహాడిషరీఫ్ మార్కెట్‌కు తరలిస్తున్నట్టు తెలిపారు. కాగా, మార్కెట్‌లో రూ.30 వరకు అమ్మకం జరుగుతుందని పేర్కొంటున్నారు. నిత్యం సాగు చేసే వరి, వేరు శనగ లాంటి పంటల వల్ల శ్రమ అధికం, దిగుబడి రాకపోగా, వచ్చిన దిగుబడికి ధరలు ఉండవని చెబుతున్నారు.

**మొదట ఇబ్బందులు వస్తాయి..**



ఈ పంట సాగు కోసం జిల్లా స్థాయి ఉద్యాన అధికారులు, ఇతర జిల్లాల రైతులను కూడా కలిశా. ఇందుకు పలువురి సలహాలు, సూచనలు తీసుకున్నా. భద్రాచలంలో రాజు అనే రైతు సహాయంతో ప్రస్తుతం ఈ పంటను సాగు చేయగలుగుతున్నా. ఆ మిత్రుడి ద్వారానే బంగ్లాదేశ్ నుంచి 1500 మొక్కలను తెప్పించా. 1350 మొక్కలను మూడెకరాల్లో నాటాను. మిగతా 150 మొక్కలను స్థానికంగా నా మిత్రులకు పంచాను. పంట సాగు మొదట్లో కాస్త ఇబ్బందులు ఎదురైనా.. వాటన్నింటినీ అధిగమించా. ఇప్పటికే రెండు దఫాలుగా పంటను మార్కెట్‌కు తరలించా. ఈ పంట సాగుకు రూ.5 లక్షల వరకు ఖర్చు అయ్యింది.

# మినుము పంటను ఆశించే ప్రధాన తెగుళ్లు..



మన తెలుగు రాష్ట్రాల్లో వరికోతలు అనంతరం మినుమును రబీ, వేసవి పంటలుగా పండిస్తారు. ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా 15 లక్షల టన్నుల మినుము పంట ఉత్పత్తి అవుతుంది. ఈ పంటను సాగు చేయడానికి ఖరీఫ్ సీజన్లో జూన్ 15 నుండి జులై 15 వరకు అనుకూలంగా ఉంటుంది. రబీ సీసన్లో ఐతే అక్టోబర్ నెల అనుకూలంగా ఉంటుంది. మినుము పంటను ఆశించే పలు రకాల తెగుళ్ల వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మినుము పంటల్లో పల్లాకు తెగులు,సీతాఫలం తెగులు, ఆకు ముడత తెగులు, శిలింధ్ర తెగుళ్లు, కోరినోస్పోరా ఆకు మచ్చ తెగుళ్ల అధికంగా వ్యాపిస్తున్నాయి.

**పల్లాకు తెగులు:** ఈ తెగులుకు జెమిని వైరస్ కారణం. మినుము పంటకు ఈ జెమిని వైరస్ అనేది తెల్లదోమ ద్వారా వ్యాపిస్తుంది. పంటకు ఈ తెగులు వ్యాపిస్తే మొక్కల ఆకులపైనా పసుపు రంగు మచ్చలు ఏర్పడతాయి. తెగులు ఎక్కవగా వ్యాపిస్తే ఆకులు పూర్తిగా పసుపు రంగులోకి మారి, పైరు మొత్తం పసుపు రంగులో కనబడుతుంది. ఒకవేళ పైరును 40-50 రోజుల తర్వాత ఆశించినట్లైతే కాయాలి వంకరలు తిరిగి, గింజ యొక్క నాణ్యత తగ్గిపోతాది. మరియు మార్కెట్ లో ధర కూడా తగ్గుతుంది.

**నివారణ:** పల్లాకు తెగులును తట్టుకునే రకాలైన ఎల్.బి.జి. 752, టి.బి.జి 104, ఎల్.బి.జి. 787, పి.యు. 31 సాగు చేసుకోవాలి. పొలం చుట్టూ రక్షక పంటగా జొన్న కాని, మొక్కజొన్న కాని నాలుగు వరుసలలో విత్తుకోవాలి. ఈవిధంగా చేయడం వలన వైరస్ తెగుళ్ళను వ్యాప్తి చేసే పేనుబంక మరియు తామర పురుగులను ఒక పొలం నుండి వేరొక పొలంకి వ్యాప్తి చెందకుండా అరికట్టవచ్చు.

**విత్తన శుద్ధి:** పైరు తొలి దశలో ఆశించే పురుగులను నివారించడానికి 5గ్రా. థయోమిథాక్సమ్ 70 డబ్ల్యు.ఎస్. లేదా 5 మి.లీ ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్. మందుతో విత్తనశుద్ధి చేసుకుని విత్తుకోవాలి. పొలంలో తెగులు మొక్కలను ఆశించే కలుపు మొక్కలను తీసివేయాలి. పొలంలో అక్కడక్కడ 20 గ్రీజు పూసిన పసుపు రంగు అట్టలను పొలంలో అమర్చుకోవాలి.

**వరి పంటను ఆశించే ప్రధాన తెగుళ్ల .. వాటి నివారణ**

**సీతాఫలం తెగులు:** దీనిని బొబ్బరాకు తెగులు అని కూడా పిలుస్తారు. ఈ తెగులు అనేది లీఫ్ క్రింకిల్ వైరస్ ద్వారా వ్యాపిస్తుంది. పేనుబంక పురుగుల వలన ఒక మొక్క నుండి మరొక మొక్కకు వ్యాప్తి చెందుతుంది. ఈ తెగులు సోకక ఆకులు అనేవి ముదురు ఆకుపచ్చ రంగులోకి మారతాయి. ఈ తెగులు సోకితే సాధారణంగా పూత పూయవు, లేదా పూసిన 15 రోజులు ఆలస్యంగా పూస్తాయి.

**నివారణ:** తెగులు సోకినా మొక్కలను పీకివేయాలి. ఈ తెగులు అనేది విధానం ద్వారా కూడా వ్యాపిస్తుంది కాబట్టి తెగులు సోకినా మొక్కల నుండి విధానాలను సేకరించకూడదు. పేనుబంక నివారణ కొరకు ఎసిఫేట్ 1.5 గ్రా. లేదా అసిటామిప్రిడ్ 0.2 గ్రా. లేదా థయోమిథాక్సమ్ 0.2 గ్రా. లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

**ఆకు ముడత తెగులు:** ఈ తెగులును తలమూడు తెగులు అనికూడా పిలుస్తారు. ఈ వైరస్ తెగులు తామర పురుగుల ద్వారా వ్యాప్తి చెందుతుంది. తెగులు ఆశించిన మొక్కల ఆకుల అంచులు వెనకకు ముడుచుకొని మెలికలు తిరిగి గిడసబారి రాలిపోతాయి. ఆకుల అడుగు భాగం లోని ఈనెలు ఎర్రగా రక్త వర్ణాన్ని పోలి ఉంటాయి.

**నివారణ:** దీని నివారణకు తెగులు సోకిన మొక్కలను పీకి తగలబెట్టడం ద్వారా పైరు లోని ఇతర మొక్కలకు వ్యాపించకుండా అరికట్టవచ్చు. తెగులు వ్యాప్తికి కారకమైన తామర పురుగుల నివారణకు ఫిప్రోనిల్ 1.5 మి.లీ లేదా స్పైనోసాడ్ 0.3 మి.లీ లేదా ఎసిఫేట్ 1.5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.



**వరి పంటను ఆశించే ప్రధాన తెగుళ్ల .. వాటి నివారణ**

**బూడిద తెగులు :**

ఈ తెగులు ఆశించిన మొక్కల ఆకుల మీద తెల్లని మచ్చలు ఏర్పడతాయి. ఆకులమీద బూడిద లాంటి పొర ఏర్పడటం వలన కిరణజన్య సంయోగ క్రియ తగ్గి దిగుబడులు తగ్గడమే గాక గింజ నాణ్యత కూడా తగ్గుతుంది. తెగులు ఉధృతి ఎక్కువైనప్పుడు తెల్లని బూడిద లాంటి పొర కాండము, పిందెలు మరియు కాయల మీద కూడా వ్యాప్తి చెందుతుంది. రాత్రి పూట చలి గాను, పగటి పూట వేడి గాను ఉన్నటువంటి వాతావరణ పరిస్థితులు బూడిద తెగులు ఆశించడానికి మరియు ఉధృతి పెరగటానికి అనుకూలమైనవి.

**నివారణ :** తెగులు నివారణ కొరకు మైక్లోబ్యుటానిల్ 1.0 గ్రా. లేదా హెక్సాకోనజోల్ 2.0 మి.లీ లేదా ప్రోపికోనాజోల్ 1.0 మి.లీ లీటరు నీటికి కలిపి 10 - 15 రోజుల వ్యవధిలో అవసరాన్ని బట్టి మందులను మార్చి పిచికారి చేసుకోవాలి.

# స్ట్రాబెర్రీ పంట... లక్షల్లో ఆదాయం



స్ట్రాబెర్రీ అంటే ఇష్టం ఉండనివారు ఉండరు. ఎర్రని రంగులో ఉన్నఈ పండును చూడగానే నోరూరుతుంది. ఒక్కసారి తింటే ఆ పండు మాధుర్యం మనల్ని మరిచిపోనివ్వదు. గతంలో విదేశాలకు మాత్రమే పరిమితమైన స్ట్రాబెర్రీ పంట ఇప్పుడు మన దేశంలో కూడా విస్తరణ జరుగుతుంది.

స్ట్రాబెర్రీ పంటను కోరాపుట్ జిల్లాలోని కోటియా ప్రాంతంలో అధికంగా సాగు చేస్తున్నారు. ఇక్కడ రైతులు అధికారుల సహాయంతో ఎక్కువ దిగుబడిని సాధిస్తున్నారు మరియు ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. ఈ స్ట్రాబెర్రీల రుచి కూడా చాలా బాగుంటుంది.

స్ట్రాబెర్రీ సాగు కోరాపుట్ జిల్లాలోని కోటియా ప్రాంతంలో అధికంగా ఉంది. ఈ ప్రాంతంలో పండిస్తున్న స్ట్రాబెర్రీ రుచి అద్భుతంగా ఉంది అని సీఎం నవీన్ పట్నాయక్ కొనియాడారు. సాధారణంగా కొండ ఛాయా ప్రాంతాలైన దక్షిణ, నైరుతి ఒడిశా జిల్లాలో ఈ స్ట్రాబెర్రీ పంటను పండించడానికి అనుకూలంగా ఉంటుంది.

సముద్ర మట్టానికి సుమారు 3,000 అడుగుల ఎత్తులో ఉన్న కొరాపుట్, నువాపడా జిల్లాల్లో స్ట్రాబెర్రీ పండించవచ్చు. దీంతో వాణిజ్యపరంగా ఇక్కడ పంటను అభివృద్ధి చేసేందుకు అధికారులు చురుకుగా సన్నాహాలు చేస్తున్నారు.

కోరాపుట్ జిల్లాలోని వ్యవసాయ సఖ అధికారులు అక్కడి రైతులకు స్ట్రాబెర్రీ పంటను ఎలా పండించాలో శిక్షణ ఇచ్చి ప్రోత్సహించారు. మొదట ఈ స్ట్రాబెర్రీ పంటను 5 ఎకరాల్లో సాగు ప్రారంభించారు. 55,000 స్ట్రాబెర్రీ మొక్కలను పూణే నుంచి తెప్పించారు. ఇక్కడి ప్రభుత్వం ఇంచుమించుగా 45 రైతు కుటుంబాలకు స్ట్రాబెర్రీ సాగు శిక్షణా అందించారు. సాగు ఫలితాలు 50 రోజుల్లోనే కనిపించడంతో సాగుపై ఆసక్తి చూపారు. కోటియాలో స్ట్రాబెర్రీ సాగు ఊహకు అందని విధంగా ఫలితాలు ఇచ్చింది. ప్రస్తుతం 20 ఎకరాల్లో విస్తీర్ణంలో స్ట్రాబెర్రీ సాగుకు శ్రీకారం చుట్టారు.

**వరి సాగుకు ప్రత్యామ్నాయ పంటలుగా బ్రహ్మి, వన పంటలు..**

రైతు సాధికారత శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ అరబింద కుమార్ పాఢీ ఇటీవల కొటియా పర్యటన పురస్కరించుకొని స్టాబెర్రీ సాగు రైతులతో సమావేశమయ్యారు. స్ట్రాబెర్రీ సాగుకు పూర్తిస్థాయిలో సహాయం అందజేయనున్నట్లు తెలియజేశారు. సాగు విస్తరణకు అంకితభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

రైతులు నారు గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. స్ట్రాబెర్రీ సాగు ఒకసారి విజయవంతమైతే ఇతర పండ్ల సాగు కంటే చాలా లాభదాయకంగా ఉంటుందని పేర్కొన్నారు.

ఇక్కడ స్ట్రాబెర్రీ పంట లాభసాటిగా సాగుతుంది. ఒక చిన్న స్ట్రాబెర్రీ ప్యాకెట్ అమ్మితే రూ.100 వరకు లాభం వస్తుంది అని రైతులు హర్షం వ్యక్తం చేసారు. మొదటి ఏడాదిలోనే రూ. 4.60 లక్షల టర్నోవర్ రావడం విశేషం. ఈ విస్తీర్ణం కొరకు 6 లక్షల మొక్కలను నాటినట్లు జిల్లా ప్రోగ్రాం కో-ఆర్డినేషన్ వర్గాలు తెలిపాయి.